పేజీలు :12
వేల :5/-

మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 179 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 30-9-2026 పేజీలు 15 వేల 5/-

నేడు సిరిసిల్లకు
సీఎం రేవంత్‌రెడ్డి


భారీ ర్యాలీ, బహిరంగ సభకు ఏర్పాట్లు

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



హైదరాబాద్, సెప్టెంబరు 29 మీడియా టుడే
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సిరిసిల్లలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి సిరిసిల్లకు వస్తున్న రేవంత్‌కు ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమవుతుండగా, అధికార యంత్రాంగం సైతం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కరీంనగర్‌లో కలెక్టరేట్ భవన సముదాయాన్ని సీఎం ప్రారంభించనున్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ నుంచి హెలికాప్టర్ ద్వారా సిరిసిల్ల చేరుకుని, అంబేద్కర్ చౌరస్తా నుంచి సభా ప్రాంగణం వరకు నిర్వహించే ర్యాలీలో పాల్గొంటారు. రగుడు కలెక్టరేట్ చౌరస్తా సమీపంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభా ప్రాంగణంలోనే రూ.345.78 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. సభ కోసం సిరిసిల్ల, వేములవాడ, మానకొండూరు, చొప్పదండి, కరీంనగర్, జగిత్యాల, సిద్దిపేట నియోజకవర్గాల నుంచి సుమారుగా లక్ష మందిని సమీకరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏర్పాట్లు చేసింది. సాయంత్రం 7.45 గంటల వరకు బహిరంగ సభ కొనసాగుతుంది. కాగా, మంగళవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయరామణారావు, ప్రభుత్వ సలహాదారుడు హనుమంతరావు తదితరులు సభ ఏర్పాట్లను పరిశీలించారు.



మోదీ.. గద్దె దిగు!

సీఈసీ జ్ఞానేశ్, అమిత్ షా కూడా తప్పుకోవాలి.. సర్‌ను తక్షణమే నిలిపివేయాలి

తొలగించిన 13 కోట్ల పేర్లను తిరిగి చేర్చాలి

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం

నాడు నోట్ల రద్దు.. నేడు ఓట్ల రద్దు

జెన్‌జీని ఓటుకు దూరం చేసేందుకే ఫామ్-6లో

ఏకపక్షంగా మార్పులు: మల్లికార్జున ఖర్గే

ఈవీఎం, ఓటరు జాబితా రెండూ ట్యాంపరింగే

2024 లోకసభ ఎన్నికలు ఫిక్స్ అయ్యాయి

నిరసనలతో ఆగం... ప్రతిఘటనలే: రాహుల్

జ్ఞానేశ్‌కు మేమేంటో చూపిస్తాం: కేసీ వేణుగోపాల్

రేవంత్, దామోదర్, రఘువీరారెడ్డి హాజరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: మీడియా టుడే
ఓట్ల చోరీకి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) డిమాండ్ చేసింది. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)ను తక్షణమే నిలిపివేయాలని కోరింది. ఈ ప్రక్రియలో తొలగించిన 13 కోట్ల 30 లక్షల మంది పేర్లను తిరిగి జాబితాల్లో చేర్చాలని తీర్మానించింది. మంగళవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సీడబ్ల్యూసీ సమావేశమైంది. సమావేశం దాదాపు రెండున్నర గంటలు సాగింది. సీపీపీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శులు ప్రియాంకాగాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సీనియర్ నేతలు పి.చిదంబరం, సచిన్ పైలట్, ముకుల్ వాస్నిక్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి(తెలంగాణ), డీకే శివకుమార్ (కర్ణాటక), వీడీ సతీశన్(కేరళ), సుఖ్వీందర్ సింగ్ సుఖు(హిమాచల్ ప్రదేశ్) పాల్గొన్నారు. తెలంగాణ నుంచి సీడబ్ల్యూసీ సభ్యుడు, మంత్రి దామోదర రాజనర్సింహ, ఏపీ నుంచి రఘువీరారెడ్డి పాల్గొన్నారు. మొత్తం 68 మంది సభ్యులు సమావేశానికి వచ్చారు. దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగడం లేదని జైరాంరమేశ్ విలేకరులతో అన్నారు. వేణుగోపాల్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడా రు. ఎన్నికల సంఘానికి, ప్రధాని–హోంమంత్రిలతో మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘం (ఈసిఐ) ఒక్క వ్యక్తి నియంత్రణలో నడిచే సంస్థగా మారిపోయి ందని సీడబ్ల్యూసీ తీర్మానం ఆరోపించింది. తోటి కమిషనర్లను సంప్రదించకుం డానే సీఈసీ నిర్ణయాలు తీసుకుంటున్నారన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నా యని పేర్కొంది. ఫారం-6 నిబంధనల్లో కమిషన్ అనుమతి లేకుండా, చట్ట విరుద్ధంగా మార్పులు చేసిందని తప్పుబట్టింది.

నాటి సంక్షోభానికి.. నేటి సంక్షేమానికి..
తేడా చూడండి!

ఎవరి చిత్తశుద్ధి ఏమిటో గమనించండి

ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ అమలు

మిత్రుడు పవన్‌తో కలిసి గ్రామాల అభివృద్ధి

రూ.11,085 కోట్లు ఖర్చు చేయబోతున్నాం

మీ జీవితాల్లో వెలుగులు నింపే పూచీ మాది


ఎన్‌డీఏకు అండగా నిలిచే బాధ్యత మీది

బహిరంగ సభలో సీఎం చంద్రబాబు పిలుపు

ఉదయగిరి నియోజకవర్గంలో

పవన్‌తో కలిసి పల్లెపండుగ 3.0కి శ్రీకారం

గర్వించేలా ఎన్డీయే అభివృద్ధి : మాధవ్



నెల్లూరు, సెప్టెంబరు 29: మీడియా టుడే
'రెండేళ్ల ఎన్‌డీఏ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూశారు.. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ అరాచకాన్నీ చూశారు. నాటి విధ్వంసాన్ని చూశారు. నేటి అభివృద్ధిని చూశారు. నాటి సంక్షోభానికి.. నేటి సంక్షేమానికి తేడా చూడండి. నాటి విధ్వంసానికి నేటి వికాసానికి వ్యత్యాసం తెలుసుకోండి.. మేం ప్రజలకు పట్టాభిషేకం చేస్తామంటున్నాం. వారు రక్తాభిషేకం అంటున్నారు' అని సీఎం చంద్రబాబు అన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలోని రామాపురంలో.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో కలిసి పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రెండున్నరేళ్ల కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూనే.. గత వైసీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. 2024 ఎన్నికల్లో వారు వేసిన ఓటు వృథా కాలేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు అమలు చేశామని.. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలోపెట్టామని చెప్పారు. 'రెండేళ్లలో రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. పలు రంగాలకు చెందిన పరిశ్రమలు తెచ్చాం. నా స్నేహితుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం' అని చెప్పారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి..

ఎన్‌డీఏ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూడండి. మీ జీవితాల్లో వెలుగులు నింపే పూచీ మాది. మాకు అండగా నిలబడాల్సిన బాధ్యత మీది. ఎన్‌డీఏ ప్రభుత్వానికి సహకరించండి.. ఆశీర్వదించండి. 2024లో 94 శాతం స్ట్రయిక్ రేటుతో ఎన్‌డీఏకి ప్రజలు భారీ విజయాన్ని ఇచ్చారు. ఇంత భారీ మెజారిటీ ఇప్పటి వరకు ఎవరికీ లేదు. ఇది చరిత్ర. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటికి రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉంది. నేను షాకయ్యాను. నాలుగోసారి సీఎం అయ్యాను. ఎంతో సీనియర్‌ను. అయినా రాష్ట్రానికి అప్పు పుట్టే పరిస్థితి లేదు. కానీ వెనక్కి తగ్గలేదు. నా అనుభవం, మిత్రుడు పవన్ కల్యాణ్ హుషారు, ప్రధాని మోదీ సహకారంతో డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకు పోతున్నాం. గతంలో మీ పల్లెలు ఎలా ఉన్నాయి. ఇప్పుడు ఎలా ఉన్నాయో ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. అవి పల్లెలు కన్నీళ్లు పెట్టిన రోజులు. ఏ రోడ్డు చూసినా గోతులమయం. పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడరు కొనడానికి కూడా డబ్బుల్లేవు. అలాంటి పరిస్థితుల్లో పవన్ ఎన్నో మార్పులు తీసుకొచ్చారు. ఒకే రోజు 13,326 గ్రామసభలు నిర్వహించి రికార్డు సృష్టించారు. పంచాయతీరాజ్ శాఖలో పది వేలకు పైగా పదోన్నతులు కల్పించారు. గ్రామీణాభివృద్ధిలో రాష్ట్రం 13 జాతీయ అవార్డులు దక్కించుకుందంటే డిప్యూటీ సీఎం, అధికారుల కృషే కారణం. పల్లెపండుగ 3.0 కింద రూ.11,085 కోట్లు ఖర్చు చేయబోతున్నాం. 9500 కిమీ బీటీ రోడ్లు, 6 వేల కిమీ సీసీ రోడ్లు వేస్తున్నాం. కాలికి బురద అంటకుండా సౌకర్యాలు కల్పిస్తాం.

అన్నీ చేసి చూపిస్తున్నాం..

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం అన్నీ చేసి చూపిస్తున్నాం. ఎంత మంది బిడ్డలుంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడపడుచులకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించాం. ప్రతి నెలా 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు రూ.4 వేలు, పది వేలు, 15 వేల చొప్పున ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ మొత్తాన్ని పెంచాం. మత్స్యకార, నేతన్న, ఆటో కార్మికులను ఆదుకున్నాం. వెలిగొండ పూర్తి చేశాం. పోలవరం ఎడమ కాలువ నుంచి అనకాపల్లి వరకు గోదావరి నీటిని తరలించాం. మొన్న విశాఖలో 28 వేల ఇళ్ల పట్టాలిచ్చాం. ఇప్పుడు విజయవాడలో 24 వేలు ఇవ్వబోతున్నాం. పేదల కోసం 4 లక్షల ఇళ్లు నిర్మించబోతున్నాం, అక్టోబరు 4న భూమిపూజ చేస్తున్నాం. ఎవరి చిత్తశుద్ధి ఏమిటో ప్రజలు గుర్తించాలి.

అనవసరంగా ఢిల్లీకి రావొద్దు

కొందరు తరచూ వచ్చి సీనియర్లను

కలిసి సమయం వృథా చేస్తున్నారు

క్షేత్రస్థాయిలో పార్టీపై దృష్టి పెట్టండి

సంస్థాగత భేటీలు నిర్వహించండి

బాధ్యతగా ఉండండి.. మిమ్మల్ని

మేం చూసుకుంటాం: నబీన్



న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: మీడియా టుడే
ఢిల్లీకి తరచుగా రావడం కంటే క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని బీజేపీ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఇన్‌చార్జిలు, సహ ఇన్‌చార్జిలకు ఆ పార్టీ అధ్యక్షుడు నితీన్ నబీన్ స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం అనవసరంగా ఢిల్లీకి రావొద్దని, బాధ్యతలు కేటాయించిన రాష్ట్రాల్లో క్రమం తప్పకుండా పర్యటించి పార్టీని విస్తరించాలని ఆదేశించారు. కొందరు నేతలు తరచుగా ఢిల్లీకి వచ్చి పార్టీ సీనియర్ నేతలతో భేటీలకే ప్రాధాన్యమిస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారని.. కొత్త ఇన్‌చార్జిలు, సహ ఇన్‌చార్జిలు ఇటువంటి వ్యవహారాలకు దూరంగా ఉండాలని నితిన్ నబీన్ ఉద్బోధించారు. మంగళవారం, పార్టీ ప్రధాన కార్యాలయంలో ఇటీవల కొత్తగా నియమితులైన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పార్టీ ఇన్‌చార్జిలు, సహ ఇన్‌చార్జిలతో నబీన్ సమావేశమయ్యారు. ఈ భేటీకి పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ కూడా హాజరయ్యారు. ఇటీవల దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలకు పార్టీ సంస్థాగత పునర్వ్యవస్థీకరణ జరిగిన నేపథ్యంలో తొలిసారి ఈ భేటీ జరిగింది. ఈ భేటీలో పార్టీని బలోపేతం చేయడం, వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సన్నాహాలు, క్షేత్రస్థాయిలో వివిధ వర్గాలలో పార్టీ ప్రాబల్యాన్ని విస్తరించడంపై చర్చించారు. తమకు అప్పగించిన బాధ్యతను ప్రాథమిక ప్రాధాన్యంగా గుర్తించి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా పార్టీ ప్రయోజనాల కోసం పనిచేయాలని నబీన్ సూచించారు. ఇన్‌చార్జిలు, సహ ఇన్‌చార్జిలు క్రమం తప్పకుండా తమ బాధ్యతలు అప్పగించిన రాష్ట్రాలకు వెళ్లాలని, రాష్ట్ర పార్టీ విభాగాలతో నిరంతరం టచ్‌లో ఉండాలని ఆదేశించారు. బూత్‌స్థాయిలో క్రమం తప్పకుండా సంస్థాగత సమావేశాలు నిర్వహించి, క్షేత్రస్థాయి నుంచి వచ్చిన అభిప్రాయాలను కేంద్రనాయకత్వానికి తెలియజేయాలని ఆదేశించారు. పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత కార్యకలాపాలు, క్షేత్రస్థాయికి చేరేలా చూడాలని, పార్టీ పనితీరును క్రమం తప్పకుండా సమీక్షించాలని కోరారు. ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో తరుచుగా పర్యటించాలని, ఎన్నికల సన్నాహక కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆదేశించారు. ఈ భేటీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒడిసా ఇన్‌చార్జి దగ్గుబాటి పురందేశ్వరి, ఉత్తరాఖండ్, తమిళనాడు ఇన్‌చార్జి రాంమాధవ్, కర్ణాటక సహ ఇన్‌చార్జి డాక్టర్ వెంకటేశ్వర్లు, తమిళనాడు సహ ఇన్‌చార్జి డీకే అరుణ పాల్గొన్నారు. దసరా తర్వాత తెలంగాణలో పార్టీ బలోపేతంపై బీజేపీ దృష్టి పెట్టనున్నట్లు తెలిసింది. ఇటీవల తెలంగాణ ఇన్‌చార్జిగా నియమితులైన సునీల్ బన్సల్ దసరా తర్వాత రాష్ట్రంలో పార్టీ తరపున ప్రభుత్వ వైఫల్యాలపై క్రమం తప్పకుండా పోరాటం చేసేలా కార్యచరణ రూపొందించనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

అగ్రి బిజినెస్ పార్క్‌కు
సహకరించండి

పప్పుధాన్యాల సాగు వృద్ధిలో ముందున్నాం

తెలంగాణకు 16 కృషి విజ్ఞాన కేంద్రాలు ఇవ్వండి

మొక్కజొన్న, జొన్నను పీఎస్ఎస్ తీసుకురావాలి

క్రూడ్ పామాయిల్ దిగుమతి సుంకాన్ని తగ్గించొద్దు

ఢిల్లీలో నిర్వహించిన రబీ సదస్సులో మంత్రి తుమ్మల

పామాయిల్‌పై కమిటీ వేస్తామన్న కేంద్ర మంత్రి శివరాజ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29 మీడియా టుడే
పప్పుధాన్యాల సాగులో 36శాతం వృద్ధి రేటుతో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పథకం (పీఎస్ఎస్) పరిధిలోకి తీసుకురావాలని కోరారు. లోటు పంటల వైపు మళ్లేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. కొడంగల్‌లో అగ్రి బిజినెస్ పార్క్, సెమీ అరిడ్ హార్టికల్చర్ క్రాప్స్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కోసం ఇప్పటికే డీపీఆర్‌లను సమర్పించామని గుర్తు చేశారు. ఈ రెండు ప్రాజెక్టులకు సహకారం అందించాలని కోరారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన జాతీయ రబీ సదస్సుకు తుమ్మల హాజరయ్యారు. పంటల వైవిధ్యీకరణ, వాతావరణ మార్పులు, డిజిటల్ వ్యవసాయం, మౌలిక వసతులు, రుణ సదుపాయాలకు సంబంధించి తెలంగాణలో అమలు చేస్తున్న చర్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. మొక్కజొన్న, జొన్నను ధరల మద్దతు పరిధిలోకి తీసుకురావాలని కోరారు. లోటు వర్షపాతం నమోదైన మండలాలను గుర్తించి, ప్రత్యేక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సూక్ష్మ సాగు నీరు, రక్షిత సాగు నీరు, నీటి సంరక్షణ నిర్మాణాలకు ప్రత్యేక సహకారం అందించాలని కోరారు. తెలంగాణలో 33 జిల్లాలు ఉండగా... ప్రస్తుతం 16 కృషి విజ్ఞాన కేంద్రాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. మరో 16 కృషి విజ్ఞాన కేంద్రాలను మంజూరు చేయాలని కోరారు. తెలంగాణలో అదనంగా 1.10 లక్షల హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగు విస్తరించిందని, 72వేల మంది కొత్త రైతులు ఆయిల్‌పామ్ సాగులోకి వచ్చారని వివరించారు. ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని క్రూడ్ పామాయిల్ దిగుమతి సుంకాన్ని తగ్గించడం సరికాదని, గతంలో ఉన్న 44 శాతం సుంకాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.. ఆయిల్‌పామ్ ధరలపై ప్రత్యేక కమిటీని నియమించి.. రైతుల సమస్యలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కాగా, తెలంగాణలో మట్టి ఆరోగ్య పరీక్షల లక్ష్యాన్ని 2 లక్షల నమూనాలకు పెంచాలని మంత్రి కోరారు. శాస్త్రీయ మట్టి పరీక్షల ద్వారా సమతుల్య ఎరువుల వినియోగం, సాగు ఖర్చుల తగ్గింపు, ఉత్పాదకత పెంపునకు అవకాశం ఉంటుందని తెలిపారు.

పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలు లేవు

మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ


జాతీయస్థాయి నాయకుల నుండి గ్రామీణ స్థాయి కార్యకర్త వరకు అందరికీ మాట్లాడే స్వేచ్ఛ ఉంటుంది

ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం-ప్రతి ఒక్కరూ పార్టీ లైన్లోనే ఉండాలి

లైన్ దాటితే ఉపేక్షించేది లేదు-మాజీ మంత్రి జీవన్ రెడ్డి తన భాష మార్చుకోవాలి..

నేను కిందిస్థాయి కార్యకర్తనుండే జిల్లా అధ్యక్షుని వరకు ఎదిగాను...

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య...



జగిత్యాల మీడియా టుడే సెప్టెంబర్ 29

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ లో ఎలాంటి వర్గ విభేదాలు లేవని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్య అన్నారు.. ఆయన మాట్లాడుతూ మా పార్టీ లో ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉంటుంది జాతీయస్థాయి నాయకులు నుండి గ్రామీణ స్థాయి కార్యకర్త వరకు అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటాం.. ప్రతి ఒక్క కార్యకర్త వారి అభిప్రాయాలను నిర్మోహమాటంగా చెప్పే వెసులుబాటు కేవలం కాంగ్రెస్ పార్టీలో మాత్రమే ఉంది.. ఇతర ఏ పార్టీలో కూడా సామాన్య కార్యకర్తకు గొంతు విప్పి మాట్లాడే అవకాశం ఉండదు. ఇది తెలియని కొందరు ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో అంతర్గత విభేదాలు ఉన్నాయని మాట్లాడుతున్నారు ఇది సమంజసం కాదు. పార్టీ అధికారంలోకి రావడానికి పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తను గుర్తిస్తాం.. నేను సామాన్య కార్యకర్తగానే నా ప్రస్థానాన్ని మొదలుపెట్టాను.. నా యొక్క కృషి అంకితభావం వల్ల ఈరోజు ఈ పదవి లభించింది.. పదవి అనేది అలంకారం కాదు.. పదవి బాధ్యతను పెంచుతుంది.. పార్టీలోకి కొత్త నీరు వస్తుంది.. పాత నాయకులు కార్యకర్తలు కొత్తవారిని స్వాగతించాలి వారితో కలిసి సమన్వయంతో పనిచేయాల్సిన ఆవశ్యకత ఉంది.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ ఒంటెద్దు పోకడలను ఎండగట్టి రాష్ట్రం లో ఎన్నో కష్టాలను నష్టాలను ఓర్చుకొని ఎందరో కార్యకర్తల కృషి ఫలితంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సారధ్యంలో అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు పనిచేస్తున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతో దుర్భర స్థితిలో ఉంది . అయినా కూడా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం.. మళ్లీ అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో రేవంత్ సారధ్యంలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది..

జిల్లాలోని ఐదు నియోజకవర్గాలను గెలుచుకుంటాం..

జగిత్యాల జిల్లాలో నేను అధ్యక్షునియ్యాక జరిగిన సర్పంచ్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ కు కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయాయి..కొన్ని అనివార్య కారణాల వలన జగిత్యాల బల్దియాలో కొన్ని కౌన్సిల్ స్థానాలను కోల్పోవడం జరిగింది..అలాంటి తప్పులు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకుంటాం.. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో జిల్లాలోని ఐదు నియోజ కవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం...

జీవన్ రెడ్డి తన భాష మార్చుకోవాలి..

మాజీ మంత్రి బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ఇటీవల తన ప్రసంగాలలో వినడానికి కూడా ఇబ్బంది పడే విధంగా మాట్లాడుతున్నారు.. సమావేశాలలో మహిళలు కూడా ఉంటారన్న సంగతి మాజీ మంత్రివర్యులు గుర్తుపెట్టుకుని మాట్లాడితే బాగుంటుంది.. భాష అనేది హుందాగా ఉండాలి..

ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం...

రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాల కాలం గడిచింది.. పదవుల పంపకం విషయంలో పాతవారితో పాటు అర్హులైన కొత్తవారికి కూడా పదవులు ఇవ్వడం జరుగుతుంది.. మొదటి నుండి పార్టీని అంటిపెట్టుకొని ఉన్న కార్యకర్తలు నిరాశ చెందాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం చేస్తాం.. అందరికీ పార్టీ పదవులు ఇవ్వలేము.. అలాంటి వారిని గుర్తించి వారికి సముచితమైన గౌరవం ఇస్తాం...

పార్టీ లైన్ దాటితే ఉపేక్షించేది లేదు...

పార్టీలో ప్రజాస్వామ్యం ఉంది కదా అని పార్టీ యొక్క అంతర్గత సమావేశాలలో మాత్రమే మాట్లాడాలి అంతేకానీ ఎవరైనా పార్టీ లైన్ దాటి మాట్లాడినట్లయితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు.. అని ఆయన అన్నారు

భగత్ సింగ్ నగర్‌లో ఘనంగా గణనాథుని నిమజ్జనం: పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 29 న్యూస్ :

డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్‌లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. మంగళవారం జై శ్రీ రామ్ యూత్ అసోసియేషన్ మరియు రెబెల్స్ యూత్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో గణనాథుని ప్రత్యేక పూజలు, నిమజ్జన మహోత్సవాన్ని అత్యంత కోలాహలంగా నిర్వహించారు.జై శ్రీ రామ్ యూత్ అసోసియేషన్ ప్రతినిధి గంజి రాజు ముదిరాజ్ ఆహ్వానం మేరకు, అలాగే రెబెల్స్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు గిరి, రవి ల పిలుపు మేరకు ఈ కార్యక్రమానికి డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు ఎస్సీ సెల్ అధ్యక్షులు సంతోష్ కుమార్, యువ నాయకులు భార్గవ్ గౌడ్ కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులతో కలిసి నిమజ్జన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొని నిమజ్జన వేడుకలను విజయవంతం చేశారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో 25వ రక్తదాన శిబిరం ప్రారంభం



జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 29

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో జగిత్యాల xహీూ భవన్ లో "డొనేట్ బ్లడ్ -- సేవ్ లైవ్స్" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 25వ రక్తదాన శిబిరాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు ప్రారంభించారు.అనంతరం రక్త దాత లకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం ద్వారా రోడ్డు ప్రమాదాలు,ప్రసూతి,రక్తానికి సంబంధించిన వ్యాధులు ఇతర సమయాల్లో ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ నిరంతరం శిబిరాలు నిర్వహిస్తున్న ఐఎంఏ ప్రతినిధులను అభినందించారు.మానవ సేవ మాధవ సేవ అందరూ భావించాలి అన్నారు..ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇవీనూ శ్రీనివాస్,ఐఎంఏ సెక్రటరీ అకుతోట శ్రీనివాసరెడ్డి, కోశాధికారి డా.సుధీర్,కౌన్సిలర్ ప్రశాంత్ రావు, డా.నాగరాజు,డా.శంకర్,డాకృష్ణ మూర్తి,వివిమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ , వైద్యులు, నాయకులు, ఐఎంఏ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వీబీ-జీ రామ్ జీ పనులపై గ్రామస్తులకు అవగాహన



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు29/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో సోమవారం రోజు గ్రామ పంచాయతీ ఆవరణలో వీబీ-జీ రామ్ జీ 375ఉప వర్గాల పనులపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రామాభివృద్ధిలో భాగంగా చేపడుతున్నపనుల వివరాలను ప్రజలకు తెలియజేస్తూ, వాటిని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కొన్న లక్ష్మికిష్టయ్య యాదవ్ కోరారు.గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం, సహకారం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టు మహేష్, ఏపీఓ బొడిగే రమేష్ గౌడ్, గ్రామ కార్యదర్శి అంబోజు శేఖర్,ఎన్ శిరీష, వార్డు మెంబర్లు కొన్న మమత, కొన్న శైలజా,బట్టు సుగుణమ్మ, తుమ్మల మహేందర్ రెడ్డి, నాగం శేఖర్ రెడ్డి,తోల్పునూరి చంద్రయ్య గౌడ్,బొంత సుజాత, గ్రామ మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కొన్న పావని, మాజీ సర్పంచ్ కొన్న కిష్టయ్య యాదవ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, వీబీజీ రామ్ జీ రోజ్ గార్ సేవకుడు(ఏఫ్ఏ)నోముల రవిందర్ రెడ్డి, ఐకేపీ వీబీకే ఎన్ సరిత,వీబీజీ రామ్ జీ కూలీలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా పేరపు ఆనంద్

నీయమాకానికీ సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపిన పేరపు ఆనంద్

ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు29/మీడియా టుడే:



భారతీయ జనతా యువ మోర్చా(బీజేవైఎం)జిల్లా వైస్ ప్రెసిడెంట్(ఉపాధ్యక్షులు)గా నాపై విశ్వాసం ఉంచి బాధ్యతలను అప్పగించిన పార్టీ రాష్ట్ర, నాయకత్వానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు మరియు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, జిల్లాలోని గౌరవనీయులైన పెద్దలకు, నాయకులకు, కార్యకర్త సోదర సోదరీమణులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ బాధ్యతను కేవలం ఒక పదవిగా కాకుండా ప్రజలకు, పార్టీకి సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, నాయకుల మార్గదర్శకత్వంలో, కార్యకర్తల సహకారంతో నిజాయితీగా,అంకితభావంతో, బాధ్యతాయుతంగా పనిచేస్తానని హామీ ఇస్తున్నాను."బాధ్యత అనేది గౌరవానికి గుర్తు మాత్రమే కాదు.సేవకు శ్రీకారం.మీ నమ్మకమే నా బలం.ప్రజాసేవే నా లక్ష్యం."మీ అందరి ఆశీస్సులు, సహకారం, ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను అంటున్న భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పేరపు ఆనంద్.

రహీంఖాన్ పేట స్టేజి ఎస్ఆర్ లో నమోదు: తొర్రుర్ డిపో మేనేజర్



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు29/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట స్టేజి వద్ద , బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్ వద్ద బస్సులు ఆపాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆత్మకూరు (ఎం)మండల సమితి ఆధ్వర్యంలో తొర్రూర్ డిపో మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మేనేజర్ సానుకూలంగా స్పందించి రహీంఖాన్ పేట స్టేజిని ఎస్సార్ లో నమోదు చేస్తున్నట్లు తెలిపి ఇక నుండి మా డిపోకు చెందిన బస్సులు రహీంఖాన్ పేట స్టేజి వద్ద ఆపుతారని అదే విధంగా బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్ వద్ద కూడా స్టాప్ కేటాయించి ఆపుతారని హామీ ఇచ్చారు. డిపో మేనేజర్ కి ఆత్మకూరు (ఎం)మండల పార్టీ నాయకులు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాషికంటి లక్ష్మీ నరసయ్య , సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ , మండల సహాయ కార్యదర్శి ఎండి నయీమ్, కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి, మారుపాక అంజయ్య, ఆత్మకూరు పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, ఇంజమూరి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

లోతుకుంట గ్రామంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో : జి. జలంధర్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ

సెప్టెంబర్ : 29



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో గల ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్‌ను మంగళవారం రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి సందర్శించి హాస్టల్‌లోని పరిసరాలను, విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. హాస్టల్‌లో నిర్వహిస్తున్న సరుకుల నాణ్యత, పరిమాణాన్ని స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో, ఫుడ్ కమిటీ సభ్యులతో మాట్లాడి హాస్టల్‌లో వారికి ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలాగే ఆదివారం రోజు కూడా తప్పనిసరిగా స్టాఫ్ అందుబాటులో ఉండాలి అని సూచించారుమధ్యాహ్న భోజన సమయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి తో కలిసి గ్రామ సర్పంచ్ గండు రాములు విద్యార్థులకు భోజనం వడ్డించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు.విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన ఆహారం అందేలా సంబంధిత సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి క్రాంతి, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

చీరలను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెకోల సుకన్య రాము గౌడ్

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు29/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గల శాంతినగర్ కాలనీలో గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా శాంతినగర్ మహిళలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెకోల సుకన్య రాము గౌడ్ శాంతినగర్ కాలనీ మహిళలు అందరికీ చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శాంతినగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

సుమారు 600 గొర్రెల మృతి బాధిత రైతును పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు29/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్--ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య కొండమడుగు సమీపంలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. అర్ధరాత్రి సమయంలో కుక్కలు, అడవి పందులు బెదిరించడంతో భయపడిన సుమారు 600 గొర్రెల మంద రైల్వే ట్రాక్‌పైకి రావడంతో, అదే సమయంలో అటుగా వచ్చిన రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గొర్రెలన్నీ అక్కడికక్కడే మృతి చెందాయి.ఈ ఘటనతో గొర్రెల యజమాని కిష్టయ్యకు దాదాపు రూ.20 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. ఒక్కసారిగా తన జీవనాధారమైన గొర్రెలన్నీ మృతి చెందడంతో కిష్టయ్య కన్నీరుమున్నీరుగా విలపించారు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును స్థానికులు, బాధిత రైతును అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత రైతు కిష్టయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. జరిగిన నష్టంపై విచారం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భాస్కర్ రావుతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ప్రమాద వివరాలను ఆయనకు తెలియజేశారు. ఘటనపై అధికారులు వెంటనే స్పందించి పంచనామా నిర్వహించి, జరిగిన నష్టాన్ని అంచనా వేసి, బాధిత రైతు కిష్టయ్యకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జీవనోపాధిగా పెంచుకుంటున్న వందలాది గొర్రెలను కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.

నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు29/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం సింగారం గ్రామంలో ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకుని, అనంతరం కొత్తజాల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం పాముకుంట గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత రాజాపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే వీర్ల ఐలయ్య.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



నార్మల్ మదర్ డైరెక్టర్ పదవిని బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో వేసేందుకు కృషి చేసిన గొంగిడి దంపతులను అభినందించిన మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు29/మీడియా టుడే:



సోమవారం రోజు జరిగిన నార్మల్ మదర్ డైరెక్టర్ పదవిని బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోకి తీసుకురావడానికి కృషి చేసిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి,మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని అభినందించిన మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి.అనంతరం డైరెక్టర్గా గెలుపొందిన దొంతిరి సోమిరెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, యాదగిరిగుట్ట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణం అధ్యక్షుడు పాపట్ల నరహరి, డైరెక్టర్లు సంధిల్ల భాస్కర్ గౌడ్, ఒగ్గు భిక్షపతి, కస్తూరి పాండు, మైలార్ గూడెం గ్రామ సర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి, రమణ రెడ్డి, సతీష్ రెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు చామకూర చిత్రలేఖ



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు29/మీడియా టుడే:

అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చూడాలని బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చామకూర చిత్రలేఖ సూచించారు. సోమవారం ఆత్మకూరు(ఎం) బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో 'అంగన్ మిలన్ సేవా' కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు, కొరటికల్, పల్లెపహాడ్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను నాయకులు సందర్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు గుర్రం చైతన్య, వార్డు సభ్యురాలు పైళ్ల ప్రసన్న, మండల ప్రధాన కార్యదర్శి మజ్జిగ లక్ష్మణ్,గజ్జెల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు : బత్తిని సహదేవ్ గౌడ్



మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 29

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాలలో అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మండల పరిధిలోని 37 గ్రామాలలోని 89 మంది లబ్ధిదారులకు 52 లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంజూరు చేయించారు. మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ వలిగొండ మండల కేంద్రంలో మంగళవారం రోజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి, కాసుల వెంకన్న, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ, వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు దండే మల్లికార్జున్, కురుమ సంఘం అధ్యక్షులు కూనపూరి శంకరయ్య, ఎమ్మే లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం చెరువు ఆక్రమణలను తొలగించాలి

ఫుల్ , శిఖం భూములపై సంయుక్త సర్వే నిర్వహించాలని గ్రామస్తుల డిమాండ్

త్రిపురారం: సెప్టెంబర్ 29

మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)



త్రిపురారం గ్రామ శివారులో 30 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న చెరువు ఆక్రమణలకు గురవుతున్నదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా కొందరు వ్యక్తులు చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఫుల్) పరిధిలోని శిఖం భూముల్లోకి చొచ్చుకువచ్చి ఆక్రమణలకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.ఆక్రమణల కారణంగా చెరువు నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతోందని, దీంతో భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని గ్రామస్తులు పేర్కొన్నారు. చెరువుపై ఆధారపడే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి చెరువు ఫుల్ , శిఖం భూముల హద్దులను నిర్ధారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సర్వే అనంతరం గుర్తించిన అక్రమ ఆక్రమణలను తొలగించి చెరువును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే చెరువులో పూడిక తొలగింపు, నీటి నిల్వ సామర్థ్యం పెంపు తదితర అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు. చెరువు భూములు భవిష్యత్తులో ఆక్రమణలకు గురికాకుండా అధికారులు తగిన పరిరక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత తమ హక్కుల సాధనకై ఉద్యమించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ ఎండి ఫయాజ్ పిలుపు




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 29):

సమాజంలో జరుగుతున్న అనేక అసమాన తలపై తమ హక్కుల సాధనకై యువత విప్లవ యువకిశోరం షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాల్లోకి రావాలని సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్.ఎండి. ఫయాజ్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 119 వ జయంతి ఉత్సవాలు నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలోని కల్వకుల్ గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం ఆయన జయంతి సందర్భంగా కేకులు కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ భారతదేశ బానిస సంకెళ్లు పగలగొట్టడానికి ఉరికంబానికి ఊయలోగి మృత్యుని ముద్దాడిన అమరుడు భరతమాత వీర పుత్రుడు భగత్ సింగ్ ని ఈ దేశ యువత ఐకాన్ గా తీసుకోవాలని నేడు సమాజంలో మనిషికి మనిషికి మధ్య పెరిగిపోతున్న అంతరాలను నామరూపాలు లేకుండా చేయాలి అంటే సమ సమాజం ఒక్కటే మార్గమని అలా భగత్ సింగ్ కలలుగన్న సమసమాజానికై సమాజంలోని ప్రతి వర్గాల ప్రజలకు సమస్యలు లేని ఒక కొత్త సమాజ నిర్మాణానికి యువత పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు యువత భగత్ సింగ్ లాంటి యువకిశోరాలను త్యాగనిరద్దులను కాదని సినిమా యాక్టర్లను క్రికెటర్లను హీరోలుగా భావించే సంస్కృతి రావడం చాలా బాధాకరమన్నారు. ముఖానికి రంగు వేసుకుని తెరపై నటించే వాళ్ళు కాదు, హీరోలు దేశం కోసం ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిన భగత్ సింగ్ ఏ నిజమైన హీరో అని ఆయన కొనియాడారు. భగత్ సింగ్ జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. భగత్ సింగ్ గురించి తెలుసుకోవాలని భగత్ సింగ్ జీవిత చరిత్రను ఆయన పోరాటాల జీవితాన్ని చదవాలి ఆయన గురించి తెలుసుకోవాలని ఆయన కోరారు. ఎన్నో ఆదర్శాలు చైతన్యంతో నిండిన కల్వకొల గ్రామంలో భగత్ సింగ్ జయంతి ఉత్సవాలు ఇలా ఘనంగా జరుపుకోవడం హర్షించదగ్గ విషయం అని ఇదే స్ఫూర్తితో మరిన్ని ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే ప్రతి పోరాటంలో ముందు ఉండాలి యువత అని నేడు దేశంలో ప్రభుత్వాలన్నీ కూడా రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని తుంగల తొక్కలనేటువంటి ఒక భయానకమైన క్రీడాకో అలవాటు పడ్డాయని రాజ్యాంగ పరిరక్షణ కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాటాలకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశం కోసం నునుగు మీసాలు యవ్వనంలోనే ప్రాణాలు ఇచ్చిన భగత్సింగ్ కాకుండా మనుషుల మధ్య విభజన గీసిన వాళ్లకు భారత ప్రభుత్వాలు భారతరత్న ఇస్తున్నాయని ఇప్పటికైనా షహీద్ సర్దార్ భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.భారత పార్లమెంటు భవనంలో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని ఫయాజ్ విజ్ఞప్తి చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్వకోలు మాజీ సర్పంచ్ మతోన్మాద శక్తులన్నీ నేడు భగత్సింగ్ మావాడు అంటూ ఈరోజు కీర్తించే కార్యక్రమాలు చేస్తున్నాయని నిజానికి భగత్ సింగ్ ఆయా వాళ్ళకు ఎలాంటి సంబంధం లేదని, భగత్సింగ్ కేవలం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఎర్రజెండను ప్రేమించాడని తరతరాలుగా మా పార్టీ ప్రజా సంఘాలు భగత్ సింగ్ జయంతి వర్ధన్తులు ఆయన సిద్ధాంతాలను నిర్వహిస్తూ ఆయన ఆశయాలను మోసుకెళ్తున్నామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సిపిఐ మండల సహకార దర్శి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా గ్రామ ఉపసర్పంచ్ కుర్మయ్య సిపిఐ గ్రామ కార్యదర్శి సంగం కృష్ణ సిపిఐ సీనియర్ నాయకులు చింతపల్లి కురుమయ్య, ప్రకాష్ పూజారి శేఖర్, వెంకటయ్య, ధర్మరాజు, శివ, తిరుపతయ్య, మిద్దె రామకృష్ణ, సురేష్ బాలస్వామి అంజనేయులు, భగత్ సింగ్ యూత్ సభ్యులు భగత్ సింగ్ హమాలీ యూనియన్ సభ్యులు వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లోతుకుంట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమం

జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమానికి హాజరైన సూపర్వైజర్ : హేమలత

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 29



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో అంగన్వాడి వెల్పర్తి సెక్టార్ లోని లోతుకుంట అంగన్వాడి కేంద్రంలో జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ హేమలత హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు అంగన్వాడి కేంద్రం ద్వారా పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పోషక పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని పోషకాల లోపాన్ని నివారించుకోవాలని కోరారు. అనంతరం పోషణ మాసం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండు రాములు, అంగన్వాడి టీచర్ రాచకొండ విజయ, తల్లులు గర్భిణీ లు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచహృదయదినోత్సవంపై అవగాహన కార్యక్రమం

ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అర్జున్ గౌతమ్



నేలకొండపల్లి సెప్టెంబర్ 29 మీడియా టుడే ప్రతినిధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేలకొండపల్లి ఆధ్వర్యంలో నేలకొండపల్లిలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో వైద్యాధికారి డాక్టర్ అర్జున్ గౌతమ్ అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్ గౌతమ్.మాట్లాడు తూహృదయాన్నిప్రేమించండి.ఆరోగ్యంగా జీవించండిమన శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాలలో హృదయం ఒకటి. హృదయం నిరంతరం రక్తాన్ని శరీరంలోని ప్రతి భాగానికి పంపిస్తూ మన జీవనాన్ని కొనసాగిస్తుందని ఆయన చెప్పారు. అందువల్ల హృదయాన్ని ఆరోగ్యంగా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతఅనిచెప్పారు. హృదయఆరోగ్యం ఎందుకుముఖ్యం అంటేమన గుండె ఆరోగ్యంగా ఉంటే శరీరంలోని అన్ని అవయవాలకు అవసరమైన ఆక్సిజన్, పోషకాలుసక్రమంగా అందుతాయని. గుండె సంబంధిత వ్యాధులను ముందస్తు జాగ్రత్తలతో చాలావరకు నివారించవచ్చున ని ఆయన చెప్పారు.మన రోజువారీ కార్యక్రమాలలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చుననిగుండె జబ్బులకు ప్రధాన కారణాలు సిగరెట్లుతాగడం గుట్కావేసుకోవడం పొగాకు వంటి వస్తువుల వినియోగం.అధిక మద్యం సేవించడం .అనారోగ్యకరమైన హారం, అధికకొవ్వు, ఉప్పు,చక్కెర అధికబరువు వలన అధికరక్తపోటు. అధిక కొలెస్ట్రాల్. వ్యాయామంలేకపోవడం, అధికఒత్తిడితగినంత నిద్రలేకపోవడం గుండెనుఆరోగ్యంగా ఉంచుకోవాలంటే.సమతుల్య ఆహారం తీసుకోండి ఆకుకూరలు, కూరగాయలు ,పండ్లు,పప్పులు, సంపూర్ణధాన్యాలను గుండెపోటు లక్షణాలను నిర్లక్ష్యంచేయవద్దు. ఛాతిలోనొప్పి, బిగుతులేదా ఒత్తిడిగా అనిపించడంనొప్పిచేతులు, భుజాలు, మెడదవడలేదా వీపుకువ్యాపించడం శ్వాసతీసుకోవడంలో ఇబ్బందిఅకస్మాత్తుగాచెమటలుపట్టడంవికారంలేదావాంతులుతీవ్ర మైనబలహీనత,తల తిరగడంలే లేదాస్పృహ కోల్పోవడం ఇటువంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్ని.సంప్రదించాలని ఆయనచెప్పారు. మనహృద యాన్ని కాపాడుకుందాం మనకుటు ంబాన్ని కాపాడుకుం దాంఆరోగ్యకరమైనసమాజాన్నినిర్మిద్దాంఅనిఆయనచెప్పారు. ఈక ార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిమున్నీ సాబేగం ,హెచ్ఈఓచంద్రశేఖర్ ,ఆరోగ్యకార్యకర్తలు ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జిల్లా, సెప్టెంబర్ 29, మీడియా టుడే ప్రతినిధి పట్టణ కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పరిపాలనా కార్యకలాపాలు, సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫైళ్లను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ముందుగా కార్యాలయంలోని అధికారులు, ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి, సిబ్బంది సమయపాలనతో విధులకు హాజరవుతున్న తీరును పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో వివిధ అంశాలకు సంబంధించి నిర్వహిస్తున్న ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను గుర్తించి, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిజిటలైజ్డ్ రికార్డు గదిని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాత రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, భద్రపరిచే విధానం, రికార్డుల అందుబాటు తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ, అవసరమైన సమయంలో సులభంగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా మక్తల్-- నారాయణపేట- -కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. భూ సేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను గుర్తించి, సంబంధిత అధికారులు, భూ యజమానులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్డీవో రమేష్ ను ఆదేశించారు. భూ సేకరణకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నంతరం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇప్పటివరకు విధులు నిర్వహించిన ఆర్డీవోల వివరాలతో కూడిన జాబితా బోర్డును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కార్యాలయానికి సంబంధించిన చారిత్రక, పరిపాలనా వివరాలను ఆమె ఆసక్తిగా పరిశీలించారు.ప్రజలకు అందించే రెవెన్యూ సేవల్లో జాప్యం లేకుండా చూడాలని, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యాలయ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం, సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు.కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, ఫైళ్ల పరిష్కారం, భూ సంబంధిత అంశాలు, ప్రజా సమస్యల పరిష్కారంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆర్డీవోను ఆదేశించారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిబంధనలు పాటించాలి

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా సెప్టెంబర్29(మీడియా టుడే)

2026--27 సీజన్‌లో జిల్లాలోని రైతుల నుంచి వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 135 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు లోబడి మాత్రమే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యం విక్రయించిన రైతులకు ధాన్యం విక్రయించిన 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గుర్తించిన 7 సన్న రకాల ధాన్యానికి (దీూ 5204, =చీ= 15048, ఎమీ శాశీఱు, జీుఱ శాతీఅతీుఎ శావస్త్రఎవత్, ఖచీవీ 1638, ఔ+ూ 44, ఖచీవీ 7715) మాత్రమే క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఎ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2 వేల 461 రూపాయలు, సి గ్రేడ్ ధాన్యానికి 2 వేల 441 రూపాయలుగా ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రము వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర సూచించే ప్రత్యేక బ్యానర్ ను ప్రదర్శించాలని తెలిపారు. ధాన్యాన్ని తెచ్చిన రైతుల వివరాలను వెంటనే ప్రత్యేక రిజిష్టరులో వ్రాసి, ధాన్యాన్ని తెచ్చిన దినము నుండి ప్రతిదినము తేమ కనిష్ట స్థాయి అనగా 17% వచ్చేవరకు పరిశీలించి రోజువారీగా రిజిష్టరులో నమోదు చేయాలని సూచించారు. ధాన్యాన్ని తూకం వేయించే విషయంలో ఎటువంటి అక్రమాలకు, వరుసక్రమ ఉల్లంఘనలకు, తేమరాని ధాన్యాన్ని తూకం వేయడం మొదలగు అవకతవకలకు పాల్పడకుండా సెంటర్ నిర్వహించుటకు భాద్యత వహించాలని, కేంద్ర నిర్వాహకుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రిమినల్ కేసువంటి తీవ్ర చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు.ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే ూాదీ లో నమోదు చేయాలని, తదుపరి వివరములన్ని అచ్చువేసిన రిజిస్టర్ లో నమోదు చేయలన్నారు. ధాన్యం రవాణా కోసం +ూా పరికరం అమర్చిన వాహనాలను మాత్రమే ఉపయోగించాలని ఆదేశించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు, ఆలస్యం కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డి ఎస్ పి రవీందర్, డి ఆర్ డి ఓ రవీందర్, డి సి ఓ రామ్ మోహన్, డి ఎ ఓ సురేష్ కుమార్, డి హెచ్ ఓ సంజీవరావు, డిఎం, డిసిఎస్ఓ కృష్ణవేణి, జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, సంబంధిత అధికారులు, ఐకెపి, పిఏసిఎస్, జిసిసి, ఎంఎసిసి సెంటర్ల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకోవాలి

అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడంపై అవగాహన కల్పించాలి.

జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.

ములుగు జిల్లా కలెక్టరేట్ లో వరంగల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా లో నమోదుపై

రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం.



ములుగు జిల్లా సెప్టెంబర్29(మీడియా టుడే)

జిల్లాలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా లో పట్టభద్రులైన ఓటర్లు ఓటరుగా నమోదు చేసుకోవడంపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం వెలువరించిన నియమ నిబంధనలు, దరఖాస్తు చేసే విధానం, గడువు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడంపై అవగాహన కల్పించాలన్నారు. కొత్తగా ఓటరు గా నమోదు కోసం గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు ఫారం 18 ద్వారా అన్ని వివరాలను నింపి గెజిటెడ్ అధికారి లేదా డిసిగ్నేటెడ్ అధికారి ద్వారా సంతకం చేసిన ధ్రువపత్రాన్ని సంబంధిత అధికారులకు సమర్పించాలన్నారు. 01/11/2023కంటే ముందు పట్టభద్రులైన వారు, ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో స్థానిక నివాసులై ఉన్నవారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన పట్టభద్రులు తమ సంబంధిత మండల తహసీల్దార్లు, సహాయ ఓటరు నమోదు అధికారులు (ూజు=ూం) మరియు నియమిత అధికారులను సంప్రదించి దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, అవసరమైన ఇతర పత్రాలను జతచేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్ https://ceotelangana.nic.in/](https://ceotelangana.nic.in/) ను సందర్శించవచ్చని తెలిపారు.పట్టభద్రుల ఓటరు జాబితాల నూతన తయారీ ప్రక్రియలో భాగంగా, ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు సైతం నిర్దేశిత విధానం ప్రకారం తిరిగి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పాత ఓటరు జాబితాలో పేరు ఉండటం ఒక్కటే ప్రస్తుత ప్రక్రియలో నమోదుకు సరిపోదని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు నిర్దేశిత విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన పట్టభద్రులు నిర్దేశిత గడువులోగా ఫారం-18 దరఖాస్తులు సమర్పించేలా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ఓటరు జాబితాల తయారీ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీసర్ వి. రవి కుమార్, ఎలక్షన్ సెల్ డిటిలు నితీష్, గణపతి, సతీష్ వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో cm రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (సెప్టెంబర్ 29)

బీజేపీ పార్టీ పిలుపు మేరకు మహబూబ్ నగర్ ఎంపీ డికె. అరుణమ్మ సూచనతో గద్వాల పట్టణంలో ని జిల్లా బిజెపిఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను గాంధీ చౌక్ వద్ద దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్కోటే మాట్లాడుతూ రాముడు ఉత్తరాది, శివుడు దక్షిణాది, అంటే దేవుళ్లను కనడ ధర్మాన్ని రాజకీయ లబ్ధి కోసం విడదీయడం సరికాదని అన్నారు. హిందువులను బలహీనులుగా చిత్రీకరిస్తూ. హిందూ దేవీదేవుళ్లను అవమానించేలా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. హిందువుల మనో భావాలను దెబ్బతీసే ఈ వ్యాఖ్యలను బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు.ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి హిందూ దేవీదేవుళ్లపై బాధ్యతారహితంగా మాట్లాడటం సిగ్గు చేటని అన్నారు.హిందువుల ఆత్మగౌరవాన్ని, విశ్వాసాలను కించపరిచే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా కోశాధికారి ఆకారం రమేష్, ఓబీసీ జిల్లా ఓబీసీమోర్చా అధ్యక్షుడు దేవదాస్,మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, శ్రీను, బిజెపి సీనియర్ నాయకులు పాండు, గాంజ సాయి, సతీష్ ,నరసింహ శెట్టి, నాగ మల్లయ్య, రెడప్ప ఓంకార్,తదితరులు పాల్గొన్నారు

బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులకు నిరాశ మిగిలింది

బ్యాంక్ కి మర్చిపోయాం అంటున్న సిబ్బంది.

ఖాతాదారులకు నగదు అందకపోవడంతో తీవ్ర అసంతృప్తి.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 29):

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ ఖాతాదారులకు మంగళవారం నగదు అందకపోవడంతో తీవ్ర అసంత వ్యక్తం చేస్తున్నారు. నగదు తీసుకునేందుకు బ్యాంకుకు వెళ్లిన ఖాతాదారులకు బ్యాంకులో నగదు డబ్బు లేదని సిబ్బంది చెబుతున్నారని పలువురు ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. నగదు తీసుకునేందుకు ఖాతాదారులు బ్యాంకుకు వెళ్లిన సమయంలో బ్యాంకులో డబ్బు లేదని లాకర్ కీ కూడా అందుబాటులో లేదని సిబ్బంది చెప్పినట్లు ఖాతాదారుల ఆరోపిస్తున్నారు. నగదు అవసరమైతే పక్కనే ఉన్న ప్రైవేటు షాప్ లో నుంచి ఏటీఎంలో నుంచి తీసుకోవాలని లేదంటే ఇతర ఖాతాలకు ట్రాన్స్ఫర్ చేసుకోవాలని సూచించినట్లు ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. బ్యాంకులో ఖాతా నిర్వహిస్తూ తమ సొంత డబ్బు తీసుకోవడానికి వచ్చిన సామాన్య ప్రజలకు నగదు ఇవ్వకుండా ప్రైవేటు షాపులను వైపు చూపించడం ఎంతవరకు సమంజసమని ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ కళ్ళ ముందే మరో గ్రామానికి చెందిన రైతు తన భార్యతో కలిసి నగదు కోసం బ్యాంకుకు వచ్చారని అతని ఖాతాలో 70,000 నగదు ఉన్నప్పటికీ లేదనే సమాధానం బ్యాంకు సిబ్బంది చెబుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రవేట్ షాపులపై ఖాతాదారుల అనుమానాలు:-

బ్యాంకు పక్కనే ఉన్న ప్రైవేట్ షాప్ ల నుంచి నగదు తీసుకోవాలని బ్యాంకు సిబ్బంది సూచిస్తున్నారనే ఆరోపణల పై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు పరిధిలో ఉన్న ప్రైవేట్ షాపులకు అనుమతులు ఉన్నాయా బ్యాంక్ సిబ్బంది అక్కడికి వెళ్లాలని ఎందుకు సూచిస్తున్నారు.అనే విషయాలపై బ్యాంకు ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని ఖాతాదారులు కోరుతున్నారు. బ్యాంకుకు అనుబంధంగా పనిచేస్తున్న బిజినెస్ కరస్పాండెంట్లు బీసీలు రుణాలు ఇప్పించే విషయంలో 2,000 నుంచి 5,000 వరకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి.డబ్బులు ఇవ్వకుండా నేరుగా రుణం పొందేందుకు ప్రయత్నిస్తే సంతకాలు పత్రాల పేరుతో బ్యాంకు చుట్టూ తిప్పుతున్నారని కొందరు ఖాతాదారులు ఆరోపిస్తున్నారు.

బ్యాంకు వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలి:-

తప్పు త్వరగా బ్యాంకు లోనే సామాన్య రైతులు ,ఖాతాదారులు ,ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలపై బ్యాంక్ అధికారులు స్పష్టత ఇవ్వాలని ఖాతాదారులు ప్రజలు కోరుతున్నారు. బ్యాంకులో నగదు అందుబాటులో లేకపోవడానికి కారణాలు ప్రైవేట్ షాపుల నిర్వహణకు ఉన్న అనుమతులు బీసీలపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని బ్యాంకులో జరుగుతున్న ఈ వ్యవహారంపై స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టి సారించి సామాన్య కాదా దారులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.ఖాతాదారులకు విలువ ఇవ్వడం లేదని బ్యాంక్ అధికారుల పై డిండి చింతపల్లి గ్రామానికి చెందిన ఖాతాదారుడు మహమ్మద్ సాజిద్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. నగదు కావాలని బ్యాంకుకు వెళితే బ్యాంక్ అధికారులు ఖాతాదారులను చిన్నచూపు చూస్తూ విలువ ఇవ్వడం లేదని, నగదు కోసం వెళితే లాకర్ మర్చిపోయామని ముందు ఉన్న షాపులో తీసుకోండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని, ప్రైవేట్ వ్యక్తుల వద్ద డబ్బులు తీసుకుంటే వేయకు పది రూపాయలు కమిషన్ తీసుకుంటారని, బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కావున బ్యాంకు వ్యవహారంపై ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అచ్చంపేట పట్టణంలో వీధి కుక్కల బెడదను నివారించాలి

బీజేవైఎం రాష్ట్ర నాయకులు అడ్వకేట్ చందులాల్ చౌహాన్



మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 29):

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో పెరుగుతున్న వీధి కుక్కల బెడదపై మున్సిపల్ కమిషనర్కి బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రజల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీధి కుక్కల కారణంగా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుక్కల దాడులు, కుక్కకాట్ల ప్రమాదం పెరుగుతున్నందున కమిషనర్, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిబంధనల ప్రకారం వీధి కుక్కల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కోదాడలో వైద్యుడిపై రోగి కుటుంబ సభ్యుల ఆందోళన

ట్రీట్‌మెంట్ కోసం వచ్చిన మహిళపై దాడి చేశారని ఆరోపణలు

మెట్లపై నుంచి తోసివేశారని కుటుంబ సభ్యుల ఫిర్యాదు

కోదాడ, సెప్టెంబర్ 29 (మీడియా టుడే–:)

కోదాడ పట్టణంలోని శ్యామల హాస్పిటల్‌లో చికిత్స కోసం వచ్చిన మహిళపై వైద్యుడు దాడి చేశారని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. లంచ్ సమయంలో చికిత్స కోసం రావడంతో వైద్యుడు ఆగ్రహానికి గురై తమపై దురుసుగా ప్రవర్తించారని వారు పేర్కొన్నారు.బాధితురాలిని డాక్టర్ సైదా నాయక్ మెట్లపై నుంచి కిందికి తోసివేశారని కుటుంబ సభ్యులు ఆరోపించగా, ఈ ఘటనలో ఆమె కాలు, తలకు బలమైన గాయాలయ్యాయని తెలిపారు. కొంతసేపు బాధితురాలు అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన బాధితురాలి కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అయితే ఆందోళనను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులతో పోలీసులు దురుసుగా ప్రవర్తించారని బాధితుల కుటుంబ సభ్యులు ఆరోపించారు. అంతేకాకుండా వైద్యుడికి మద్దతుగా తమను బెదిరించారని వారు ఆరోపించారు.ఈ ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యులు న్యాయం చేయాలని, వైద్యుడిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెలుగులోకి రావాల్సి ఉంది.00

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం ఉత్తమం

అందుబాటులో ఉచిత మధ్యవర్తిత్వ సేవలు - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి జి.నిష్మా పత్రుడు

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 29)

గద్వాల జిల్లాలోనీ కోర్టుల్లో కేసులు ఉన్న కక్షిదారులు సమయం,ఖర్చు ఆదా చేసుకునేందుకు మధ్యవర్తిత్వాన్ని సద్వినియోగం చేసుకుని వివాదాలను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి.నిష్మా పత్రుడు సూచించారు.కేంద్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు మధ్యవర్తిత్వ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కోర్టు హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.నిష్మా పత్రుడు మధ్యవర్తిత్వం ద్వారా కేసులు ఏ విధంగా పరిష్కరించుకోవచ్చు అనే విషయాలను వివరించారు సివిల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 89 కింద ఉన్న ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల్లో మధ్యవర్తిత్వం ఒకటని తెలిపారు.మధ్యవర్తిత్వంలో ఒక తటస్థ వ్యక్తి ఇరు పక్షాలతో మాట్లాడి వారి సమస్యలను అర్థం చేసుకుని, ఇద్దరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభించేలా సహకరిస్తారని వివరించారు. మధ్యవర్తి ఎవరి పక్షానా ఉండరని, ఎలాంటి నిర్ణయాన్ని బలవంతంగా రుద్దరని, చివరి నిర్ణయం ఇరు పక్షాల అంగీకారంతోనే జరుగుతుందన్నారు.జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రస్తుతం 11 మంది శిక్షణ పొందిన మధ్యవర్తులు అందుబాటులో ఉన్నారని తెలిపారు.వైవాహిక వివాదాలు, కుటుంబ వివాదాలు,ఆస్తి మరియు భూ వివాదాలు,డబ్బు సంబంధిత వివాదాలు వ్యాపార వివాదాలు తదితర రాజీకి అవకాశం ఉన్న వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు కోర్టులో కేసు ఉన్న కక్షిదారులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి మధ్యవర్తిత్వం ద్వారా కేసును పరిష్కరించుకోవాలని కోరితే, నిబంధనల ప్రకారం మధ్యవర్తిని నియమించి ఇరుపక్షాలతో చర్చలు జరిపే అవకాశం కల్పిస్తామని తెలిపారు అలాగే రాజీకి అవకాశం ఉన్న కేసులను న్యాయమూర్తి మధ్యవర్తిత్వానికి పంపవచ్చని, ఇరువర్గాలు కూడా విజ్ఞప్తి ద్వారా ఈ అవకాశాన్ని కోరవచ్చని తెలిపారు.మధ్యవర్తిత్వం కోరిన కక్షిదారులకు నిబంధనల ప్రకారం మధ్యవర్తిని నియమిస్తామని తెలిపారు.మధ్యవర్తి ఇరువర్గాలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని,ఇద్దరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కుదిరేలా సహకరిస్తారని వివరించారు.మధ్యవర్తిత్వ సమయంలో వెల్లడించిన విషయాలను ఒక పక్షానికి వ్యతిరేకంగా ఉపయోగించలేరని స్పష్టం చేశారు.దీంతో ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ సమస్యలను మధ్యవర్తి ముందు వివరించుకునే అవకాశం ఉంటుందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు సుమారు



2,000 కేసులను మధ్యవర్తిత్వానికి అనుకూలమైనవిగా గుర్తించగా,148 కేసులను న్యాయమూర్తికి పంపించినట్లు తెలిపారు.అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించే ప్రచార కార్యక్రమంలో మరిన్ని కేసులను మధ్యవర్తిత్వానికి పంపించి,వీలైనన్ని కేసులను సత్వరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.దీంతో కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరు పక్షాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతాయని వివరించారు.జిల్లా ప్రజలు కోర్టుల్లో కేసులు ఉన్నప్పుడు రాజీకి అవకాశం ఉన్న వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా అంగన్వాడిటీచర్లకు సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, సెప్టెంబర్ 29: రామన్నపేట,ప్రతినిధి



భారత ప్రధాని నరేంద్ర మోడీ 25 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా మంగళ వారం రోజు మునిపంపుల గ్రామంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు అయినా ఏలూరి అనిత యధాసు శోభ బాధే మంజులని ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి హాజరై వీరు మాట్లాడుతూ సమాజ ఆరోగ్యానికి పిల్లలకి మరియు గర్భిణీలకు పౌష్టిక ఆహారం అందజేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తూ నేటి తరాన్ని ఆరోగ్యవంతంగా తయారు చేయడంలో అంగన్వాడి టీచర్లు ఆయాలు ఆశా వర్కర్ల పాత్ర మరువలేనిది అలాంటి అంగన్వాడి టీచర్లను సన్మానించడం ఆనందంగా ఉంది అని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య,బిజెపి సీనియర్ నాయకులు మన్నెం పద్మా రెడ్డి, గోపగోని ధర్మరాజు,బిజెపి మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ లో చేనేత సంఘం సమావేశం -నేతన్నకు అండగా ప్రభుత్వం

డెవలప్మెంట్ ఆఫీసర్ శాంతమ్మ



గజ్వేల్ సెప్టెంబర్ 29 మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చేనేత పారిశ్రామిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం మంగళవారం ఘనంగానిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా చేనేత జౌళి శాఖ డెవలప్మెంట్ అధికారి బి. శాంతమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా డెవలప్మెంట్ ఆఫీసర్ శాంతమ్మ మాట్లాడుతూ మనిషి మనుగడకు కూడు గూడు గుడ్డ అవసరమని రైతన్న తర్వాత నేతన్న ప్రాముఖ్యత గొప్పదని అన్నారు. దేవతలకు వస్త్రాలు అందించిన చరిత్ర పద్మశాలీలదని సిరిసిల్ల పద్మశాలి కార్మికులు నేసిన చేనేత పట్టు వస్త్రాలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయని కొనియాడారు.చేనేత రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.పద్మశాలి ముద్దుబిడ్డ ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ తలకొక్కుల రాజు మాట్లాడుతూ సమాజంలో ప్రతి మనిషి మానాన్ని కాపాడుతున్న పద్మశాలి కార్మికుల కన్నీళ్లను చూడలేక వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కలలు కన్నారని గుర్తు చేశారు.బిడ్డా మగ్గాన్ని వదలకు మగ్గమే నీ ఆయుధం మగ్గమే నీ భవిష్యత్తు అనే బాపూజీ కలలను నిజం చేయాలని పిలుపునిచ్చారు.మగ్గంతో నేస్తున్న వస్త్రాల కంటే తక్కువ ధరకు తయారవుతున్న పవర్ లూమ్స్ ను బ్యాంకుల ద్వారా సబ్సిడీపై తీసుకోవాలని మహారాష్ట్రలోని సోలాపూర్ లో ఇంటింటికి పవర్ లూమ్స్ ఉన్నట్లుగా తెలంగాణలోని నిరుద్యోగ పద్మశాలి యువతకు ప్రభుత్వం ద్వారా ఇప్పించి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు స్వర్గం రాజేశం,మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్,పద్మశాలి సంఘం అధ్యక్షులు బొల్లి బత్తుల దేవదాస్,ఉపాధ్యక్షులు వల్లం దాస్ సత్యనారాయణ ,ప్రధాన కార్యదర్శి ఎలగందుల రామచంద్రం,కోశాధికారి వడ్లకొండ ప్రసాద్,డైరెక్టర్లు గాడిపల్లి విజయ్,చెప్యాల మల్లేశం,మహిళా డైరెక్టర్లు అమృతమ్మ, భాగ్యలక్ష్మి, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దేవులపల్లి రాజారామ్,మార్కండే గుడి అధ్యక్షులు గడ్డమీది ఆంజనేయులు ,కుల పెద్దలు ఆడెపు బాలచంద్రం,బింగి పురుషోత్తం,గాడిపల్లి ఎల్లంరాజు,తలకుల ప్రేమ్ కుమార్,గాడిపల్లి అనూప్, దేవసాని వాసుదేవ్ తదితర కుల పెద్దలు,చేనేత కార్మికులు, పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రామన్నపేటలో ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 29:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట,సెప్టెంబర్ 29:

రామన్నపేట మండల వ్యాప్తంగా ఉన్న ఎరువుల దుకాణాల్లో అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.రామన్నపేట వ్యవసాయ అధికారి ఎ ఓ ఏజాజ్ అలీ ఖాన్,రామన్నపేట మండల పరిశీలన అధికారిగా ఉన్న బీబీనగర్ ఎ ఓ సిహెచ్. పద్మతో కలిసి మండలంలోని పలు ఎరువుల షాపులను తనిఖీ చేశారు.షాపుల్లో స్టాక్ రిజిస్టర్లు,బిల్లులు, ఎరువుల నిల్వలు,ధరల పట్టికను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ,రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని,నకిలీ ఎరువులు విక్రయించే డీలర్లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి రైతు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా డీలర్ నుండి బిల్లు,రశీదు తీసుకోవాలని,నకిలీ ఎరువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు అవగాహన కల్పించారు.నాణ్యత లేని ఎరువులు,అధిక ధరలకు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ తనిఖీల్లో పలువురు డీలర్లు,రైతులు పాల్గొన్నారు.

చెరువుల పరిసరాలనూ అభివృద్ధి చేయండి

తమ్మిడికుంటతో పాటు సున్నం చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 29:

సున్నం చెరువుతో పాటు.. తమ్మిడికుంట పరిసరాలను అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. చెరువుల్లో పూడిక పూర్తి స్థాయిలో తొలగించడంతో పాటు.. లోతు పెంచడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన హైడ్రా కమిషనర్.. చెరువుల చెంత చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని సూచించారు. చెరువుల చుట్టూ బలమైన ఫెన్సింగ్, చుట్టూ పాత్‌వే, గ్రీనరీ పెంచే పనులను మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. దసరా పండగ రోజుల్లో ఈ రెండు చెరువులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో చెరువుల అభివృద్ధిని సమీక్షించారు. సున్నం చెరువు ఇన్‌లెట్ కాలువతో పాటు.. అక్కడ కల్వర్టు నిర్మించి రహదారి నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని హైడ్రా కమిషనర్ అధికారులను ఆదేశించారు. గాయత్రినగర్, బోరబండ ప్రాంతాల నుంచి చెరువుకు వచ్చే దారులను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. చెరువు అభివృద్ధితో పాటు.. పరిసరాలను కూడా సుందరంగా తీర్చిదిద్దాల్సినవసరం ఉందన్నారు. సున్నం చెరువుకు ఆనుకుని ఉన్న ఆంజనేయ గుడి అభివృద్ధిని కూడా పరిశీలించారు. ఒకప్పటి సున్నం చెరువుకు – నేటికీ ఎంతో మార్పు కనిపించిందని.. స్థానికులు ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్‌ను కలసి అభినందించారు. పూర్తి స్థాయిలో నీరుంటే మరింత నయనమనోహరంగా ఉండేదని పేర్కొన్నారు. ఎన్నో ఆటంకాలను, అవరోధాలను అధిగమించి చెరువును ఇంత సుందరంగా తీర్చిదిద్దిన హైడ్రాకు అభినందనలు తెలిపారు. ఎన్ కన్వెన్షన్‌ను తొలగించి తమ్మిడి కుంటను అభివృద్ధి చేసిన తీరును కూడా పలువురు ఈ సందర్భంగా మెచ్చుకున్నారు. త్వరలో ప్రారంభానికి సిద్ధం చేస్తున్న ఈ రెండు చెరువుల చెంత



చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గారు.. సీఎంసీ కమిషనర్ శ్రీమతి సృజన సమీక్షించారు. సీఎంసీ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో సీఎంసీ, హైడ్రా అధికారులు కూడా పాల్గొన్నారు.

అనారోగ్యంతో కోలుకుంటున్న ఊట్ల చంద్రారెడ్డికి కాంగ్రెస్ నేతల పరామర్శ



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29 (మీడియా టుడే ప్రతినిధి)

ఇటీవల గుండె అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరి విజయవంతంగా హార్ట్ స్టెంట్ శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా ఫూజా చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీంలతో కలిసి కాంగ్రెస్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు మర్యాదపూర్వకంగా కలుసుకుని చంద్రారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.

చెస్‌తో మేధస్సు వికాసం



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 29):

చెస్ ఆట విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు చదువులోనూ రాణించేందుకు దోహదపడుతుందని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల విద్యాధికారి జటప్రోలు శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం మండల ఉప్పునుంతల కేంద్రంలోని పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ ఉప్పునుంతల పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్జీఎఫ్ కార్యదర్శి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ప్రతిరోజూ ఏదో ఒక క్రీడలో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు.క్రీడల్లో గెలుపు కంటే క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, పట్టుదల ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విజయం సాధించినప్పుడు పొంగిపోకుండా, ఓటమి ఎదురైనప్పుడు నిరుత్సాహపడకుండా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. చెస్ వంటి మేధో క్రీడలు విద్యార్థుల ఆలోచనా విధానాన్ని మెరుగుపరచడంతో పాటు నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోండి

కేపీ. వివేకానంద్ పిలుపునేను ఓటు నమోదు చేసుకున్నా.. మరి మీరు?"

గ్రాడ్యుయేట్లకు కేపీ. వివేకానంద్ పిలుపు



మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 29

గ్రాడ్యుయేట్ ఓటుపై కేపీ. వివేకానంద్ చైతన్యంఅర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటు నమోదు చేసుకోవాలికేపీ. వివేకానంద్ సూచనఎమ్మెల్సీ ఓటుకు నమోదు తప్పనిసరికేపీ. వివేకానంద్ స్పష్టీకరణగ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోండి"నేను నమోదు చేసుకున్నాను.. మరి మీరు?" -- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పిలుపునిచ్చారు. చింతల్‌లోని తన కార్యాలయంలో కేపీ. వివేకానంద్ స్వయంగా ఓటు నమోదు దరఖాస్తును నింపి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలనుకునే అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ నవంబర్ 6, 2026లోపు తమ పేరును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాను ప్రతి ఎన్నికకు ముందు కొత్తగా రూపొందిస్తారని తెలిపారు. గతంలో గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకున్న వారు సైతం ప్రస్తుత ఎన్నిక కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.సాధారణ శాసనసభ ఓటరు జాబితాలో పేరు ఉన్నంత మాత్రాన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు లభించదని, ఇందుకోసం ప్రత్యేకంగా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కేపీ. వివేకానంద్ తెలిపారు.అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు తమ ప్రస్తుత ఓటరు వివరాలను నమోదు దరఖాస్తులో పొందుపరచవచ్చని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు కోసం ప్రత్యేకంగా మరో ఓటరు గుర్తింపు సంఖ్య అవసరం లేదని వివరించారు.

ఉపాధి హామీ, సదరమ్ విభాగాల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

జనగామ జిల్లా కలెక్టర్‌కు టీపీఆర్పీ అధ్యక్షుడు జిలుకర రవికుమార్ విజ్ఞప్తి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 29



జనగామ జిల్లాలో ఉపాధి హామీ పథకం, సదరమ్ క్యాంపులు, పింఛన్ల మంజూరులో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ (టీపీఆర్పీ) వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఉపాధి హామీ పథకంలో దీర్ఘకాలంగా ఒకే ప్రాంతంలో పనిచేస్తున్న సిబ్బందిని తక్షణమే బదిలీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పదేళ్లకు పైగా ఒకే చోట సిబ్బందిగ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని పలు విభాగాల సిబ్బందికి బదిలీలు జరుగుతున్నప్పటికీ, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న డీఆర్‌డీఏకు చెందిన మండల, జిల్లా స్థాయి సిబ్బందిలో కొందరు 10 నుంచి 15 ఏళ్లుగా ఒకే ప్రాంతంలో కొనసాగుతున్నారని రవికుమార్ ఆరోపించారు. మండల స్థాయిలో ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేయడం వల్ల పరిపాలనా సమస్యలు, అభివృద్ధి పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న సిబ్బందిపై సమీక్ష నిర్వహించి, అవసరమైన చోట ఇతర మండలాలకు బదిలీ చేయాలని ఆయన కోరారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పరిపాలన సాగేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సదరమ్ సర్టిఫికెట్లు, పింఛన్లపై విచారణ చేయాలి.సదరమ్ క్యాంపుల్లో కొందరు అధికారులు, వైద్యులు కుమ్మక్కై అనర్హులకు సైతం అధిక శాతం వైకల్యం ఉన్నట్లు ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని రవికుమార్ తెలిపారు. ఇలాంటి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.అర్హులైన దివ్యాంగులు, వృద్ధులు, గీత కార్మికులు, ఒంటరి మహిళలకు అందాల్సిన సంక్షేమ ప్రయోజనాలు అనర్హులకు చేరకుండా కఠినమైన పరిశీలన చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామంలో పింఛన్ల లబ్ధిదారుల అర్హతను పరిశీలించి, అనర్హులుగా తేలిన వారి విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్న సామాజిక తనిఖీల తరహాలోనే పింఛన్లు, సదరమ్ ధ్రువీకరణ పత్రాలపై కూడా సామాజిక తనిఖీలు నిర్వహించాలని రవికుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులైన పేదలకు చేరేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం.. కుత్బుల్లాపూర్ అభివృద్ధే లక్ష్యం

ప్రజల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యత.. ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.. ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటా.. -ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 29

అభివృద్ధి బాటలో కుత్బుల్లాపూర్.. ప్రజా సంక్షేమమే ముందడుగుప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతనియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం: కుత్బుల్లాపూర్: ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తున్నామని కె.పి. వివేకానంద్ తెలిపారు.కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసకార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలు అందించడంతో పాటు ప్రజా సమస్యలు, స్థానిక అవసరాలపై వినతిపత్రాలను సమర్పించారు.వారి నుంచి వివరాలను తెలుసుకున్న ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ సంబంధిత అంశాలపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చే వినతులు, సమస్యలను పరిష్కరించేందుకు.అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే తమ ప్రథమ ప్రాధాన్యత అని, నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ప్రజలతో నేరుగా మమేకమై వారి అవసరాలను తెలుసుకోవడం, అందుకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు

కాలుష్యంపై ఎమ్మెల్యే కొరడా!

ప్రజల ఆరోగ్యంతో చెలగాటం వద్దు! -కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు

ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఆదేశం



మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 29

కాలుష్య పరిశ్రమలపై కఠిన చర్యలు! ప్రజారోగ్యమే ప్రథమం.. కాలుష్యంపై ఉక్కుపాదం!కాలుష్య పరిశ్రమలపై కొరడా ఝుళిపించాలి!ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదుబాచుపల్లి: ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలపై తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ శాసనసభా పక్ష విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు.నిజాంపేట్ పరిధిలోని బాచుపల్లి కావ్య ఎవెన్యూ, తన్వి హిల్స్ కాలనీల్లో గత కొంతకాలంగా సమీపంలోని పరిశ్రమల నుంచి వెలువడుతున్న దుర్గంధం, వాయు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో కలిసి ఆయా కాలనీల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. గత ఎనిమిది నెలలుగా పరిశ్రమల నుంచి వెలువడుతున్న వాయు కాలుష్యంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే తనకు అత్యంత ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ప్రజలకు హాని కలిగించే పరిశ్రమల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమన్నారు.కాలుష్యానికికారణమవుతున్న పరిశ్రమలను గుర్తించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వాటిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు.తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారంతన్వి హిల్స్ కాలనీలో నిరుపయోగంగా ఉన్న తాగునీటి వాటర్ ట్యాంకును వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కాలనీ వాసుల తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు, పార్కు స్థలాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉప కమిషనర్ సాబేర్ అలీ, కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజినీర్ రాజేందర్, వాటర్ వర్క్స్ డీజీఎం రజనీకాంత్ రెడ్డి, సహాయ ఇంజినీర్ ప్రవీణ్, కావ్య ఎవెన్యూ కాలనీ అధ్యక్షుడు శ్రీకాంత్, సభ్యులు భరత్, విజయ్, ఆర్కే, సంపత్, కె. ప్రసాద్, శ్రీధర్, తన్వి హిల్స్ కాలనీ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, సభ్యులు కళ్యాణ్, అన్వేష్, సతీష్, అభి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు అభిషేక్ రెడ్డి, సలీం, చంద్రగిరి సతీష్, నాయకులు శ్రీకర్ గుప్తా, మధుసూదన్ రెడ్డి, భిక్షపతి, స్వామి, సాంబశివరెడ్డి, బొబ్బ శ్రీను, ప్రదీప్ తాళ్లూరి, దశరథ, ముత్యాలు, చంద్రయ్య, మహమ్మద్ సలీం, స్టాలిన్ రెడ్డి, సతీష్‌తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఈ ఎన్నికలతో ఆర్టీసీ విలీనం ముడిపడి ఉంది

త్వరలోనే విలీన తేదీ ఖరారు చేస్తాం.. బాణం, నక్షత్రం గుర్తులకు ఓటేయాలి.

సూర్యాపేట, సెప్టెంబర్ 29 (మీడియా టుడే):

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, త్వరలోనే ఆర్టీసీ విలీన తేదీని ఖరారు చేయనున్నట్లు కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ ఎన్నికల ఇంచార్జి బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్,టి డబ్ల్యూ యు రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి అన్నారు. పదేళ్ల తర్వాత ఆర్టీసీలో జరుగుతున్న ఎన్నికలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఈ ఎన్నికలతో ఆర్టీసీ విలీనం ముడిపడి ఉందని పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని వైట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్టీసీ ఎన్నికల్లో టీఎంయూ బలపర్చిన ఎస్ డబ్ల్యూ ఎఫ్, టి డబ్ల్యూ యు ఐక్య కూటమికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించిన సందర్భంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, త్వరలోనే ఇందుకు సంబంధించిన తేదీని ప్రకటిస్తామని వారు తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన సందర్భంగా ఎదురైన సమస్యలు తెలంగాణలో తలెత్తకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి కమిటీని ఏర్పాటు చేశారని చెప్పారు.ఆర్టీసీ ఎన్నికల్లో గెలుపొందే కార్యవర్గంతో చర్చించి ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు.ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కావాలంటే టీఎంయూ బలపర్చిన ఎస్ డబ్ల్యూ ఎఫ్, టి డబ్ల్యూ యు ఐక్య కూటమి అభ్యర్థులను బాణం, నక్షత్రం గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆర్టీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టీఎంయూకు మద్దతు ఇవ్వడం హర్షణీయమని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఆర్టీసీ సంస్థ లాభాల బాట పట్టిందని అన్నారు. ఆర్టీసీ విలీనం, కార్మికుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెలిపారు.ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్ల పాటు ఆర్టీసీపై నిరంకుశ పాలన సాగించిందని, కార్మికులకు కనీసం సమ్మె చేసే హక్కు కూడా లేకుండా చేసిందని విమర్శించారు. గత పదేళ్లలో ఆర్టీసీలో ఎన్నికలు నిర్వహించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు చర్యలు చేపడుతోందన్నారు .సూర్యాపేట ఆర్టీసీకి గౌరవాధ్యక్షుడిగా ఉన్న తాను మొత్తం 320 ఓట్లలో టీఎంయూ ఐక్య కూటమికి 270 ఓట్లు వేయించి



గెలిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఆర్టీసీ కార్మికుడు ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎవరి వల్ల తమకు న్యాయం జరుగుతుందో ఆలోచించి బాణం, నక్షత్రం గుర్తులకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు బాస్కర్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ వీరన్న నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాండు నాయక్, నాగు నాయక్, తొడుసు లింగయ్య, టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నడిగూడెంలో ఘనంగా పోషణ మాసం వేడుకలు

నడిగూడెం సెప్టెంబర్29. మీడియా టుడే:



నడిగూడెం మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 1 నందు పోషణ మాసం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.అనంతరం చిన్నారుల చేత అమ్మమ్మలకు నాయనమ్మలకు తాతయ్యలకు గౌరవముగా పిల్లలు పెద్దల పాదాలను కడిగి,పువ్వులతో పూలాభిషేకం చేసి పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసారు.ఈ సందర్భంగా పెద్దలు తమకు పాదాభివందనం చేసిన చిన్నారులకు ఆశీర్వాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కొండలమ్మ,కవిత, సవిత స్వర్ణ కుమారి, శకుంతల, పెద్దలు చిన్నారులు పాల్గొన్నారు.

గౌడ సంఘ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పైడిపల్లి రవీందర్ గౌడ్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 29

సైదాపూర్ మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికైన పైడిపల్లి రవీందర్ గౌడ్ సామాజిక వర్గ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని, అందరినీ కలుపుకొని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం గౌడ్ సంఘం నూతన అధ్యక్షుడు పైడిపల్లి రవీందర్ గౌడ్ అన్నారు. సంఘం నూతన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో గౌడ్ బంధువుల హక్కుల కోసం, వారి అభివృద్ధి కోసం కమిటీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సంఘం ఉపాధ్యక్షులు అనగోని రాజు గౌడ్, దొనకన రమేష్ గౌడ్ , అనగోని వీరన్న గౌడ్,అనగోని ప్రణవ్ గౌడ్, అనగోని సుదర్శన్ గౌడ్,అనగోని కార్తీక్ గౌడ్, కొండ మల్లయ్య గౌడ్, కొలిపాక తిరుపతి గౌడ్, తదితరులు సంఘం సభ్యులు గా ఎన్నికైనారు.

ఖానాపురం హవేలీ ఎస్ హెచ్ ఓ గా నాగరాజు నియామకం

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)



ఖమ్మం : అర్బన్ పరిధిలోని ఖానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్ కు నూతన ఎస్‌హెచ్‌ఓగా ఇన్‌స్పెక్టర్ మేడిపల్లి నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు పోలీస్ శాఖ అధికారులు బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు.ఇప్పటివరకు ఖానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్. భానుప్రకాశ్‌ను హైదరాబాద్‌లోనిమల్టీజోన్--1 కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.మేడిపల్లి నాగరాజు ప్రస్తుతం భద్రాచలం పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. బదిలీలో భాగంగా ఖానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా నియమించారు. నాగరాజు మరో రెండు రోజుల్లో ఖానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టనున్నారు.

బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినుల రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్‌లో ఘన విజయం

కోదాడ, సెప్టెంబర్ 29 (మీడియా టుడే)-:



హైదరాబాద్‌లో నిర్వహించిన అస్మిత ఖేల్ ఇండియా ఉమెన్స్ వెయిట్ లిఫ్టింగ్ లీగ్-2 రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కోదాడ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు పతకాలను సాధించారు.ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాల నుంచి మొత్తం 13 మంది విద్యార్థినులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వీరిలో రూప 77 కిలోల విభాగంలో యూత్ కేటగిరీలో కాంస్య పతకం,జూనియర్ కేటగిరీలో రజత పతకం సీనియర్ కేటగిరీలో రజత పతకం,సాధించి విశేష ప్రతిభను చాటింది. అదేవిధంగా హర్షిత 86 కిలోల విభాగంలో జూనియర్ కేటగిరీలో కాంస్య పతకం ,సాధించి పాఠశాలకు మరో గర్వకారణమైన విజయాన్ని అందించింది.ఈ విజయాల వెనుక విద్యార్థినులకు నిరంతరం శిక్షణ, మార్గదర్శకత్వం అందించిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి నీరజ కృషి ఎంతో అభినందనీయం. ఆమె పర్యవేక్షణలో విద్యార్థినులు క్రమశిక్షణతో సాధన చేస్తూ రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు.విద్యార్థినుల ఘన విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలాబాయి,పిడి నీరజ ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు. పోటీల్లో పాల్గొన్న మొత్తం విద్యార్థినులను కూడా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.క్రీడల్లోను చదువులోనూ బాలికల విజయపథం కొనసాగాలి.

ఎస్సీ, బీసీ విద్యార్థుల ఉపకార వేతనాల దరఖాస్తులు ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలి

నారాయణపేట, సెప్టెంబర్ 29, మీడియా టుడే ప్రతినిధి



: 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, బీసీ విద్యార్థులకు అందించే ఉపకార వేతనాల కోసం ఐద వ తరగతి నుంచి పద వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన విద్యార్థుల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పూర్తి చేయించాలని జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన హెచ్ ఎం ల సమావేశంలో డీ ఈ ఓ మాట్లాడుతూ...విద్యార్థుల ఉపకార వేతనాల దరఖాస్తు ప్రక్రియలో భాగంగా బయోమెట్రిక్ ఆథెంటికేషన్, ఆధార్ సీడింగ్ తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. అన్ని వివరాలను సక్రమంగా నమోదు చేసి, బయోమెట్రిక్ ఆథెంటికేషన్, ఆధార్ సీడింగ్ పూర్తయిన దరఖాస్తులను సంబంధిత జిల్లా కార్యాలయాలకు పంపించాలని ప్రధానోపాధ్యాయులకు ఆయన సూచించారు.అర్హులైన ఏ విద్యార్థి ఉపకార వేతనానికి దూరం కాకుండా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, దరఖాస్తుల ప్రక్రియను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, హెచ్ ఎం లు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ మదర్ సాబ్

నేలకొండపల్లి సెప్టెంబర్ 29 మీడియా టుడే ప్రతినిధి



నెలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామానికి చెందిన షేక్ లాల్ బి కి మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అనాసాగరం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ మదర్ సాబ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు మేరకు షేక్ లాల్ బి కి దాదాపు 50 వేల రూపాయలు మంజూరైనట్టు ఆయన చెప్పారు. పీఎం రిలీఫ్ అండ్ చెక్కు మంజూరు చేయించినందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి షేక్ మదర్ సాబ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ జోగుపర్తి వెంకన్న. కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుమ్మలపల్లి వెంకటనారాయణ. బొడ్డు నాగేశ్వరరావు. నోముల వెంకటనారాయణ. కోడి రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

అంగన్ మిలన్ సేవా -- కార్యక్రమ నివేదిక

కూకట్పల్లి, సెప్టెంబర్ 29
(మీడియా టుడే ప్రతినిధి)



ఈరోజు ఖైతాలాపూర్ డివిజన్‌లో అంగన్ మిలన్ సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఖైతాలాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీ కందుకూరి తిరుపతి రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ మాధవరం కాంతారావు గారు హాజరై అంగన్‌వాడీ టీచర్ల సేవలను అభినందించారు.ఈ సందర్భంగా సమాజ సేవలో అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ, వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ కోడిచెర్ల వినోద్ కుమార్ గారు, శ్రీ ఐలయ్య గారు, శ్రీమతి రేణుక గారు, శ్రీనివాస్ చారి గారు, రాజేందర్ గౌడ్ గారు, మహేందర్ గారు, మనోజ్ గారు, చక్రి గారు, రాజు గారు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మహమ్మదాపూర్ లో రెండు లేగ దూడకు జన్మనిచ్చిన ఆవు

పిట్టల క్రాంతి కుమార్, మీడియా టుడే, సిద్దిపేట జిల్లా,
హుస్నాబాద్, సెప్టెంబర్ 29:



హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో సోమవారం ఉదయం ఒక ఆవు రెండు లేగ దూడకు జన్మనిచ్చింది. మార్క శ్రీకాంత్,స్థానిక రైతుకు చెందిన ఆవు ఉదయం 7:30 గంటల సమయంలో సురక్షితంగా ప్రసవించింది.కరీంనగర్ డైరీ కి చెందిన అంబులెన్స్ పశు వైద్య సదుపాయకుడు అరుణ్ రెడ్డి సహాయంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రసవం జరిగిందని రైతు తెలిపారు. ప్రస్తుతం తల్లి ఆవు, లేగ దూడలు రెండూ ఆరోగ్యంగా, క్షేమంగా ఉన్నాయి. విషయం తెలుసుకున్న వీ× మహమ్మదాపూర్ అధ్యక్షుడు పిట్టల క్రాంత్ కుమార్,ఆవు, దూడలను ఆరోగ్యంగా ఉన్నాయని రైతును ప్రశంసించాడు . గో సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, పశుపోషణ ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసీ చెక్ అందజేసిన బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29,
(మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్‌లో బాలానగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోను తండ్రి మహమ్మద్ మక్బూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ళీ) ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేశారు.ఈ మేరకు రూ.3 లక్షల విలువైన జవీ=ళీ ఎల్ఓసీ చెక్ మంజూరు కాగా, బండి రమేష్ బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా లభిస్తోందన్నారు. అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో ఎజాజ్, రంగారావు, శివ, రమణ, నరేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనపై

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక సమీక్ష

మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి
సెప్టెంబర్ 29



సిరిసిల్ల: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేపు సిరిసిల్ల పట్టణంలో నిర్వహించనున్న పర్యటన నేపథ్యంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కరీంనగర్ పార్లమెంట్ సమన్వయకర్త కూన శ్రీశైలం గౌడ్ తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు.కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై నాయకులతో సమగ్రంగా చర్చించారు. ప్రజల సమీకరణ, సభా ఏర్పాట్లు, కార్యక్రమాల నిర్వహణతో పాటు పర్యటనకు సంబంధించిన ఇతర ఏర్పాట్లపై ఆయన నాయకులకు పలు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమం విజయవంతంగా జరిగేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కూన శ్రీశైలం గౌడ్ కోరారు.ఈ సమావేశంలో తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగే రాజు, సమన్వయకర్త ప్రవీణ్ టోనీ, ముఖ్య నాయకులు, ఇతర నేతలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయికి ఎంపికైన నడిగూడెం గురుకుల పాఠశాలబాలికలు

నడిగుడెం , సెప్టెంబర్ 29.
మీడియా టుడే;



నియోజకవర్గస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ క్రీడలు మంగళవారం కోదాడలో నిర్వహించారు. అండర్ 14 విభాగం కోకోలో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన నలుగురు బాలికలు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. సిహెచ్. వర్షిని, డి. దుర్గ భవాని, కె. బ్లెస్సి, కె. దీక్ష జిల్లా స్థాయి జట్టుకు ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్ 17 విభాగం కోకోలో ఎం. వాసవి, డి. మేఘన, ఎం. కీర్తన, ఏ. రిషిత జిల్లా స్థాయి జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కోదాడ మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్, క్రీడల నిర్వహకులు, ఫిజికల్ డైరెక్టర్లు అభినందించారు. మెడల్స్ అందజేశారు. రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయికి ఎంపికైన బాలికలను నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు అభినందించారు. క్రీడల్లో రాణించాలని ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. నిరంతర సాధనతో క్రీడల్లో రాణించవచ్చని ప్రిన్సిపాల్ వాణి అన్నారు. జిల్లా స్థాయికి ఎంపిక కావడానికి కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్ సుశీలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.
అనాసాగరంగ్రామంలోవిజయవంతమైనఉచితకంటి వైద్య శిబిరం

74మందిహాజరు18మందికి ఆపరేషన్లు అవసరం

అఖిల హాస్పిటల్ కోఆర్డినేటర్ జి వరప్రసాద్

నేలకొండపల్లి సెప్టెంబర్ 29 మీడియా టుడే ప్రతినిధి



నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామంలో మంగళవారం ఖమ్మం లోని అఖిల కంటి వైద్య ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరానికి దాదాపు 74 మంది రోగులు హాజరైనట్టు అఖిల హాస్పటల్ కోఆర్డినేటర్ జి వరప్రసాద్ చెప్పారు. వీరిలో దాదాపు 18 మందికి ఆపరేషన్ అవసరం ఉందని. వారు ఆపరేషన్ చేయించుకోవడానికి ఖమ్మం లోని అఖిల కంటి హాస్పిటల్ కి రావాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. క్యాంపు ల ద్వారా నిర్వహించిన కంటి పరీక్షలు ఆపరేషన్ అవసరమైన వారికి సగం ధరకే ఆపరేషన్లు చేయను న్నట్లు వరప్రసాద్ చెప్పారు.

మౌలిక వసతులే ప్రథమ ప్రాధాన్యం.. అభివృద్ధిలో రాజీ లేదు

కుత్బుల్లాపూర్ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 29

అభివృద్ధి పనులకు అడ్డంకుల్లేవు.. మౌలిక వసతులే మా తొలి ప్రాధాన్యంకుత్బుల్లాపూర్ అభివృద్ధిలో మరో ముందడుగురూ.90 లక్షలతో సీసీ రోడ్డుకాలనీల అభివృద్ధికి పెద్దపీట.ప్రజల అవసరాలే ప్రథమ ప్రాధాన్యంప్రతి కాలనీకి మెరుగైన వసతులే లక్ష్యంఅభివృద్ధి జోరు.. కాలనీలకు కొత్త రూపు.. రూ.90 లక్షల రోడ్డు పనులకు మంజూరు90 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం.. కుత్బుల్లాపూర్ అభివృద్ధికి నిరంతర కృషి: ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్నిజాంపేట్: ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని విజయ దుర్గా కాలనీలో దాదాపు రూ.90 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. గత 12 ఏళ్లుగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు.శివారు ప్రాంతాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న నూతన కాలనీల్లో ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు.కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈ ప్రవీణ్, విజయ దుర్గా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్యాంసింగ్, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, సభ్యులు ఎస్. రాకేష్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, సుమన్, వైయస్, బి. సందీప్, విశ్వనాథరెడ్డి, వినోద్, శివ నాగరాజు, యుగంధర్, దుర్గాప్రసాద్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అభిషేక్‌రెడ్డి, సలీం, చంద్రగిరి సతీష్, నాయకులు సాంబశివరెడ్డి, శ్రీకర్ గుప్తా, మధుసూదన్‌రెడ్డి, స్వామి, దశరథ, ముత్యాలు, చంద్రయ్య, మహమ్మద్ సలీం, స్టాలిన్‌రెడ్డి, మహిళా నాయకురాలు లతారెడ్డి, కృష్ణ మంజరి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారూ:

ఘనంగా సేవా సంకల్ప అభియాన్

'సాధన' వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం

భాజపా ఓబిసి మోర్చా అధ్యక్షులు పి. రామచంద్రం ఆధ్వర్యంలో -ముఖ్యఅతిథిగా జిల్లా భాజపా అధ్యక్షులు : ఊట్కూర్ అశోక్ గౌడ్

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 29

భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవ ప్రస్థానాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "సేవా సంకల్ప అభియాన్" కార్యక్రమాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో చేపట్టారు. బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పదులది రాంచందర్ ఆధ్వర్యంలో మంగళవారం వలిగొండ మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలోని "సాధన మానసిక వికలాంగుల కేంద్రం (ఆశ్రమం)" లో ఉన్న వ్యక్తులకు ప్రత్యేక ఆనందాన్ని పంచుతూ అన్నదాన (ఆహార వితరణ) కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ కేవలం రాజకీయం మాత్రమే కాకుండా సమాజంలో అట్టడుగున ఉన్న వారికి, ముఖ్యంగా మానసిక వికలాంగులు మరియు ప్రత్యేక శ్రద్ధ అవసరమైన వారికి చేతనైన సాయం అందించి వారి ముఖాల్లో ఆనందాన్ని చూడటమే ప్రధాని మోదీ స్ఫూర్తితో చేపట్టిన ఈ సేవా సంకల్ప అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలసీ సెల్ కన్వీనర్ సర్వే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, వలిగొండ మండల అధ్యక్షులు, బోళ్ల సుదర్శన్, పట్టణ అధ్యక్షులు బలరాం, జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ రావు, ఎస్.టి మోర్చా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా నాయకులు మహేష్ గౌడ్, బెల్లంకొండ కిరణ్,



రాములు, రాజు యాదవ్, శ్రీకాంత్, మంద నర్సింహా ముదిరాజ్, మందుల నాగరాజు, రంజిత్ రెడ్డి, శంకర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో ఎస్ఐఆర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

నిజమైన ఓటర్ల హక్కులను కాపాడాలి: మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29 (మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ (ఖ×=) ప్రక్రియ నత్తనడకన సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజమైన ఓటర్ల ఓటు హక్కు తొలగించేలా అధికారులు వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.మంగళవారం నియోజకవర్గ ఈఆర్వో, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌ను కలిసి ఎస్ఐఆర్‌కు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకెళ్లారు. నోటీసులు అందుకున్న ఓటర్లను వివిధ రకాల గుర్తింపు కార్డుల పేరుతో ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఆధార్, రేషన్ కార్డులను ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకుని అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేసే అవకాశం కల్పించాలని సూచించారు.పేద ప్రజల వద్ద విద్యా ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్టులు వంటి అన్ని రకాల గుర్తింపు పత్రాలు ఉండకపోవచ్చని,వ్ర అందుబాటులో ఉన్న ఆధార్, రేషన్ కార్డులను పరిశీలించి వారి ఓటు హక్కును కాపాడాలని కోరారు. బీఎల్ఓలు నిరంతరం ప్రజల్లో ఉండి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి నిజమైన ఓటర్లకు న్యాయం చేయాలని సూచించారు.ఎస్ఐఆర్‌పై జరిగిన సమావేశం మధ్యలో సీఎంసీ కమిషనర్ వద్ద సమావేశం ఉందంటూ జోనల్ కమిషనర్ వెళ్లిపోవడంపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మిగతా సర్కిల్ ఉప కమిషనర్లు ఎస్ఐఆర్‌కు సంబంధించిన అంశాలపై సమాధానాలు ఇచ్చారు. సర్వేకు సంబంధించిన సమస్యలపై ప్రజలు నేరుగా అధికారులను కలిసి ఫిర్యాదులు చేయవచ్చని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, సతీష్ గౌడ్, శ్రవణ్ కుమార్, బాబూరావు, సబిహా గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు, మాధవరం రంగారావు తదితరులు పాల్గొని తమ డివిజన్లలోని ఎస్ఐఆర్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ నిర్వహణను పర్యవేక్షించిన డిఎంహెచ్ఓ



వరంగల్, సెప్టెంబర్ 29, మీడియా టుడే:

వరంగల్లోని ఉర్సుగుట్టలో ఎంజెపిటిబిసిడబ్లు రెసిడెన్షియల్ స్కూల్లో నిర్వహించిన ఎచ్ పి వి (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి గారు, డిప్యూటీ డి ఎమ్ ఎచ్ ఓ/పి ఓ (సి ఎచ్ ఐ) డా. ప్రకాష్ గారితో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాన్ని యు పి ఎచ్ సి ఎస్ ఆర్ ఆర్ తోట ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 14--15 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు ఎచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రాముఖ్యత, ప్రయోజనాలు మరియు ఎచ్ పి వి ద్వారా వచ్చే గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ వ్యాధి నివారణలో వ్యాక్సిన్ పాత్రపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించి, 51 మంది విద్యార్థుల కు ఎచ్ పి వి వ్యాక్సిన్ వేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి మాట్లాడుతూ, కిశోర బాలికల ఆరోగ్య పరిరక్షణలో ఎచ్ పి వి వ్యాక్సినేషన్ ముఖ్యమైనదని, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు వ్యాక్సినేషన్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అర్హులైన విద్యార్థులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డా. అరుణ్ జోషి, పి ఓ (ఎన్ టి ఇ పి), డా. అనిత, వైద్య అధికారి యు పి ఎచ్ సి ఎస్ ఆర్ ఆర్ తోట, సంబంధిత రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ అంజి రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలే ప్రథమ ప్రాధాన్యం

అభివృద్ధి బాటలో కుత్బుల్లాపూర్ -ప్రజల వద్దకే పరిష్కారం

కుత్బుల్లాపూర్ అభివృద్ధే లక్ష్యం - మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 29

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం.. అభివృద్ధే లక్ష్యంప్రజల సమస్యలపై ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రత్యేక దృష్టిదుందిగల్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల ప్రతినిధులు శంభీపూర్‌లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని శంభీపూర్ రాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల ప్రతినిధులు తదితరులు



పాల్గొన్నారు.

వృద్ధుల రక్షణ, సైబర్ భద్రతపై అవగాహన సదస్సు

నిర్మల్ పట్టణం:(మీడియా టుడే)
సెప్టెంబర్ 29, 2026



వృద్ధుల వారోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని రిటైర్డ్ పెన్షనర్స్ భవనంలో "సైబర్ భద్రత, ఆర్థిక అక్షరాస్యత, వృద్ధులపై దుర్వినియోగం నివారణ" అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులు ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.సమాజంలో పెరిగిపోతున్న సైబర్ మోసాల పట్ల వయోవృద్ధులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఓటీపీ, పిన్ సంఖ్య, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా సమాచారం, ఇతర వ్యక్తిగత వివరాలను ఎవరికీ తెలియజేయకూడదనిఅవగాహన కల్పించారు. అనుమానాస్పద లింక్‌లు క్లిక్ చేయడం, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా ప్రకటనలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. డిజిటల్ సేవలను సురక్షితమైన పద్ధతిలో ఎలా వినియోగించుకోవాలో వివరంగా వివరించారు .వృద్ధులపై జరిగే శారీరక, మానసిక, ఆర్థిక వేధింపులను త్వరితగతిన గుర్తించి నివారించేందుకు తగిన సలహాలు అందించారు. వృద్ధుల భద్రత, స్వేచ్ఛ, సంక్షేమం కాపాడేందుకు ప్రభుత్వ శాఖలు, న్యాయ సేవా సంస్థలు, పోలీస్ వ్యవస్థ, స్వచ్ఛంద సంస్థలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, సైబర్ వింగ్ ఎస్ఐ శ్రావణి, రిటైర్డ్ పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే పోతా రెడ్డి, ఆర్థిక కార్యదర్శి లోలం గంగన్న, యూనిట్ అధ్యక్షులు కే రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ధమ్మ మార్గంలో సత్యనారాయణ గోయింకా బాట

- ఆనందరావు షానే నివాసంలో కార్యక్రమం



భైంసా సెప్టెంబర్ 29 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

అంతర్జాతీయ విపస్సన ఆచార్యులు సత్యనారాయణ గోయింకా గారి 13వ వర్ధంతిని పురస్కరించుకుని భైంసా పట్టణంలో ఘనంగా నివాళులు అర్పించారు. విపస్సన సాధక్ ఆనందరావు శానే నివాసంలో ప్రత్యేక ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాత విపస్సన సాధకులు ఒక గంటపాటు ధ్యాన సాధన చేశారు. అనంతరం సత్యనారాయణ గోయింకా గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గోయింకా గారు విపస్సన ధ్యానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు చేరువ చేయడంలో విశేష కృషి చేశారని సాధకులు స్మరించుకున్నారు.సత్యనారాయణ గోయింకా గారు విపస్సన ధ్యానాన్ని కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా అందరికీ అందుబాటులోకి తీసుకెళ్లేందుకు కృషి చేశారాని ఆనంద్ రావు శానే అన్నారు శ్వాసను పరిశీలించడం, శరీరంలో కలిగే అనుభూతులను సమభావంతో గమనించడం ద్వారా మనస్సును పరిశుద్ధం చేసుకునే విధానాన్ని విపస్సన సాధనగా ప్రజలకు పరిచయం చేశారాని ప్రపంచవ్యాప్తంగా అనేక విపస్సన ధ్యాన కేంద్రాల ఏర్పాటుకు ఆయన కృషిఆత్మ పరిశీలన ధ్యానం ధమ్మ మార్గంలో జీవనం అనే సందేశాన్ని ఆచరణలో పెట్టడమే గోయింకా గారికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత విపస్సన సాధకులు పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు.

రాష్ట్రస్థాయి యువ టూరిజం క్లబ్ పోటీలలో (వైటిసి)

ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన.

నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే)

సెప్టెంబర్ 29, 2026



ఇటీవలి హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి వైటీసీ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అభినందించారు. కళాశాల విభాగంలో ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాల (+జీజ +అతీశ్రీం, నిర్మల్) ద్వితీయ సంవత్సరానికి చెందిన 8 మంది విద్యార్థినులు, నృత్య పోటీల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. అలాగే, పాఠశాల విభాగంలో ఖానాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థినులు ప్రోత్సాహక బహుమతి సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను విద్యార్థులకు, శిక్షకులకు జిల్లా కలెక్టర్ శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాలు అందించారు. అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, జిల్లాకు పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. విద్యార్థులకు త్వరలోనే నగదు బహుమతి అందజేస్తామని తెలిపి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డిఈఓ భోజన్న, డిఐఈఓ పరశురామ్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిపిమో శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి దయానంద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై ఆందోళన తప్పదు

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్‌రెడ్డి



ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు వెంటనే కల్పించాలి

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం

మీడియా టుడే, మల్లాపూర్, సెప్టెంబర్ 29:

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు కల్పించడంలో ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే ఆందోళన చేపడతామని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్‌లో మంగళవారం నిర్వహించిన ఉప్పల్ నియోజకవర్గ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని అన్నారు. ఇండ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు అందేలా సంఘం కృషి చేసిందన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉంటే సమస్యల పరిష్కారానికి పోరాటం మరింత బలపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి.వెంకట్‌రామ్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు టి.మల్లయ్య, పలువురు జిల్లా, నియోజకవర్గ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

టి.ఎస్.సి.పి.ఎస్.ఈ.యు. మండల కమిటీల ఏర్పాటు

జిల్లా అధ్యక్షులు . రేగుల సంజీవ్



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 29

టీ ఎస్ సి పి ఎస్ ఈ యు, రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ పిలుపు మేరకు మండలాల వారీగా కమిటీల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా, మంగళవారం రోజు సిరిసిల్ల మండలంలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో సి.పి.ఎస్ ఉద్యోగులను కలిసి కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందనీ జిల్లా అధ్యక్షులు రెగుల సంజీవ్ ప్రకటనలో తెలిపారు అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు , యూనియన్ కార్యక్రమాలపై చర్చించడం జరిగింది.సి.పి.ఎస్ ఉద్యోగులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి, యూనియన్ బలోపేతానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కత్తి రమేష్ , మహిళా అధ్యక్షురాలు , ప్రత్యూష రెడ్డి, రజిత , అన్వేష్ , ఉమ్మేసాబా, జమీల్ , తదితరులు పాల్గొన్నారు.

సేవా సంకల్ప్ అభియాన్‌లో ఘనంగా సృజనాత్మక పోటీలు

నరేంద్ర మోదీ -- నేటి భారతం' అంశంపై విద్యార్థుల ప్రతిభ



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 29(మీడియా టుడే న్యూస్)

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా నర్సంపేట పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో విద్యార్థులకు డ్రాయింగ్, స్పీచ్ పోటీలను నిర్వహించారు. బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సేవా సంకల్ప్ అభియాన్ వరంగల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల సృజనాత్మకతకు వేదిక 'నరేంద్ర మోదీ -- నేటి భారతం' అనే అంశంపై విద్యార్థులు నిర్వహించిన డ్రాయింగ్, ప్రసంగ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశంలో జరుగుతున్న అభివృద్ధి, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, చంద్రయాన్ విజయాలు, యువతకు లభిస్తున్న అవకాశాలను తమ చిత్రాలు, ప్రసంగాల ద్వారా వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే దేశం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చదువుతో పాటు సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పాశికంటి రమేష్, బీజేపీ నియోజకవర్గ నాయకుడు జూలూరు మనీష్ గౌడ్, పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, సీనియర్ నాయకులు వల్లే పర్వతాలు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొంకిసా విష్ణుష్ గౌడ్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు విజయ్ సింగ్, నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, పోనుగోటి రవీంద్రచారి, చేను నరేష్, అజీమ్ పాషా, రాజు, కొండ్రా తరుణ్ సాయి, సంగెపు తేజా తదితరులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ప్రభుత్వాసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం అందించాలి

నిర్వహణ, పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా: ఖానాపూర్: (మీడియా టుడే)

సెప్టెంబర్ 29, 2026

ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖానాపూర్ ప్రభుత్వాసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన కలెక్టర్.. నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం ఓపీ, ఐపీ, రోగుల నమోదు, సాధారణ వైద్య సేవలు, ప్రసూతి విభాగం, రక్త పరీక్షల విభాగం, మందుల గదిని పరిశీలించారు. ఆయా విభాగాల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు.వివిధ విభాగాల్లో ప్రతిరోజూ అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది అందుబాటుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది విధులకు క్రమం తప్పకుండా హాజరై రోగులకు సకాలంలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వాసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వ వైద్య సేవలపై నమ్మకాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగితో మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వారి సమస్యలను తెలుసుకుని అవసరమైన వైద్యం, మందులు అందించాలని తెలిపారు. అవసరమైన వారికి రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, చికిత్సకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వైద్య సేవలు, ఆసుపత్రి నిర్వహణ, పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఆసుపత్రికి సంబంధించిన సమస్యలు, అదనపు అవసరాలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.తనిఖీలో డీసీహెచ్ఎస్ కాశీనాథ్, తహసీల్దార్ సుజాత, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సోయబ్ హుస్సేన్, వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులు, మహిళా సిబ్బంది భద్రతకు భరోసా ఏది

చర్లపటేల్‌గూడ బీసీ, మైనారిటీ గురుకుల క్యాంపస్‌లో లైంగిక వేధింపుల ఆరోపణలపై బీఆర్ఎస్ నేతల పరిశీలన

ఫిర్యాదులపై అధికారులు స్పందించలేదంటూ సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆగ్రహం



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 29 న్యూస్

చర్లపటేల్‌గూడలోని బీసీ, మైనారిటీ గురుకుల క్యాంపస్‌లో విద్యార్థులు, మహిళా సిబ్బంది భద్రతకు సంబంధించిన ఫిర్యాదులు, డేటా ఎంట్రీ ఆపరేటర్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి క్యాంపస్‌ను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, క్యాంపస్ ప్రిన్సిపల్ శ్రీలతతో వారు మాట్లాడి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, క్యాంపస్‌లోని పరిస్థితులు, ఇటీవల అందిన ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, సిబ్బంది నుంచి సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు అందినప్పటికీ సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తగిన స్థాయిలో స్పందించలేదని సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఫిర్యాదులపై సకాలంలో స్పందించకపోవడం ఆందోళన కలిగించే అంశమని వారు పేర్కొన్నారు.బాలికల భద్రతపై నిర్లక్ష్యానికి తావుండకూడదుగురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని వారు అన్నారు. ముఖ్యంగా బాలికల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు.డేటా ఎంట్రీ ఆపరేటర్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు వాస్తవమా? కాదా? అనే విషయాన్ని తేల్చేందుకు నిష్పక్షపాతంగా, సమగ్రంగా విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత వ్యక్తిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి గైర్హాజరుపై ప్రశ్నలుబీఆర్ఎస్ నాయకుల బృందం క్యాంపస్‌ను సందర్శించనున్న విషయం తెలిసినప్పటికీ ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి క్యాంపస్‌కు హాజరు కాలేదని వారు పేర్కొన్నారు. ఈ అంశంపై కూడా అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మహిళల కోసం నిర్వహిస్తున్న క్యాంపస్‌లో పురుష సిబ్బంది నియామకం, వారి విధులు, పర్యవేక్షణకు సంబంధించిన నిబంధనలు ఏమిటి? అనే అంశాలపై కూడా అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని వారు కోరారు.సీఎం తక్షణమే స్పందించాలివిద్యాశాఖను పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి సంబంధిత అధికారుల నుంచి సమగ్ర నివేదిక తెప్పించుకోవాలని సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కోరారు.గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల్లో భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోజరుగుతున్న

మినీ స్టేడియం ఆడిటోరియం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి

మీడియా టుడే సెప్టెంబర్ 29:

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న మినీ స్టేడియం, ఆడిటోరియం పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం క పరిశీలించారు. పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.మినీ స్టేడియంలోని ఇండోర్ సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్ రెండు బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు టేబుల్ టెన్నిస్, వాలీబాల్, టెన్నిస్ తదితర క్రీడలకు అవసరమైన సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. క్రీడాకారులకు అవసరమైన డ్రెస్సింగ్ రూమ్‌లు, స్టోర్ రూమ్‌లను కూడా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.ఆడిటోరియం పనులను పరిశీలించిన కలెక్టర్ స్టేజి, లైటింగ్, వాల్ ప్యానెలింగ్, ఫ్యాన్లు, సౌండ్ సిస్టమ్‌కు సంబంధించిన వైరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తాత్కాలిక సౌండ్ సిస్టమ్‌కు బదులుగా నాణ్యమైన శాశ్వత సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. దీపావళి నాటికి మినీ స్టేడియం, ఆడిటోరియంను అన్ని హంగులతో సిద్ధం చేసి అప్పగించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం స్థానిక భూ సమస్యలపై వచ్చిన వినతులను కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రసవం వేళ ఊపిరి కష్టమైనా.. తల్లీబిడ్డను కాపాడిన వైద్యులు

పోలియో, వెన్నెముక వంకర, ఊపిరితిత్తుల వ్యాధి, పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న 37 ఏళ్ల గర్భిణికి సురక్షిత ప్రసవం



కోదాడ, సెప్టెంబర్ 29 (మీడియా టుడే)-:

తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యలు, పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న 37 ఏళ్ల గర్భిణికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా ప్రసవం నిర్వహించారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జోష్ణ మాట్లాడారు. చిన్ననాటి నుంచి పోలియోతో పాటు కైఫోస్కోలియోసిస్, రిస్ట్రిక్టివ్ లంగ్ డిసీజ్, టైప్-2 రెస్పిరేటరీ ఫెయిల్యూర్‌తో బాధపడుతున్న ఆమె 34 వారాల 4 రోజుల గర్భంతో తీవ్రమైన శ్వాస సమస్యతో ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ఐసీయూలో ఉంచి దీఖ్యూఆర్ శ్వాస సహాయం అందిస్తూ నిరంతరం పర్యవేక్షించారు.పల్మనాలజీ, కార్డియాలజీ, గైనకాలజీ, అనస్థీషియా, నియోనాటాలజీ నిపుణుల సమన్వయంతో చికిత్స అందించి రీజినల్ అనస్థీషియాతో సిజేరియన్ నిర్వహించారు. 2.2 కిలోల బరువున్న మగ శిశువు సురక్షితంగా జన్మించాడు. ప్రసవం అనంతరం తల్లికి ఐసీయూలో దీఖ్యూఆర్ కొనసాగించి ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత డిశ్చార్జి చేశారు. క్లిష్టమైన హైరిస్క్ గర్భధారణను బహుళ విభాగాల వైద్యుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు రామకృష్ణ, యుగంధర్ బట్టు మేనేజింగ్ డైరెక్టర్ వాసు కిరణ్ రెడ్డి, వెంకటరత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ అడుగుజాడల్లో ప్రజా పోరాటమే లక్ష్యం

పేదల పక్షాన నిలబడి.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తా: బొల్లి శ్రీనివాస్



పిట్టల క్రాంతి కుమార్,మీడియా టుడే, సిద్దిపేట జిల్లా,హుస్నాబాద్ మండలం

సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కాషాయ యోధుడు బండి సంజయ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిశాను.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ గారు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేయడం ఎంతో సంతోషంగా ఉంది.లిబి బండి సంజయ్ అన్న అడుగుజాడల్లో నడుస్తూ.. ప్రజల కోసం పోరాటం చేస్తున్నా. పదవుల కోసం కాదు.. ప్రజల కోసం పనిచేయడమే నా లక్ష్యం. పేదలు, బడుగు బలహీన వర్గాలు, రైతులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ.. వారి గొంతుకగా నిలుస్తా.బిలినాకు సహకరించినసిద్దిపేట జిల్లా బైరి శంకర్ ముదిరాజ్ అన్న గారికి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకటేష్ అన్న గారికి. కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ మరియు కౌన్సిలర్ బోయినపల్లి ప్రవీణ్ అన్న గారికి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి గారికి నా యొక్క ధన్యవాదాలుబండి సంజయ్ అన్న చూపించిన పోరాట మార్గంలో మరింత పట్టుదలతో ముందుకు సాగుతూ, బీజేపీ బలోపేతం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చివరి వరకు పోరాడుతా.బొల్లి శ్రీనివాస్‌సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు

ప్రభుత్వ స్కూల్స్ ఆకస్మికంగా తనిఖీ

ప్రభుత్వ స్కూల్ -విద్యార్థులు ధరించిన యూనిఫామ్ లను తనిఖీ చేసిన మున్సిపాలిటీ కమిషనర్, మెప్మా స్టేట్ కోఆర్డినేటర్స్



ములుగు మున్సిపాలిటీ సెప్టెంబర్29(మీడియా టుడే)

విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్స్ తయారీ బాధ్యతలను డి ఆర్ డి ఏ,ఐకెపి మెప్మా మహిళా సంఘాల (ూఅ+) టెయిలర్లకు అప్పగించిన విషయం తెలిసిందే మున్సిపాలిటీ లోని , ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మెప్మా ఆధ్వర్యంలో ూఅ+ మహిళా సంఘాలు విద్యార్థుల యూనిఫామ్ లను టీచింగ్ చేసి బండారుపల్లిలోని టి ఎస్ రెసిడెన్షియల్ స్కూల్, మోడల్ స్కూల్ విద్యార్థులకు అందజేసిన యూనిఫామ్స్‌ను ధరించి క్లాస్ రూమ్ లో ఉన్న విద్యార్థులను, మున్సిపల్ కమిషనర్ జి సంపత్, మెప్మా స్టేట్ కో-ఆర్డినేటర్స్ పద్మ రేష్మ, ఎ డి ఎం సి వహీదా ఆకస్మికంగా తనిఖీ చేసి .విద్యార్థులు ధరించిన దుస్తుల టీచింగ్ విధానాన్ని యూనిఫామ్ నాణ్యతను పరిశీలించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి. టి,క్యాంటీన్, ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో , ఆర్పీలు, మిరియాల శ్వేత, రత్నం మొగిలి, కాంతాల మాధవి, గాదం రమణి, కుక్కల ప్రవంతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు,

యస్.సి. కార్పొరేషన్ ఈడీగా రాగి ఉపేందర్ రావు బాధ్యతల స్వీకరణ




సూర్యాపేట, సెప్టెంబర్ 29 (మీడియా టుడే):
యస్.సి. కార్పొరేషన్ సూర్యాపేట జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా రాగి ఉపేందర్ రావు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, వారి సూచనల మేరకు విధుల్లో చేరారు.యస్.సి. కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాగి ఉపేందర్ రావు మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో యస్.సి. కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ఎస్సీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు.

రామకోటి రామరాజు కృషి పట్టుదల అమోఘం

గజ్వేల్ ఏసీపీ నర్సింలు - శ్రీరామ నామాలు లిఖించి అందించిన ఏసీపీ

గజ్వేల్ సెప్టెంబర్ 29మీడియా టూ డే



రామ నామమే శాశ్వతమని విశ్వసిస్తూ లోకకల్యాణం కోసం 10 కోట్ల శ్రీరామ లిఖిత నామాలను పూర్తి చేసి, త్వరలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి సమర్పించేందుకు శ్రీరామకోటి భక్త సమాజం శ్రీరామ లిఖిత మహాయజ్ఞానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గజ్వేల్ ఏసీపీ నర్సింలుకు శ్రీరామకోటి పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ నర్సింలు స్వయంగా శ్రీరామ నామాలను లిఖించి శ్రీరామ లిఖిత మహాయజ్ఞంలో పాల్గొన్నారు. అనంతరం తాను లిఖించిన శ్రీరామ నామాలను రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ నర్సింలు మాట్లాడుతూ శ్రీరామ నామస్మరణతో శుభాలు కలుగుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిమార్గంలో నడుస్తూ ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. రామకోటి రామరాజు చేపట్టిన శ్రీరామ లిఖిత మహాయజ్ఞం అభినందనీయమన్నారు. ప్రతి వ్యక్తిని ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించేందుకు శ్రీరామ నామలేఖనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న రామకోటి రామరాజు కృషి, పట్టుదల అభినందనీయమని ఏసీపీ నర్సింలు పేర్కొన్నారు.

పాములపర్తిలో ఒకే వేదికపై పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

-చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్న స్నేహితులు



మర్కుక్,సెప్టెంబర్29మీడియా టూ డే
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.పాములపర్తి గ్రామంలో తోటి మిత్రుడు మురికి శ్యామ్ సుందర్ రావు నివాసంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.దాదాపు 46 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో పూర్వ విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ,ఆప్యాయంగా పలకరించుకున్నారు. పాఠశాల రోజులు,ఉపాధ్యాయులతో అనుభవాలు,బాల్యంలో చేసిన అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు.ఇన్నేళ్ల తర్వాత అందరం ఒకే చోట కలిసి కష్టసుఖాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని,ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు ప్రతి ఏటా జరుపుకోవాలని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో యం.శ్యామ్ సుందర్ రావు,అరుణ,వి.విమలమ్మ,కె.వెంకట్ రెడ్డి,ఎం.శ్రీధర్ రావు,ఎస్.బ్రహ్మానంద రెడ్డి,కె.రామలింగా రెడ్డి,యం.ఆంజనేయులు,యం.శ్రీనివాస్,బి.నందా రెడ్డి,బి.ప్రభాకర్ రెడ్డి,పి. నాగభూషణం, యం. రమేష్,యం.బిక్షపతి,బి.శంకరయ్య,శంకర్ సింగ్,వై. కాశీనాథ్, ఎండి. అర్షద్,జి.హనుమయ్య,లక్ష్మీనర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామంతపూర్‌లో వాహనాల దహనంపై పోలీసులను నిలదీత

- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్



మీడియా టుడే, రామంతపూర్, సెప్టెంబర్ 29:
రామంతపూర్‌లో ఇటీవల వాహనాల దహనం ఘటనలపై పోలీసు ఉన్నతాధికారులను బీజేపీ నేత ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ నిలదీశారు. ఒకే ప్రాంతంలో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నా కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నిందితులను తక్షణమే అరెస్టు చేసి రౌడీషీట్ తెరిచి పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజల్లో భయాందోళనలు
గత రెండు రోజులుగా రామంతపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని, అరిచేతిలో ప్రాణాలు పెట్టుకుని జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని బాధితులు డీసీపీకి వివరించారు. మూసీ కాలువ, ఖాళీ భూముల పరిసరాల్లో తరచూ గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేశారు.

నిర్లక్ష్యం చేస్తే ఉద్యమం
ఈ వ్యవహారంలో పోలీసులు జాప్యం లేదా నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ప్రభాకర్ హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, పుర ప్రముఖులు, పౌరులు, హిందుత్వ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్ చెరు పట్టణంలో భారీ స్వాగత తోరణం.. యూటర్న్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుకు సూచనలు



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 29 :
మదీనగూడ నుంచి రుద్రారం మీదుగా సంగారెడ్డి వరకు కొనసాగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ఉదయం పరిశీలించారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులతో కలిసి పటాన్చెరు పట్టణ పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణం ప్రత్యేకత, చారిత్రక ప్రాధాన్యత, అభివృద్ధి ప్రతిష్టను ప్రతిబింబించేలా అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ స్వాగత తోరణాన్ని నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. పట్టణంలోకి ప్రవేశించే వారికి ఆకర్షణీయంగా ఉండేలా స్వాగత తోరణం నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా స్వాగత తోరణం సమీపంలో యూటర్న్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో స్థానిక ప్రజలు, వాహనదారులకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా ఉంటాయని తెలిపారు. బస్టాండ్ ఎదురుగా ప్రయాణికుల రాకపోకలకు, స్థానిక వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.పనుల్లో జాప్యంపై అసంతృప్తిజాతీయ రహదారి విస్తరణ పనులు ఆశించిన వేగంతో కొనసాగకపోవడంపై ఎమ్మెల్యే జిఎంఆర్ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. రహదారి విస్తరణతో పటాన్ చెరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిర్మాణ పనుల సమయంలో ప్రజలకు, వ్యాపారులకు కనీస ఇబ్బందులు కలగకుండా అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ ఈఈ శ్రీనివాస్, డిఈ సందీప్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, కుమార్ గౌడ్, శివారెడ్డి, అశోక్, శంకర్, రాజు, రాజన్ సింగ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణపై అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



సూర్యాపేట, సెప్టెంబర్ 29 (మీడియా టుడే):
బాలల సమస్యల పరిష్కారం, సంరక్షణ విషయంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.బాలల సంరక్షణ, వారి సమస్యల పరిష్కారంపై యూనిసెఫ్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పిల్లలకు సంబంధించిన సమస్యల విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బాలల సంరక్షణతో పాటు డ్రగ్స్, బాల్య వివాహాలు లేని గ్రామాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సదస్సులో చర్చించిన అంశాల ఆధారంగా సంబంధిత శాఖలు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.సదస్సులో బాలల సంరక్షణ, పిల్లలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, వాటి మధ్య ఉన్న వ్యత్యాసాలు, సామాజిక వ్యవస్థలు పిల్లలపై చూపుతున్న ప్రభావం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, వివిధ ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న గణాంకాలు, క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను సమీక్షించారు.యూనిసెఫ్ (హైదరాబాద్) రిసోర్స్ పర్సన్ ఫిలిప్పే మాట్లాడుతూ.. పిల్లల సమస్యల పట్ల వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో స్పందించాల్సిన విధానాన్ని వివరించారు. పిల్లల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడంతో పాటు, క్షేత్రస్థాయిలో పిల్లలు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు, సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఆర్వో ప్రేమ్ రాజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, అనుష, టి. వసంత్, డీడబ్ల్యూఓ కె. నరసింహారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి విశాల్ ధార, ఆర్టీవో పురుషోత్తం రెడ్డి, డీఐఈఓ సులోచన రాణి, డీఏవోఓ వెంకట్ రెడ్డి, పోలీస్, రవాణా, ఫైర్ సేఫ్టీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న భూ రీబి సర్వే ద్వారా

రైతులకు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటాం

రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



భూపాలపల్లి డిస్క్ మీడియా టుడే సెప్టెంబర్ 29:
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న భూ రీ-సర్వే ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం రేగొండ మండలం లింగాల గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రీ-సర్వే పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న అదనపు కలెక్టర్ సర్వే ప్రక్రియను పారదర్శకంగా,ఖచ్చితత్వంతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు. భూ సరిహద్దుల నిర్ధారణలో రైతుల భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామంలో సర్వే సరిహద్దుల నిర్ణయంపై రైతులతో నేరుగా మాట్లాడిన ఆయన, వారి సందేహాలను తెలుసుకుని నివృత్తి చేశారు. రీ-సర్వే ద్వారా తమ భూముల సరిహద్దులు, వివరాల నమోదును రైతులు పరిశీలించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా రీ-సర్వే ప్రక్రియను సమగ్రంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.రైతులందరూ రీ-సర్వే సిబ్బందికి సహకరించి, తమ భూములకు సంబంధించిన సరిహద్దులు, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని స్పష్టం చేశారు. ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, తహసీల్దార్ శ్వేత, సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, రెవెన్యూ, సర్వే సిబ్బంది, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో గురుకుల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు భద్రత కరువు!

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29(మీడియా టుడే):
చర్లపటేల్‌గూడలోని బీసీ, మైనారిటీ గురుకుల క్యాంపస్‌లో విద్యార్థులు, మహిళా సిబ్బంది భద్రతపై వచ్చిన ఫిర్యాదులు కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి క్యాంపస్‌ను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ శ్రీలతతో మాట్లాడి క్యాంపస్‌లోని సమస్యలు, ఇటీవల వచ్చిన ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.డాటా ఎంట్రీ ఆపరేటర్‌పై లైంగిక వేధింపులకు సంబంధించిన ఆరోపణలు వచ్చినట్లు పేర్కొంటూ, ఫిర్యాదులపై సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోపణలపై సమగ్రంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజానిజాలను వెలుగులోకి తేవాలని, ఆరోపణలు రుజువైతే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహిళా విద్యార్థులు, సిబ్బంది ఉండే క్యాంపస్‌లో పురుష సిబ్బంది నియామకంపై కూడా వారు ప్రశ్నలు లేవనెత్తారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావు ఉండకూడదని, గురుకులాల్లో సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఘటనపై ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించి విద్యార్థులకు భరోసా కల్పించాలని



సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

క్రీడా పోటీల విజేతలను సత్కరించిన గీతం

ఇదే స్ఫూర్తిని మున్ముందూ కొనసాగించాలని విద్యార్థులకు గీతం నాయకత్వం సూచన



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 29 :
క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలుగా నిలిచిన విద్యార్థులను మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదులో సత్కరించారు. ఇదే స్ఫూర్తిని మున్ముందూ కొనసాగించి, విశ్వవిద్యాలయానికి మంచి పేరు తేవాలని వారిని ప్రోత్సహించారు. గీతం విశాఖపట్నం ప్రాంగణంలో సెప్టెంబర్ 26-27 తేదీలలో నిర్వహించిన ప్రతిష్టాత్మక డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి మెమోరియల్ అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో గీతం హైదరాబాదులో విద్యార్థులు సత్తా చాటారు. విజేతలందరినీ గీతం నాయకత్వం సత్కరించి, వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. గీతం క్యాంపస్ లైఫ్, క్రీడా విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో గీతం విశాఖపట్నం, హైదరాబాదు, బెంగళూరు ప్రాంగణాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 555 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వాలీబాల్, బాస్కెట్ బాల్, క్రికెట్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, చెస్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, అలాగే శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యం, స్కిట్లు, సంగీతం వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పోటీపడ్డారు. ఆయా పోటీలలో వారు చూపిన ప్రతిభ ఆధారంగా, వివిధ జాతీయ స్థాయి పోటీలలో గీతం తరఫున ప్రాతినిధ్యం వహించడానికి అత్యుత్తమ విద్యార్థులు, జట్లను ఎంపిక చేశారు. అథ్లెటిక్స్ లో గీతం హైదరాబాదు విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. పురుషుల జట్టు 200మీ, 1500మీ పరుగు పందాలు, 4ఇ100మీ రిలే, షాట్ పుట్ లో స్వర్ణ పతకాలతో పాటు, 100మీ స్ప్రింట్, షాట్ పుట్, డిస్కస్ త్రోలలో కాంస్య పతకాలతో సహా మొత్తం ఏడు పతకాలను కైవసం చేసుకుంది. మహిళల జట్టు 100మీ, 200మీ, 1500మీ పరుగు పందాలు, 4ఇ100మీ రిలేలలో స్వర్ణ పతకాలతో పాటు స్ప్రింట్, షాట్ పుట్, డిస్కస్ త్రో ఈవెంట్లలో రజత, కాంస్య పతకాలతో సహా పది పతకాలను గెలుచుకుంది. టీమ్ ఈవెంట్లలో (బృందంగా పాల్గొనే పోటీలలో), గీతం పురుషుల, మహిళల జట్లు టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్, వాలీబాల్, మిక్స్ డ్ డబుల్స్ పికిల్ బాల్ లలో రజత పతకాలను సాధించాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో, గీతం హైదరాబాదు బృందాలు బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కల్చరల్ ఛాంపియన్ షిప్ లో మొదటి బహుమతిని కైవసం చేసుకున్నాయి. వారు తమ అద్భుతమైన ప్రతిభను, పోటీతత్వాన్ని ప్రదర్శిస్తూ, పాశ్చాత్య, శాస్త్రీయ నృత్యాలు, స్కిట్ల పోటీలలో రెండవ స్థానాన్ని కూడా సాధించారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు విజేతలైన విద్యార్థులను, జట్లను పతకాలు, ట్రోఫీలు, ప్రశంసా పత్రాలతో సత్కరించి, వారి విజయాలకు అభినందించారు. రాబోయే పోటీలలో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించి, అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలంటూ వారిని ప్రోత్సహించారు.

ఆలేరులో ప్రపంచ గుండె భద్రత వారోత్సవం

- గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించిన ఉత్తమ వైద్యశ్రీ చింతకింది మురహరి

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు29/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రపంచ గుండె భద్రత వారోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ ఈసీ మెంబర్, ఉత్తమ వైద్యశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మురహరి మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో, మారుతున్న ఆహారపు అలవాట్లు, ఒత్తిడి కారణంగా గుండె జబ్బులు ప్రమాదకరంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గుండె భద్రత కోసం ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన వివరించారు. గుండె ఆరోగ్యానికి సూచనలు ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్, వ్యాయామం చేయాలి. సమతుల, పోషకాహారం తీసుకోవాలి. జంక్ ఫుడ్, నూనె, ఉప్పు, చక్కెర పదార్థాలను తగ్గించాలి. ధూమపానం, మద్యపానం, గుట్కా వంటి అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలి. బీపీ, షుగర్ ఉన్నవారు క్రమం తప్పకుండా మందులు వాడుతూ, వైద్యుల పర్యవేక్షణలో ఉండాలి.ఛాతీ నొప్పి, ఎడమ భుజంలో నొప్పి, ఆయాసం, చెమటలు పట్టడం వంటి గుండెపోటు లక్షణాలు కనిపిస్తే ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.మారుతున్న కాలంలో 30 ఏళ్ల వయస్సు దాటిన ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒకసారి గుండె పరీక్షలు చేయించుకోవడం ఉత్తమమని ఆయన తెలిపారు.



పర్యావరణాన్ని కాపాడుదాం

-నిమజ్జన స్థలాలను పరిశుభ్రం చేద్దాం

సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్



ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు 29/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య మిషన్ 'స్వచ్ఛతా హి సేవా 2026' భాగంగా గత రెండు రోజులుగా జరిగిన వినాయక నిమజ్జనాల ఊరేగింపు సందర్భంగా చౌరస్తాలలో, ప్రధాన రహదారి, వీధి రోడ్లపైన , బాణాసంచా చెత్త,పువ్వులు, రంగు కాగితాలు తదితర పేరుకుపోయిన చెత్తను గ్రామ సిబ్బందితో శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరిసరాలను,రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వినాయకుడికి వీడ్కోలు పలికాక ప్లాస్టిక్, చెత్త తదితర వ్యర్థాలను తొలగించడం మనందరి బాధ్యత అని చెత్తను మన పరిసరాల్లో పడవేయకుండా సమీప చెత్త డబ్బాలలో మాత్రమే వేయాలని గ్రామప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు,ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఖుర్షీద్ పాషాకు సన్మానం



ఆలేరుఆర్సీ, సెప్టెంబరు29/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఖుర్షీద్ పాషాను మంగళవారం ఆలేరులో మాజీ ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. గత 20 సంవత్సరాలుగా పాత్రికేయ రంగానికి ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సన్మానించిన వారిలో ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య, కొల్లూరు ఉప సర్పంచ్ గాజుల దశరథ, శర్భనాపురం మాజీ సర్పంచ్ సీత శ్రీహరి, గడ్డమీది నరేష్, ఆలేరు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కోరుటూరి ఉపేందర్, గుండు మహేందర్,కూళ్ల సిద్ధులు, తదితరులున్నారు.

పలు సమస్యల పరిష్కారానికి కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

- రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్య సమస్యలపై వినతి

- సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ



మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 29:

ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, కాలనీల అభివృద్ధి, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని అర్హమైన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

మల్లాపూర్‌లో రూ.1.35 కోట్లతో సీసీ రోడ్లకు శంకుస్థాపన - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మీడియా టుడే, మల్లాపూర్, సెప్టెంబర్ 29:

మల్లాపూర్ డివిజన్‌లో పలు కాలనీల్లో రూ.1.35 కోట్ల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎస్వీ నగర్, న్యూ భవానీ నగర్, భవానీ నగర్ కాలనీల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ పనులతో ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

గిన్నిస్ రికార్డ్స్‌లో పాల్గొన్న చంద్రముఖి దీప్తికి ఎమ్మెల్యే అభినందనలు

మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 29:

ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన బండెల చంద్రముఖి దీప్తి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ కార్యక్రమంలో పాల్గొని సర్టిఫికెట్ ఆఫ్ పార్టిసిపేషన్ అందుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆమెను అభినందించారు. ఆగస్టు 2న విశాఖపట్నంలోని సిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో మహిళా మనోవికాస్ క్రాఫ్ట్స్ అండ్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'లాంగెస్ట్ చైన్ ఆఫ్ క్రోషే నేషనల్ ఫ్లాగ్స్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.మహిళలు తమ సృజనాత్మకతను వెలికితీసి ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమ నిర్వాహకురాలు మాధవి సూరిభట్లను కూడా ఆయన అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండాల బస్టాండ్ వెంటనే ప్రారంభించాలని యాదగిరిగుట్ట డిపో ముందు సిపిఎం నిరసన



ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు 29/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట బస్ డిపో ముందు నిరసన తెలిపారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 30యేండ్ల క్రింద నిర్మించిన బస్టాండ్ ప్రారంభానికి నోచుకోకుండా శిథిలావస్థకు చేరడమే కాకుండా ప్రజలు, ప్రయాణికులు బస్సులు కోసం రోడ్లపై నిలబడి ఎదురుచూస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ ప్రారంభించడంలో వరుసగా పాలకవర్గాలు విఫలమయ్యాయని విమర్శించారు.వెంటనే రాష్ట్ర రోడ్లు,రవాణా శాఖ మంత్రి వెంటనే స్పందించి ప్రయాణికులకు కావలసిన త్రాగునీరు,మూత్రశాలలు,మరుగుదొడ్లు,కరెంటు,ఫ్యాన్లు,కుర్చీలు మొదలైన సదుపాయాలు కల్పించేందుకు తగినన్ని నిధులు విడుదల చేసి 30రోజుల్లో బస్ స్టేషన్ నుండి బస్సుల రాకపోకలు ప్రారంభమయ్యేలా టియస్ ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం డిపో మేనేజర్ కె.సురేష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ లకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ షేక్ ఉస్మాన్ షరీఫ్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు, మండల కమిటీ సభ్యులు బత్తిని బిక్షం, యండి.ఖలీల్, యం. బాలయ్య,సాలమ్మ,పూర్ణచందర్ పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రజా ప్రభుత్వంలో మాట్లాడకుండా అణచివేయడం

ఎమ్మెల్యే మందుల సామేలుకి తగదు

మాజీ సర్పంచుల సంఘం వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య



కొండ సోమల్లు, టిఆర్ఎస్ బీసీ విభాగం మండల అధ్యక్షులు పానుగుల విష్ణుమూర్తి, ఆత్మకూరు(ఎం)మండల నాయకులు దోనాల వీరారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు నేర్లకంటి శ్రీనివాస్, మోత్కూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ పొన్నెబోయిన మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు29/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం మంగళవారం రోజు మోత్కూర్ రైతు సేవ సహకార సంఘం 59 వ సర్వసభ్య సమావేశంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడనీయకుండా అణచివేయడం తగదు. రైతులతో మాట్లాడినీయకుండా ఎమ్మెల్యే మాట్లాడి సమావేశాన్ని ముగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. దత్తపుగూడెంలో పెట్రోల్ బంకును సీజ్ చేయాలని ఎమ్మెల్యే చెప్పడం కాదు బంక్ లో ఉన్న డీజిల్ పెట్రోల్ ఎక్కడికి పోయింది డీజిల్ పెట్రోలు అమ్మితే వచ్చిన పైసలు ఎక్కడ జమ అయ్యి ఉన్నాయి అని అడుగుతుండగా మాట్లాడడానికి మైక్ ఇవ్వక పోవడం మోత్కూరు రైతు సేవ సహకార బ్యాంకులో అవినీతి జరిగినట్టు ఒప్పుకున్నట్టేనా.... పెట్రోల్ బంకుల అవినీతి జరిగింది అంటున్న ఎమ్మెల్యే పెట్రోల్ బంకులు అవినీతి జరిగిందా. మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సహకార సంఘంలోనే అవినీతి జరిగిందా దమ్ముంటే దీనిపై చర్చకు రండి.గత ప్రభుత్వంలో పార్టీలకతీతంగా పారదర్శకంగా అందరికీ లోన్లిస్తే మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు లోన్ ఇచ్చిన మాట వాస్తవం కాదా దీనిపై కూడా చైర్మన్ చర్చకు సిద్ధమెనా.. దత్తప్పగూడెం బంకులో నిల్వ ఉన్న డీజిల్ పెట్రోల్ ను అక్రమంగా అమ్ముకున్నది ఎవరు. సక్రమంగానే అమ్మితే అట్టి డబ్బులు బ్యాంకులో ఎందుకు జమ చేయడం లేదు. దీనిపై పాలకవర్గం సమాధానం చెప్పాలి. సహకార సంఘంలో జరిగే అవినీతిలో ఎమ్మెల్యేకి వాటా ఉంది గనుకనే ప్రశ్నించే గొంతుకులను అడ్డుకుంటున్నది వాస్తవం కాదా అని నాగయ్య ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు

దేగాం పాఠశాలలో సీసీ కెమెరాలు ధ్వంసం

- సోలార్ పలకలు కెమెరాలను రాళ్లతో పగలగొట్టిన గుర్తుతెలియని వ్యక్తులు.



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మీడియా టుడే, మల్లాపూర్, సెప్టెంబర్ 29: మల్లాపూర్ డివిజన్‌లో పలు కాలనీల్లో రూ.1.35 కోట్ల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎస్వీ నగర్, న్యూ భవానీ నగర్, భవానీ నగర్ కాలనీల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ పనులతో ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ఖైంసా సెప్టెంబర్ 29 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

ఖైంసా మండలం దేగాం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, సోలార్ పలకలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. సర్పంచ్, వీడీసీ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థుల భద్రత, పాఠశాల పరిరక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.అయితే గుర్తుతెలియని వ్యక్తులు బండరాళ్లతో సీసీ కెమెరాలు, సోలార్ పలకలను కొట్టి పాడుచేసినట్లు గ్రామస్థులు తెలిపారు. పాఠశాల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన సౌకర్యాలను ధ్వంసం చేయడం బాధాకరమని పలువురు గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రెండోసారి ధ్వంసం

పాఠశాలలోని సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం ఇది రెండోసారి అని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామంలోని పాఠశాలను మరింత అభివృద్ధి చేయాల్సిన సమయంలో ఉన్న సౌకర్యాలను నాశనం చేయడం సరికాదని, పాఠశాల ఆస్తుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వారు సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఖి6:25 జూఎ, 29/9/2026ర ం91 99893 94938: మల్లాపూర్‌లో రూ.1.35 కోట్లతో సీసీ రోడ్లకు శంకుస్థాపన

పటాన్ చెరులో ఘనంగా ప్రారంభమైన ఎస్‌జిఎఫ్ మండల స్థాయి పోటీలు

లాంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్ -క్రీడలు, క్రీడాకారులకు సంపూర్ణ సహకారం



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 29 :

విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా సహకారం అందిస్తే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు లభిస్తాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పటాన్చెరువు మండల స్థాయి క్రీడోత్సవాలను.. ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విద్యార్థులకు క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా నిరంతరం ఉచిత శిక్షణ, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీలకు సైతం అతిథ్యం అందించబోతున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న క్రీడోత్సవాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, కుమార్ గౌడ్, శివారెడ్డి, వెంకటేష్, అశోక్, శంకర్, రాజు, రాజన్ సింగ్, వివిధ పాఠశాల క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



సభ్యులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 29 (మీడియా టుడే):

రోజురోజుకు సాగు విస్తీర్ణం తగ్గిపోవడం ఆందోళనకరమని, రైతు లేకుంటే మనిషి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు.తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం 55వ సర్వసభ్య సమావేశం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సంఘం పనితీరు, ఆర్థిక పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. బ్యాంకు సాధించిన లాభాలపై పాలకవర్గాన్ని అభినందించారు. అనంతరం పలువురు రైతులకు వ్యవసాయ పనిముట్లు, చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుర్కయంజాల్ సహకార బ్యాంకు తొలినుంచి మంచి పనితీరు కనబరుస్తోందన్నారు. బ్యాంకు సాధించిన లాభాలను రైతుల సంక్షేమానికే వినియోగించాలని సూచించారు. రైతులకు అవసరమైన మౌలిక వసతుల కోసం గోడౌన్లు, కోల్డ్‌స్టోరేజీలు ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన భూములను సమకూర్చే బాధ్యత తనదేనని తెలిపారు. నాణ్యమైన నూనె ఉత్పత్తికి నూనెగింజల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని సూచించారు.కోహెడలో దేశంలోనే అతిపెద్ద సమీకృత మార్కెట్ ఏర్పాటు కానుందని, అది పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం పాలకవర్గ

టిడబ్ల్యూజేఎఫ్ నారాయణఖేడ్ అధ్యక్షుడిగా పుట్టి సంజీవ్ కుమార్

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిరదర్ ప్రతాప్.. జనరల్ సెక్రటరీగా కైసర్



నారాయణఖేడ్: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజే ఎఫ్) నారాయణఖేడ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో నూతన కార్య వర్గాన్ని ప్రకటించారు .ఫెడరేషన్ నారాయ ణఖేడ్ అధ్యక్షుడిగా పుట్టి సంజీవ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిరదర్ ప్రతాప్, జనరల్ సెక్రటరీగా కైసర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఉపాధ్యక్షులుగా పండ్లిక్, దత్తు గౌడ్, రవి వర్మ, సిద్రం, శరణప్ప, మారుతి, ఆంజనేయులు, సంతోష్, సుదర్శన్, ఉదయ పాటిల్, సంగారెడ్డి ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా సతీష్, నాగిశెట్టి, డానియల్, మోహన్, ఫయాజ్, ప్రవీణ్ కుమార్, అంజద్ అలీ, జలీల్ రుస్తుం, సంగ్రామ్, విశ్వనాథ్, సంతోష్ రెడ్డి, శంకర్, సయాబాజ్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా ఇబ్రహీం ఖాన్, పీఆర్వోగా కాశీనాథ్, కార్యవర్గ సభ్యులుగా సంతోష్ కుమార్, యశోదర్, సోహెల్, మజార్, ఆనంద్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ చోటుమియా కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు

ప్రతి వైన్‌షాప్ వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలి - జిల్లా ఎస్పీ నరసింహ.



సూర్యాపేట, సెప్టెంబర్ 29 (మీడియా టుడే): బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని, అది అసాంఘిక చర్యగా పరిగణించబడుతుందని జిల్లా ఎస్పీ నరసింహ హెచ్చరించారు. రోడ్ల పక్కన, కల్వర్టుల వద్ద, పాఠశాలలు, ఆట స్థలాలు, మైదానాలు, పార్కులు, ప్రజలు సంచరించే ప్రాంతాల్లో మద్యం సేవించడం వల్ల ప్రజలకు అసౌకర్యం కలగడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందన్నారు.ముఖ్యంగా మద్యం సేవించి బహిరంగ ప్రదేశాల్లో గొడవలకు పాల్పడటం, అసభ్యకరంగా ప్రవర్తించడం, ఇతరులను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. వైన్‌షాపుల వద్ద బహిరంగంగా మద్యం సేవించకుండా చూడాల్సిన బాధ్యత వైన్‌షాప్ యజమానులపై ఉందన్నారు. ప్రతి వైన్‌షాప్ ముందు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం అనే హెచ్చరిక బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.పొలాల గట్లు, కల్వర్టులు, వ్యవసాయ భూములు, రహదారుల పక్కన మద్యం సేవించి ఖాళీ మద్యం సీసాలను వ్యవసాయ భూముల్లో పడేయడం వల్ల రైతులు, వ్యవసాయ కూలీలు తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాల్లో గుంపులుగా చేరి ఇతరులకు ఇబ్బంది కలిగించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై పోలీసు శాఖ నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ నరసింహ ఐపీఎస్ హెచ్చరించారు.

పర్యావరణహిత గణేష్ ఉత్సవాలకు నగదు బహుమతి

-- కేఎల్ఆర్, హెచ్‌సీఎల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అభినందనలు



మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 29:
కేఎల్ఆర్, హెచ్‌సీఎల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా, పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించినందుకు నగదు బహుమతి లభించింది. మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి, అదే ప్రాంతంలో పంచామృతంతో నిమజ్జనం నిర్వహించిన అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. భక్తి, సంప్రదాయాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ఉప్పల్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, నాచారం సీఐ ధనుంజయ్‌తో పాటు కాలనీ సభ్యులకు అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

కాన్షీరాం 20వ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ

50 వేల మందితో సభను విజయవంతం చేయాలి: ఇబ్రామ్ శేఖర్

బహుజన రాజ్యాధికార సమరభేరి--చలో హైదరాబాద్‌కు పిలుపు



మీడియా టుడే, మేడ్చల్, సెప్టెంబర్ 29:
బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విజయ్ రాజ్ ఆధ్వర్యంలో మాన్యవర్ కాన్షీరాం 20వ వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 9న బడంగ్‌పేట్‌లో నిర్వహించనున్న "బహుజన రాజ్యాధికార సమరభేరి--చలో హైదరాబాద్" కార్యక్రమం పోస్టర్‌ను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ ఆవిష్కరించారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఇబ్రామ్ శేఖర్ మాట్లాడుతూ.. బడంగ్‌పేట్‌లో జరిగే వర్ధంతి సభకు 50 వేల మంది కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రవీందర్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి శీలం అనితారెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ వేముల బాలస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు అప్పారావు, ఎస్.కె. వాలి, గ్యారా గోవర్ధన్, రాజయ్య, దయానంద్, ఆసియా, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు మింద్రాల నర్సింగరావు, శ్రీనివాస్, డాక్టర్ అలీ, బూరి శ్రీరామ్‌తో పాటు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిరాజ్ కమ్యూనిటీపై దాడిని తీవ్రంగా ఖండించిన లగచర్ల సురేష్


కోస్గి మీడియా టుడే సెప్టెంబర్ 29:



కడంపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్తులపై జరిగిన దాడిని నిరసిస్తూ కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ నాయకులు లగచర్ల సురేష్ తో పాటు మడిగే శ్రీనివాస్, జగతి.అశోక్, తిరుపతయ్య, అడ్వకేట్ వెంకటయ్య,కూర వెంకటయ్య, తదితర యువకులు మరియు సంఘం సభ్యులు కోస్గి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.బాధితులకు న్యాయం చేయాలని, దాడికి సంబంధించిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుల తరఫున పోలీసులకు ఫిర్యాదు అందజేశారు.ఈ కార్యక్రమంలో లగచర్ల సురేష్ పాల్గొని బాధితులకు అండగా నిలిచారు. ముదిరాజులపై దాడి జరిగితే మౌనం వహించేది లేదని న్యాయం జరిగే వరకు బాధితుల తరఫున నిలబడతాం అని స్పష్టం చేశారు.

జిల్లా షెడ్యూల్డు కులముల కార్య నిర్వాహక సంచాలకులుగా పి. విజయలక్ష్మి

కొత్తగూడెం, సెప్టెంబర్ 29
వినోద్ మీడియా టుడే



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ కార్య నిర్వాహక సంచాలకులు గా పి. విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు.జిల్లా కలెక్టర్, చైర్మన్, జిల్లా షెడ్యూల్డ కులముల సహకార అభివృద్ధి సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం వారి ఉత్తర్వుల మేరకు పి. విజయ లక్ష్మిని కార్య నిర్వాహక సంచాలకులు గా నియమించారు.ఈ మేరకు పి. విజయలక్ష్మి జిల్లా కలెక్టర్, చైర్మన్ సమక్షంలో విధుల్లో చేరి, ఇంతకుముందు కార్య నిర్వాహక సంచాలకులుగా విధులు నిర్వహించిన ఆర్. ఉపేందర్ రావు నుంచి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం పి. విజయలక్ష్మి మాట్లాడుతూ, సంస్థ ద్వారా షెడ్యూల్డు కులాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పి. విజయలక్ష్మికి సంస్థ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

హెచ్ఎంటీ నగర్‌లో మూడు మతాలకు స్మశానవాటికలు

ప్రభుత్వ భూమి కేటాయింపుపై కలెక్టర్‌కు ప్రతిపాదన

భూ కేటాయింపు పూర్తికాగానే నిధులు మంజూరు చేస్తాం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 29:



హెచ్ఎంటీ నగర్‌లో హిందూ, ముస్లిం, క్రైస్తవులకు ప్రత్యేక స్మశానవాటికలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. క్రైస్తవుల స్మశానవాటికకు ప్రభుత్వ భూమి కేటాయించాలని పాస్టర్లు ఎమ్మెల్యేను కోరారు.నాచారం మాజీ కార్పొరేటర్ సాయిజెన్ శేఖర్ విజ్ఞప్తి మేరకు కలెక్టర్ మను చౌదరిని కలిసి హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువుకు తూర్పువైపు, లక్ష్మీ స్టార్చ్ కంపెనీ వెనుక ఉన్న ప్రభుత్వ భూమిని స్మశానవాటికల కోసం కేటాయించాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. భూమిని సర్వే చేయాలని తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారని చెప్పారు.భూ కేటాయింపు పూర్తయిన వెంటనే నిధులు మంజూరు చేయించి ఆధునిక స్మశానవాటికలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్‌తో పాటు పాస్టర్లు కే. శాంసన్, విలియం, ఎం. లాజరస్, శ్యామ్, స్టీఫెన్, నెహెమ్యా, హేమంత్, ఎలియాహ్, జోసెఫ్, నాగయ్య పాల్, గొంగళ్ల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కన్నీటికి విలువ కట్టలేం.. ఏడాదిలోపే ఇందిరమ్మ ఇళ్ల తాళాలు అందిస్తాం

పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 29:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదవాడి కష్టం తెలిసిన ఇందిరమ్మ ప్రభుత్వమని, పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలన్న సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.పేదవాడు తన జీవితకాలంలో ఒక్కసారైనా సొంత ఇంటిని చూసుకోవాలన్న ఆకాంక్షను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. క్యూఆర్/కోర్ ప్రాంతంలో ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల భూములను గుర్తించి, వాటిని హౌసింగ్ శాఖకు బదలాయించి పేదల కోసం గ్రౌండ్ ప్లస్ టెన్ అంతస్తుల అపార్ట్‌మెంట్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. నాంపల్లి శాసనసభ నియోజకవర్గంలోని రెడ్ హిల్స్ లో మంగళవారం ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి మంత్రి పొంగులేటి సహచర మంత్రి అజారుద్దీన్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.మహానగరంలో ఒక్కో ఎకరం భూమి విలువ రూ.200 కోట్లు, రూ.250 కోట్లు ఉన్నా.. ఆ భూమి ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడం కంటే పేద కుటుంబానికి ఒక సొంత ఇల్లు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈరోజు పారదర్శకంగా నిర్వహించిన డ్రాలో 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, మిగిలిన వారికి రెండో, మూడో, నాలుగో విడతల్లోనూ ఇళ్లు అందిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలోని మొత్తం 20 నియోజకవర్గాల్లో భూములను గుర్తించామని, సుమారు 16--17 ప్రాంతాల్లో టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.

ఏడాదిలోపే ఇంటి తాళాలు

ప్రస్తుతం నిర్మిస్తున్న ఒక్కో అపార్ట్‌మెంట్ విలువ సుమారు రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉంటుందని మంత్రి తెలిపారు. రెండు, మూడు సంవత్సరాల సమయం తీసుకోకుండా ఒక ఏడాదిలోపే నిర్మాణాలు పూర్తి చేసి, ఇదే వేదిక నుంచి లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందిస్తానని హామీ ఇచ్చారు.గతంలో మాదిరిగా కేవలం సర్టిఫికెట్లు ఇచ్చి వదిలేయకుండా.. అవసరమైతే పిల్లల చదువులు, వివాహాలు వంటి కుటుంబ అవసరాల కోసం రుణం పొందే అవకాశం ఉండేలా ఇళ్లను రూపాయి కమిషన్ లేకుండా, రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా నేరుగా లబ్ధిదారుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

టవర్స్‌లో నివసించే కుటుంబాలకు డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. నిర్మాణ ప్రాంతంలోని డ్రైనేజీని మెయిన్ ట్రంక్ లైన్‌కు అనుసంధానం చేసే బాధ్యతను హౌసింగ్ శాఖ తీసుకుంటుందని తెలిపారు.ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారుల భాగస్వామ్యాన్ని కూడా నిర్ధారిస్తామని చెప్పారు. వారానికి ఒక రోజు లబ్ధిదారులకు నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించే అవకాశం కల్పించి, తమ ఇల్లు నాణ్యతతో నిర్మిస్తున్నారా లేదా అన్నది స్వయంగా పరిశీలించుకునే అవకాశం ఇస్తామని మంత్రి తెలిపారు.

నగరానికి దూరంగా ఇళ్లు కట్టి పేదలను ఇబ్బంది పెట్టం

గత ప్రభుత్వాలు నగరంలో పేదలు నివసించే ప్రాంతాలకు 30--40 కిలోమీటర్ల దూరంలో ఇళ్లు నిర్మించడం వల్ల జీవనోపాధి కోసం వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి విమర్శించారు. పేదల జీవనోపాధి, పిల్లల చదువులు, కుటుంబ



అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇళ్ల నిర్మాణ ప్రాంతాలను ఎంపిక చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇల్లు. ప్రతి తండాలో, ప్రతి గూడెంలో, ప్రతి డివిజన్‌లో, ప్రతి వార్డులో పేదలకు ఇళ్లు నిర్మించి చూపిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు.గత ప్రభుత్వం పదేళ్లలో చేసిన ఇళ్ల నిర్మాణం కంటే ప్రజా ప్రభుత్వం తొలి విడతలోనే రెట్టింపు ఇళ్లు నిర్మించి చూపిస్తుందని మంత్రి అన్నారు. పేదల సొంతింటి కలను ఎన్నికల హామీగా కాకుండా, ప్రభుత్వ బాధ్యతగా భావించి అమలు చేస్తున్నామని తెలిపారు.ఇప్పటికే ఎంపికైన 480 మంది లబ్ధిదారులకు మంత్రి అభినందనలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో రెండో, మూడో, నాలుగో విడతలను ప్రారంభించి, ఎన్నికలలోపు నాలుగు విడతల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు తాళాలు అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో భాగంగా మంత్రి పొంగులేటి లక్కీడ్రాలో విజేతలైన లబ్ధిదారులకు ఇళ్ల నెంబర్ల కేటాయిస్తూ వారి పేర్లను ప్రకటించారు. మంత్రి చేతుల మీదుగా మాదేసు లత అనే మహిళకు డ్రాలో ఇందిరమ్మ ఎ టవర్ లోని 801 ఇంటిని కేటాయిస్తూ ప్రకటన చేశారు.ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ఎండీ వీపీ గౌతమ్, కలెక్టర్ ప్రియాంక అలా తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

ప్రజా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: బాపు మలిశెట్టి

నారాయణఖేడ్: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నారాయణఖేడ్ నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని తెలంగాణ రక్షణ సేన నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాపు మలిశెట్టి మంగళవారం ఘనంగా సన్మానించారు. నూతన కార్యవర్గ సభ్యులకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా పుట్టి సంజీవ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిరదర్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా కైసర్, కోశాధికారిగా ఇబ్రహీం ఖాన్, ఉపాధ్యక్షులుగా సిద్ధిరాం, నాగిశెట్టి శరణప్ప, ఆంజనేయులు తదితర కార్యవర్గ సభ్యులను సన్మానించారు.అనంతరం బాపు మలిశెట్టి మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన టీడబ్ల్యూజేఎఫ్ కార్యవర్గం ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు జర్నలిస్టుల సమస్యలపై స్పందిస్తూ, వారి సంక్షేమం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో



టీఆర్ఎస్ నాయకులు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

- మర్నేని ఫణింద్ర ఆధ్వర్యంలో బీజేపీ నిరసన

వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి

- సీఎంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్

మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 29



: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మర్నేని ఫణింద్ర ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, బీజేవైఎం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "శివుడు పేదల దేవుడు, రాముడు ధనికుల దేవుడు" అంటూ సీఎం చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని విభజించేలా ఉన్నాయని ఆరోపించారు. శ్రీరాముడు, పరమశివుడు హిందువులందరూ ఆరాధించే దైవాలని, వారిని పేద--ధనిక వర్గాలుగా విభజించడం సరికాదన్నారు. సీఎం వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని, క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు నామ శ్రవణ్, ఆడెపు రమేష్, విద్యాసాగర్, అభిషేక్, గడ్డం సాయికిరణ్, ఆకుల రిషికేష్, అభిరాం రెడ్డి, సాయి, వెంకట్ ముదిరాజ్, మనోహర్, రాహుల్, రాజు, చింటూ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్, షూస్ ల పంపిణీ సర్పంచ్ ఉడిగే అరుణ్ కుమార్

భూపాలపల్లి /గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 29



గొల్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఏకరూప దుస్తులు, షూస్, సాక్సులు, బెల్టులను మంగళవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లబోయిన విజయభాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి గొల్లపల్లి గ్రామ సర్పంచ్ ఉడిగె అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినీ, విద్యార్థులకు యూనిఫామ్, షూస్, సాక్సులు, బెల్టులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. త్వరలోనే తన సొంత ఖర్చుతో విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌతమి, ఉపాధ్యాయులు శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో 30న జరిగే దళిత క్రైస్తవ

గర్జనవిజయవంతం చేయండి!

మీసాల నాగరాజు మాదిగఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ...

సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేద్దాం

దేవని రమేష్ మాదిగఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల్‌ఇంచార్జి



చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 29
ఈనెల 30 న వనపర్తి లోజరిగే దళిత క్రైస్తవ గర్జన నువిజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి మీసాల నాగరాజు మాదిగపిలుపునిచ్చారు . చిన్నంబావి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు కేతపాగ గోపాల్ మరియు కేతప్పాగ శివకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథి పాల్గొనిమాట్లాడారు.ఉమ్మడిమహబూబ్నగర్ జిల్లా దళిత క్రైస్తవ గర్జన ఈ నెల 30న వనపర్తి పట్టణంలో జరగనుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక ఉద్యమకారుడు, ఆరోగ్యశ్రీ ప్రాణ దాత, వికలాంగుల ఆత్మ బంధువు, పద్మ శ్రీ మందకృష్ణ మాదిగపాల్గొననున్నారు. చిన్నంబావి మండలం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. చిన్నంబావిమండల ఎమ్మార్పీఎస్ఇంచార్జి దేవని రమేష్ మాదిగమాట్లాడుతూ.. ఇటీవల కాలంలో దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని , 1950 రాష్ట్రపతిఉత్తర్వులు రద్దుచేయాలని , దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను కొనసాగించాలని లేని యెడల పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు ..ఈ కార్యక్రమంలో కత్తి కురుమూర్తికొల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు . కేతపాగ గోపాల్ ఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల అధ్యక్షులు కేతపాగ శివకృష్ణమండల ప్రధాన కార్యదర్శి తగరంకురు మయ్యమాజీ ఉప సర్పంచ్ మునిస్వామిమాజీ ఉప సర్పంచ్ ఎమ్మెస్పి మండల అధ్యక్షులు. తగరం బాలకిష్టి (వకీల్)మొలకలపల్లి స్వాములు మండల కోశాధికారి.పానుగంటి బాలవెంకట్.మండల కార్యదర్శి వంగూరు కోటేష్‌మండల కార్యదర్శికాకనూరి చిరంజీవి.నరేష్ దేవరపోగుపానుగశేటి వెంకటేష్ శ్రీనివాస్.కాశించిరంజీవి ..తదితరులు పాల్గొన్నారు..



"నకిలీ విత్తనాలు, ఫర్టిలైజర్, క్రిమి సంహారక మందులు అమ్మితే కఠిన చర్యలు"

మండల వ్యవసాయ అధికారి, డాకేశ్వర్ గౌడ్



చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 29

చిన్నంబావి మండల కేంద్రంలోని వెలగొండ గ్రామంలో సీడు, ఫర్టిలైజర్ పెస్టిసైడ్ దుకాణా లను తనిఖీ చేయడం జరిగింది మరియు అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. అందులో భాగంగా ప్రతి డీలర్ కి , సీడ్ యాక్ట్ 1966, ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్, ఇన్సెక్టిసైడ్ యాక్ట్ 1968 ప్రకారంగా సూచనలు చేయడం జరిగింది .దుకాణంలోని స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు, ఇన్వాయిసులు సరిగాచూసుకోవాలన్ని ఆయన అన్నారు. ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ ధరకు విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు రైతులకు విక్రయించరాదు. కాలం చెల్లిన పురుగు మందులు, నిషేధించిన పురుగుమందులు ఎట్టి పరిస్థితుల్లో అమ్మ రాదు. స్టాక్ బోర్డ్ మరియు ధరల పట్టిక తప్పనిసరిగా కొనుగోలుదారులకు కనబడే విధంగా ఉంచవలెను. రైతులకు వారికి అమ్మిన విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందులకు సంబంధించిన బిల్లులుతప్పనిసరి గాఇవ్వాలి.యూరియా మరియు డి ఏ పి.మరియు ఇతర ఫెర్టిలైజర్లకు సంబంధించి ఎలాంటి లింక్ ప్రొడక్ట్స్ యువకుడదని అన్నారు. పై విధంగా పెస్టిసైడ్ డీలర్లకు సూచనలు ఇవ్వడం జరిగింది. పై సూచనలు పాటించకపోతే సీడ్ యాక్ట్ 1966, ఫర్టిలైజర్ ఆర్డర్, ఇన్సక్టిసైడ్ యాక్ట్ 1968 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడును హెచ్చరించారు.

శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్

సెప్టెంబర్ 29:



శిల్పారామం మాదాపూర్ లో ఇండస్ట్రియల్ ఎక్స్టెన్షన్ కట్టెజ్ ఇండెక్స్- సి నిర్వహిస్తున్న గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2026 సందర్శకులను ఎంతగానో ఆకర్షిస్తుంది. సత్యభామ ఆర్ట్స్ అకాడమీ స్పందన రాణి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, గంధము పూయరుగా, మూషిక వాహన, అన్నమాచార్య కీర్తన, భక్త రామాను కీర్తన, నారాయణ తీర్థుల తరంగం, శ్రీనివాస కళ్యాణం అంశాలను కళాకారులూ సిరి వర్షిణి, యశస్వి, సహస్ర, మహతి, రిషిక, భవిత, లాశ్రీత, ఆశ్రిత, కవిత, సంధ్య, జ్వాలాముఖి మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

115 మంది లబ్ధిదారులకు రూ.48.56 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ



కోదాడ, సెప్టెంబర్ 29 (మీడియా టుడే)-:

కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోదాడ నియోజకవర్గంలోని మోతె, మునగాల, నడిగూడెం మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి పద్మావతి రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మూడు మండలాలకు చెందిన 115 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.48,56,650 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అందజేశారు.మండలాల వారీగా వివరాలు: - మోతె మండలం: 41 చెక్కులు -- రూ.17,06,550- మునగాల మండలం: 34 చెక్కులు -- రూ.14,20,500- నడిగూడెం మండలం: 40 చెక్కులు -- రూ.17,29,600 మొత్తంగా 115 చెక్కులు -- రూ.48,56,650 ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ దేవాలయానికి బోరు మంజూరు చేయాలని వినతి

మంత్రి బండి సంజయ్‌ను కలిసిన మహమ్మదాపూర్ గౌడ సంఘ నాయకులు


సానుకూలంగా స్పందించి బోరు వేయిస్తానని హామీ

పిట్టల క్రాంతి కుమార్, మీడియా టుడే, సిద్దిపేట జిల్లా.

హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామానికి చెందిన గౌడ సంఘ నాయకులు కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసి నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవాలయానికి బోరు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఎల్లమ్మ దేవాలయానికి భక్తులు, ఆలయానికి వచ్చే ప్రజల అవసరాల కోసం నీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని నాయకులు మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించి దేవాలయానికి బోరు వేయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు గౌడ సంఘ నాయకులు ణ. తిరుపతి , శ్రీకాంత్, కొమురయ్య, రాజయ్య, తిరుపతి,తెలిపారు. దీంతో దేవాలయ నిర్మాణంతో పాటు భక్తులకు అవసరమైన మౌలిక వసతులు మెరుగుపడనున్నాయని వారు పేర్కొన్నారు.

ప్రతి ఇంటికీ నల్లా నీరే లక్ష్యం

మిషన్ భగీరథ ఏఈ ప్రభావతి



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, చెన్నారావుపేట, సెప్టెంబర్ 29

ప్రతి ఇంటికీ నల్లా ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించడమే మిషన్ భగీరథ లక్ష్యమని ఏఈ ప్రభావతి అన్నారు. మంగళవారం పాత మగ్దూంపురం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని తాగునీటి సరఫరా, నిర్వహణపై వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి నీరు సక్రమంగా అందేలా గ్రామస్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. మిషన్ భగీరథకు సంబంధించిన 8 రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని, నీటి సరఫరా, నిర్వహణ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రిజిస్టర్ల నిర్వహణతో నీటి సరఫరాలో తలెత్తే సమస్యలను గుర్తించి సకాలంలో పరిష్కరించవచ్చన్నారు. గ్రామంలో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ననుమాస కరుణాకర్, ఉప సర్పంచ్ అలవాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రావణకుమారి, వార్డు సభ్యులు కొయ్యల స్వప్న, నాంపల్లి సంపత్, కట్టూరి లక్ష్మణాచారి, ధోనికెల రాజమత, జన్ను రమేష్, పఠాన్ హసీనా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

2047వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యం

ప్రధాని మోదీ జన్మదిన వేడుకల ప్రత్యేక కార్యక్రమం



చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 29

భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17వ తేదీ నుంచి, అక్టోబర్ 17వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా చిన్నంబావి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో వివేకానంద హైస్కూల్ ప్రిన్సిపాల్ లింగస్వామి సారధ్యంలో 'వికసిత్ భారత్ అభియాన్--2047' కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ పార్టీ జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. జగ్గారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో వికసిత్ భారత్ -- 2047 కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగాతీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోందని వివరించారు. విద్య, వైద్యం,వ్యవసాయం, మౌలిక వసతులు, సాంకేతిక రంగం, ఉపాధి తదితర రంగాల్లో దేశం మరింత పురోగతి సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశ భవిష్యత్ పౌరులని, విద్యతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. యువతలో నూతన ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందితే దేశ అభివృద్ధి మరింత వేగవంతము అవుతుందని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రజా అవగాహన కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వికసిత్ భారత్ సంకల్పంలో విద్యార్థులు, యువత, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ.. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోనే సమగ్ర భారత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందినభారతదేశాన్ని నిర్మించాలనే సంకల్పంతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, మండల జనరల్ సెక్రటరీ సంపత్ కుమార్, డి వెంకటయ్య, కోళ్ల ఆంజనేయులు నాయకులు, కార్యకర్తలు, వివేకానంద హైస్కూల్ ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు.. క్రీడలు, కళలపై ఆసక్తి పెంచుకోవాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావు



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 29:

ఉద్యోగులు విధులను సమర్థంగా నిర్వర్తించడంతో పాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకోవాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సచివాలయ సాంస్కృతిక ఉత్సవానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, స్పెషల్ సీఎస్ మహేష్ దత్ హెక్కా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగులు నిత్యం ఎంతో బిజీగా, పని ఒత్తిడితో విధులు నిర్వర్తిస్తుంటారని తెలిపారు. ఉద్యోగి పని సామర్థ్యంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమన్నారు. క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం మనసుకు శారీరక, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని మంత్రి అన్నారు. సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందిలో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఉద్యోగులు కేవలం ఫైళ్లు, విధులు, బాధ్యతలకే పరిమితం కాకుండా తమలోని సృజనాత్మకతను కూడా వెలికితీయాలని సూచించారు. గెలుపు, ఓటమి కంటే కార్యక్రమాల్లో పాల్గొనడం, తమ ప్రతిభను ప్రదర్శించడం, సహోద్యోగులతో కలిసి ఆనందాన్ని పంచుకోవడం ముఖ్యమని చెప్పారు. ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంచేందుకు తరచుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని జూపల్లి సూచించారు. ఉద్యోగులు బాగా పనిచేస్తే దాని ప్రభావం ప్రభుత్వ పనితీరు, ప్రజలకు అందే సేవలపై ఉంటుందని అన్నారు. విధులతో పాటు ఆటలు, క్రీడలు, పాటలపై ఆసక్తి పెంచుకోవడం వల్ల ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహం వస్తుందని పేర్కొన్నారు.

ప్రాచీన సంస్కృతిని కాపాడుకోవాలి

భారతదేశానికి ఎంతో ప్రాచీనమైన సంస్కృతి, సంప్రదాయాలు, కళలు ఉన్నాయని మంత్రి తెలిపారు. విదేశాల్లో స్థిరపడిన భారతీయులు సైతం తమ పిల్లలకు భారతీయ కళలు, సంస్కృతిని నేర్పిస్తున్నారని గుర్తుచేశారు. ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే మన పూర్వీకులు అందించిన కళలు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.

పాటలే ఉద్యమానికి స్ఫూర్తి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని మంత్రి గుర్తుచేసుకున్నారు. 2011లో ఎమ్మెల్యే, మంత్రి పదవులకు రాజీనామా చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పాదయాత్ర చేపట్టిన సమయంలో ఆటపాటలే తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఎంతో మంది ప్రాణత్యాగాలు చేశారని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు.ఉద్యోగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులు చేపట్టే సాంస్కృతిక కార్యక్రమాలకు సాంస్కృతిక శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో సంగీత దర్శకుడు రాధాకృష్ణ, తెలంగాణ సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు గిరి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జే. ప్రేమ్, ఉపాధ్యక్షుడు నవీన్‌కుమార్, కల్చరల్ సెక్రటరీ యామిని కనకతార తదితరులు పాల్గొన్నారు.

నేడు బుధవారం ఆదివాసి గిరిజన ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం ముట్టడి.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి

(సెప్టెంబర్ 29):

నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూరు ఐటిడిఏ కేంద్రంలో ఆదివాసి మార్చ్ మరియు ఐటిడిఏ ముట్టడి కార్యక్రమం తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ నిర్ణయంలో బాగా నేడు బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మన్ననూర్ ఐటిడిఏ కేంద్రంలో ఉదయం 11 గంటల నుండి మూడు గంటల వరకు ఆదివాసి మార్చ్ నిర్వహించడం జరుగుతుందని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో మొత్తం ఐటిడిఏ లో నాలుగు అందులో సెప్టెంబర్ 7 ఏటూర్ నాగారం (ఉమ్మడి వరంగల్) సెప్టెంబర్ 16 ఉట్నూరు (ఉమ్మడి అదిలాబాద్) సెప్టెంబర్ 21 భద్రాచలం ఉమ్మడి ఖమ్మం ఐటిడీల ఆదివాసి మార్చ్ మరియు ముమ్మట డిలో పూర్తి చేసుకొని సెప్టెంబర్ 30న మన్ననూరు ఐటిఐ కేంద్రంలో ఆదివాసి మార్చి నిర్వహణ చేస్తున్నామన్నారు.

డిమాండ్స్ :

ఐటిడిఏ సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ జీవో 57 ప్రకారం ప్రాజెక్ట్ ఆఫీసర్ చేత పరిపాల జరగాలని షెడ్యూల్ ప్రాంతంలో ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలను ఐదో షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ వాసుల చేత నింపబడాలని చెంచు తెగకు ప్రత్యేక పిటి జి ఐటిడిఏ ను నిర్మించాలని,చెంచు పెంటలకు ఐదో షెడ్యూల్ ప్రకారం రాష్ట్రపతి గెజిట్ గ్రామాలు కనుక" పీసా" గ్రామసభల ద్వార రోడ్డు సౌకర్యం కరెంటు సౌకర్యం స్కూల్స్ ఏర్పాటు వైద్య సౌకర్యం అందించాలని,ఐటీడీఏకు రెగ్యులర్ ఐఏఎస్ ఐ టి డి ఏ పిఓ గా నియమిస్తూ 29 సెక్టార్ లను పాత శ్రీశైలం ఐటీడీఏ లాగా నిర్మించాలని,కేంద్రం నుండి వచ్చే పి.టి.జి నిధులను నిష్పక్షపాతంగా చెంచుల కోసం ఖర్చు చేయాలని,చెంచులపై పులుల అభయ అరణ్యం పేరిట అటవీ శాఖదాడులను నిలువరించాలని,నల్లమల అడవి నుంచి చెంచుల అటవి ఉత్పత్తుల సేకరణకు ఏటువంటి ఆంక్షలు లేకుండా చూడాలని,చెంచుల యొక్క దైవ స్థలాలను మరియు పండుగలను గుర్తించి ప్రభుత్వ నిధులు మంజూరు చేసి అధికారికంగా జరపాలని,పులుల అభయారణ్యం పేరిట పునరావాసం పేరుతో అడవుల నుండి చెంచులను మైదాన ప్రాంతాలకు తరలించే కుట్రలను నిలువరించాలి నల్లమల అడవిలోనే వారి వారసత్వ హక్కుగా చెంచులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని,నాటి నిజాం కాలంలో హైమండార్ఫ్ నివేదించిన షెడ్యూల్ ఏరియా గెజిట్ ప్రకారం భారత రాజ్యాంగంలో 5 షెడ్యూల్ ప్రాంతంగా పేర్కొనబడే చెంచులు నివాసిత ప్రాంతాలను ప్రత్యేక పరిపాలన విధానాలతో పరిపాలన చేయాలని,హైమండార్ఫ్ నివేదించిన 1,25,000 ఎకరాల నల్లమల అడవి చెంచు తెగ రిసర్వ్ గా గుర్తించి పూర్తి హక్కులు కల్పించాలని,చెంచు పెంటల దగ్గర గ్రామ సరిహద్దులో గేట్లు(చెక్ పోస్ట్) పెట్టి అటవీ శాఖ నిర్బంధం చేస్తుంది. ఇది 5 వ షెడ్యూల్ ప్రకారం రాజ్యాంగ విరుద్ధం వాటిని తొలగించాలని,లంబాడి ఆదివాసి సమస్య కోసం ఒక రిటైర్డ్ ఐఏఎస్ / జడ్జి/ ఆంధ్రోపాలజీ ప్రొఫేసర్ చేత జ్యుడిషరి కమిషన్ నియమించి అధివాసీలకు జరిగే అన్యాయం ను బయటికి తీసి న్యాయం చేయాలని,తదితర డిమాండ్ లతో ఈ కార్య క్రమం జరుగుతుందని, కావున ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులు దయచేసి తప్పక హాజరై మా యొక్క గోడును ప్రభుత్వాలకు తెలిసేలా బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేయగలరని మనవి చేశారు.

ఘనంగా ఫ్లెక్సీ షాప్ ప్రారంభోత్సవం

- హెచ్.ఆర్. మోహన్‌కు ఘన సత్కారం

నూతన వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్ష




మీడియా టుడే, నాచారం, సెప్టెంబర్ 29:

నాచారం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడాల సంతోష్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హెచ్.ఆర్. మోహన్‌ను మామిడాల సంతోష్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ సంతోష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూతనగంటి రాజు, రాజశేఖర్, గొర్రె రాజశేఖర్, ఎస్.కే. కయ్యూం, జావేద్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిషన్‌నగర్ వద్ద ప్రమాదకరంగా గుంత.. వాహనదారులకు తప్పని ఇబ్బందులు

పిట్టల క్రాంతి కుమార్, మీడియా టుడే, సిద్దిపేట జిల్లా



హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామ సమీపంలోని కిషన్‌నగర్ హనుమాన్ దేవాలయం వద్ద హుస్నాబాద్--జనగాం ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. గుంత వాహనదారులు దగ్గరకు వచ్చే వరకు స్పష్టంగా కనిపించకపోవడంతో ఒక్కసారిగా గుంతను తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చే వాహనాలతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాహనదారులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంత కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే రహదారికి సమీపంలో సమీకృత కార్యాలయం ఉండటంతో నిత్యం వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి రాకపోకలు సాగిస్తున్నారు. అంతేకాకుండా ఉన్నతాధికారులు సైతం ఇదే రహదారి మీదుగా నిత్యం ప్రయాణం కొనసాగిస్తుంటారు. ఇంత రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతను అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు, వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చిన్న గుంత పెద్ద ప్రమాదానికి దారితీయకముందే ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి వెంటనే గుంతను పూడ్చి రహదారిని సరిచేయాలని వాహనదారులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజా వైద్యులు పేదల పెన్నిధి డాక్టర్ జగదీష్ బాబు భూక్య ఉపేంద్ర బా యి



మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం, సెప్టెంబర్ 29

ప్రజా వైద్యులు, పేదల పెన్నిధి డాక్టర్ కసునూరి జగదీష్ బాబు నిరుపేదలకు నిత్య స్మరణీయుడని వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి అన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలోని జిల్లా కార్యాలయంలో డాక్టర్ జగదీష్ బాబు సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర బాయి మాట్లాడుతూ ఖమ్మంలో ప్రముఖ న్యూరో సర్జన్ గా మాత్రమే కాకుండా సామాజిక సేవ తత్పరుడిగా, పేదల పెన్నిధిగా పేరుగాంచారని తెలిపారు. ఎంతో మంది పేదలకు ఆయన ఆపద్బాంధవుడిగా నిలచి , పేదల ప్రాణాలను కాపాడారని పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనకు కూడా డాక్టర్ జగదీష్ బాబు అమూల్యమైన సేవలు చేశారని, ఆయన రుణం ఈ జన్మలో తీర్చుకోలేనిదని కొనియాడారు. దేవుడి తర్వాత ఈ ప్రపంచంలో అంత టి ప్రాముఖ్యత కలిగిన వారు వైద్యులు అని , వైద్యుడిగా వైద్యం ద్వారా మిగతా వారికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన నిజమైన ప్రజా వైద్యులు, పేదల పెన్నిధి డాక్టర్ జగదీష్ బాబు తన జీవితాన్ని సార్థకం చేసుకున్నారని వివరించారు. ఆయన లేని లోటు తీరడం కష్టమని, ఆయన మిత్రులు ఆయన సహచరులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని, పేదల పట్ల సానుకూల దృక్పథంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్, వీరనారి మండలం ఆశయ సాధన సమితి సీనియర్ నాయకులు వుండవల్లి లక్ష్మీ, వుండవల్లి విజయ, నల్ల నాగమణి, వుప్పుగుండ్ల రాణి, పోలుపొంగు వినోద , అచ్చమ్మ, బుజ్జి, నాగమణి, బానోతు కళావతి,బహుజన జెఏసి నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు , నకరికంటి సంజీవరావు, యాకేష్, దారా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా అతీయ పటీయ సీనియర్ ఖో ఖో ఛాంపియన్ షిప్ 2026 లో స్టేట్ కు సెలెక్ట్ అయిన కేరళ స్కూల్ విద్యార్థులు

పిట్టల క్రాంతి కుమార్, మీడియా టుడే, సిద్దిపేట జిల్లా



28 సెప్టెంబర్ 2026 న సిద్దిపేట జిల్లాలో జరిగిన అతీయ పటీయ సీనియర్ ఖో ఖో ఛాంపియన్ షిప్ -2026 లో కేరళ ఇ/మీ హై స్కూల్ హుస్నాబాద్ కు చెందిన బి.శ్రీ చరణ్(9వ్త), ఏం.లక్కీ నాయక్ (9వ్త) ఫైనల్ లో ప్రథమ స్థానం పొంది, వచ్చే నెల అక్టోబర్ 11న జగిత్యాల లో జరిగే స్టేట్ ఖో ఖో పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల చైర్మన్ఉప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఉ ప్రిన్సిపల్ బుర్ర.రాజేందర్, సెక్రటరీ ఉ కోరెస్పాండెంట్ అల్లే శైలేందర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులను అభినందించారు.

స్వర్ణ నంది అవార్డు అందుకున్న జర్నలిస్ట్ శ్రీనివాస్ కు ఘన సన్మానం

సింగిల్ విండో చైర్మన్ రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ శుభాకాంక్షలు..

చిగురుమామిడి మండల రిపోర్టర్ :
మీడియా టుడే, సెప్టెంబర్ 29



సామాజిక కార్యకర్త పత్తెం శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మక స్వర్ణ నంది అవార్డు రావడం పట్ల మండల కేంద్రంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చిగురుమామిడి మండల కేంద్రంలో సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన సత్కారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పత్తెం శ్రీనివాస్ సమాజానికి చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఆయన సేవలను గుర్తిస్తూ స్వర్ణ నంది అవార్డు దక్కడం చిగురుమామిడి మండలానికే గర్వకారణమని వారు పేర్కొన్నారు.అనంతరం శ్రీనివాస్‌కు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగాసత్కరించి,భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బడుగులు దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పశ్చిమట్ల జగన్ గౌడ్, డైరెక్టర్లు పోటు మల్లారెడ్డి, శ్రీరామోజు రాజకుమార్, చింతపుల సాయన్నచాడ మహిపాల్ రెడ్డి, పిల్లి కొమురయ్య, కుతాటి తిరుపతి,బొమ్మగాని పరుశురాములు గౌడ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం, షూల పంపిణీ

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, గీసుకొండ, సెప్టెంబర్ 29



మండలం లోని సూర్యతండ గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన యూనిఫాం,బెల్టులు, షూలను సేవాలాల్ గోర్ బంజారా ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సూర్యతండ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, విద్యతో పాటు క్రమశిక్షణ,మంచి నడవడి,విలువలను అలవర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయుడు రజినీకాంత్,సూర్యతండ జీపీఓ రవికుమార్,మహిళా సంఘం సీసీ శ్రీలత,సీఏ రాజు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇద్దరు మున్సిపల్ ఉద్యోగుల సస్పెన్షన్

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు
(సెప్టెంబర్ 29)



గద్వాల మున్సిపాలిటీలో మున్సిపల్ షాపుల అద్దెలకు సంబంధించి వసూలు చేసిన రూ.11.28 లక్షలు సంబంధిత అధికారులు మున్సిపల్ ఖాతాలో జమ చేయకపోవడాన్ని తీవ్ర తప్పిదంగా పరిగణిస్తూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తగు చర్యలు చేపట్టారు.ఈ వ్యవహారంలో సీనియర్ అసిస్టెంట్, ఇన్‌చార్జ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజవర్ధన్, జూనియర్ అసిస్టెంట్, ఇన్‌చార్జ్ షరాఫ్ రాజవర్ధన్ నాయుడులను సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) నర్సింగరావును విచారణ అధికారిగా నియమించారు. సంబంధిత రశీదు పుస్తకాలు, రికార్డులు, రిమిటెన్స్ వివరాలను పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

రామవరం రోడ్లపై మూగజీవాల బీభత్సం!

ఆవులకు రక్షణ కరువు.. వాహనదారుల ప్రాణాలకు ముప్పు!

ఆవుల యజమానులు ఎక్కడ? అధికారుల పర్యవేక్షణ ఏది?




రామవరం, సెప్టెంబర్ 29 వినోద్ (మీడియా టుడే):

రామవరం పట్టణంలోని ప్రధాన రహదారులపై ఆవులు, ఇతర మూగజీవాలు విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై గుంపులుగా ఆవులు నిలిచి ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.మూగజీవాలను రోడ్లపై వదిలేస్తున్న యజమానులు వాటి భద్రతపై కనీస బాధ్యత తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వాహనాల రాకపోకలు అధికంగా ఉండే రహదారులపై ఆవులు సంచరించడం వల్ల ప్రమాదాలకు అవకాశం పెరుగుతోంది.ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్లపై ఉన్న ఆవులు వాహనదారులకు సరిగ్గా కనిపించకపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. ఆవులను తప్పించుకునే క్రమంలో వాహనాలు అదుపు...

గణపురం బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్

ముందస్తు అరెస్టులతో మా గొంతును అణచలేరు



భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 29

గణపురం మండలం హిందూ దేవతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ ఘనపురం మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి సిద్ధమవుతున్న సమయంలో, నన్ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను శాంతియుతంగా నిరసన తెలిపేందుకు సిద్ధమైన నన్ను ముందస్తుగా ఎందుకు అరెస్టు చేశారు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటోంది ప్రశ్నించినందుకు అరెస్టు చేయడమేనా ప్రజాస్వామ్యంఅరెస్టు చేయవచ్చు కానీ నా ప్రశ్నించే గొంతును మాత్రం అణచలేరు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందేఅరెస్టు అయిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు సోమ దామోదర్ గారు బిజెపి మండల నాయకులు వడ్డం రాజశేఖర్ వేముల రమేష్ చిత్తలూరి కార్తీక్ గౌడ్ తదితరులు ఉన్నారు

తెలంగాణ నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసి)



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి
(సెప్టెంబర్ 29):

విషయం: ఎన్ హెచ్ ఎం (ఎన్ హెచ్ ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకై సమ్మె నోటీసు ఇచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ మరియు డీఎంహెచ్ఓ (డిఎం అండ్ హెచ్ ఓ)కి జేఏసీ నాయకులు నోటీసు అందజేశారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) లోని కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం, ఉన్నతాధికారులు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మంగళవారం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నాగర్ కర్నూల్ జిల్లా ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిఎంహెచ్ఓ)కి అధికారిక సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ జిల్లా నాయకులు మీడియాతో మాట్లాడుతూ కరోనా మహమ్మారి విలయతాండవం చేసిన విపత్కర పరిస్థితుల్లో మరియు ప్రతి ఏటా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి భయంకరమైన సీజనల్ వ్యాధులు విజృంభించినప్పుడు ప్రాణాలకు తెగించి ప్రజారోగ్యాన్ని కాపాడిన ఘనత ఎన్ హెచ్ ఎం సిబ్బందిదేనని గుర్తు చేశారు . ఆనాడు "ఫ్రంట్‌లైన్ వారియర్స్" అని పొగిడిన ప్రభుత్వం, ఈరోజు కనీస హక్కులను సైతం కాలరాస్తూ ఉద్యోగుల పొట్టకొడుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆరు నెలల పాటు జీతాలు రాకపోయినా పట్టించుకోని పాత సంఘాల వైఫల్యాల వల్లే.. నేడు 78 కేడర్ల ఉద్యోగులందరం ఒకే తాటిపైకి వచ్చి ఈ సంయుక్త కార్యాచరణ కమిటీని (జేఏసీ) ఏర్పాటు చేసుకుని సమ్మెకు సిద్ధమయ్యామని స్పష్టం చేశారు.

ప్రభుత్వం ముందు ఉంచిన ప్రధాన డిమాండ్లు:

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని,దశాబ్దాలుగా పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి. ఉన్న కాంట్రాక్ట్ వ్యవస్థను మార్చి థర్డ్ పార్టీ దళారీల చేతుల్లో పెట్టే ఔట్సోర్సింగ్ విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని,.

జీవోల తక్షణ అమలు:

గతంలో ప్రభుత్వం జారీ చేసిన 1195 విధానాన్ని మరియు జీవో నెంబర్ 60 ని క్షేత్రస్థాయిలో నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వెంటనే అమలు చేయాలని, ఆర్థిక హక్కుల పునరుద్ధరణ: రెగ్యులరైజ్ చేయకపోగా, ఉన్న ఉద్యోగులకు పిఆర్సి సౌకర్యం కల్పించాలని. నిలిపివేసిన 5% వార్షిక ఇంక్రిమెంట్ మరియు ఏళ్ల తరబడి సేవలందిస్తున్నందుకు ఇవ్వాల్సిన 8% లాయల్టీ బోనస్ నిధులను వెంటనే విడుదల చేయాలని .వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు: ఎన్ హెచ్ ఎం లో పనిచేసే మహిళా ఉద్యోగులకు చట్టబద్ధంగా రావలసిన వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను (మ్యాటర్నిటీ లీవ్) తక్షణమే మంజూరు చేయాలి. ప్రసవ సమయంలో జీతాలు కట్ చేసే అమానుష విధానాన్ని ఆపాలని.ఆరోగ్య భద్రత ఉ ఎక్స్గ్రేషియా: విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులందరికీ ఎంప్లాయీ హెల్త్ స్కీమ్ (ఇహెస్) వర్తింపజేయాలి. ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో ఏ ఉద్యోగి అయినా చనిపోతే ఆ కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చే ఎక్స్గ్రేషియా సాయాన్ని వెంటనే ప్రకటించాలని, డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం, హెల్త్ కమిషనర్ స్పందించి మా న్యాయమైన డిమాండ్లపై స్పష్టమైన లిఖితపూర్వక హామీ ఇవ్వకపోతే నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఎన్ హెచ్ ఎం పరిధిలోని అన్ని ఆరోగ్య సేవలను నిలిపివేసి సంపూర్ణ సమ్మెలోకి వెళ్తామని జేఏసీ జిల్లా నాయకత్వం స్పష్టం చేసింది. మా న్యాయమైన ఆత్మగౌరవ పోరాటానికి మీడియా మిత్రులు మరియు ప్రజాస్వామ్యవాదులు పూర్తి మద్దతు ప్రకటించాలని వారు కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహకంపై బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

చిలుకూరు సెప్టెంబర్ 29(మీడియా టుడే):

చిలుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో మండల పార్టీ అధ్యక్షుడు అక్కినేపల్లి జానకిరామాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక కార్యక్రమాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, మండలంలోని గ్రామాల వారీగా పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని నాయకులు సూచించారు.అదేవిధంగా మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, గ్రామస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేయడం, ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై పోరాటాలు నిర్వహించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీకి మరింత బలం చేకూర్చేలా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందుగా మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి ఎన్నికల సన్నాహక కార్యక్రమాలను ముమ్మరం చేయాలని నాయకులు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. సమావేశంలో మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి భట్టు శివాజీ నాయక్, మాజీ జడ్పీ కో ఆప్షన్ షేక్ జానిమియా,పిఎసిఎస్ చైర్మన్ అలసకాని జనార్దన్, బెల్లంకొండ నాగయ్య,మాధవగూడెం సర్పంచ్ దాసరాజు విరబాబు,తాళ్లూరి శీను, పల్లా రంగయ్య, గన్నా కోటేష్ వర్మ ,బుడిగెం.కిషోర్,పాషా, వాసు, ముతయ్య, నిగిడాల వీరయ్య, కిరణ్, లింగరాజు, బాలాజీ, విజయ్,సాదె.నాగేశ్వరరావు,వేముల పుల్లారావు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేడు కరీంనగర్ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే
సెప్టెంబర్ 29 :

కరీంనగర్ లో నూతనంగా నిర్మించిన కరీంనగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు బుధవారం ప్రారంభించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ భవనం పూల అలంకరణ, పరిసరాల పరిశుభ్రత, పార్కింగ్, భద్రత, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హెలిప్యాడ్‌ను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.నేడు నూతన కలెక్టరేట్ భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, అనంతరం నూతన సమీకృత కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవం నిర్వహించనున్నారు. అనంతరం ముఖ్యమంత్రి కలెక్టర్ ఛాంబర్‌లో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. కలెక్టర్‌ను వారి ఛాంబర్‌లోని సీట్లో ఆసీనులను చేసి, నూతన కలెక్టరేట్ భవనంలో అధికారికంగా పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సమగ్ర అభివృద్ధిపై జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అర్బన్ డెవలప్‌మెంట్ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరిస్తారు.కరీంనగర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్లకు వెళ్లనున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి పాదయాత్ర నిర్వహించి, అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. నేతన్నల సమస్యల పరిష్కారం, పాత బకాయిల చెల్లింపుతో పాటు చేనేత, పవర్‌లూమ్ రంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను ముఖ్యమంత్రి తన పర్యటన ద్వారా కల్పించనున్నారు.ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌస్ ఆలం, ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



"పోలీస్ ఇమేజ్ "పెంచే విధంగా ప్రతి ఒక్క పోలీస్ కృషి చేయాలి

మహిళా పోలీస్ స్టేషన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్

పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుతో మర్యాదగా ప్రవర్తించాలి -ప్రతి ఒక్కరూ పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా కృషి చేయాలి



నిజామాబాద్ సెప్టెంబర్ 29 (మీడియా టుడే ప్రతినిధి):


నిజామాబాద్ నగరంలోని మహిళా పోలీస్ స్టేషన్‌ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, నేడు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తదుపరి పోలీస్ స్టేషన్ లో చెట్లు నాటారు. అనంతరం సిబ్బందికి సంబంధించినటువంటి కిట్ ఆర్టికల్ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. తదుపరి పోలీస్ స్టేషన్లో పూర్తిగా కలియతిరిగారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని కేసుల నమోదు , దర్యాప్తు పురోగతి , పెండింగ్ కేసులు , ఫిర్యాదుల పరిష్కారం , స్టేషన్ రికార్డుల నిర్వహణ , సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను కమిషనర్ సమగ్రంగా పరిశీలించారు.మహిళలు , బాలికలకు సంబంధించిన ఫిర్యాదులపై పోలీసులు త్వరితగతిన స్పందించి, బాధితులకు భరోసా కల్పిస్తూ , చట్టపరమైన నిబంధనల ప్రకారం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా బాధితులు తమ సమస్యలను ఎటువంటి భయాందోళనలు లేకుండా పోలీసులకు తెలియజేసే విధంగా వారికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా మహిళలు , బాలికలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తును నిర్లక్ష్యం చేయకుండా , ప్రతి కేసును సున్నితమైన అంశంగా పరిగణిస్తూ , అవసరమైన ఆధారాలను సేకరించి , దర్యాప్తును నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు , బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్‌లోని వివిధ రికార్డులు , కేసు ఫైళ్లు , పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు. పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి , దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. మహిళా పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదగా , గౌరవంగా వ్యవహరిస్తూ , వారి సమస్యలను ఓర్పుతో విని , చట్టపరమైన పరిష్కారం చూపాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా మహిళలు , బాలికల భద్రతకు సంబంధించిన అంశాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజలకు ముఖ్యంగా మహిళలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు .మహిళల భద్రత , రక్షణకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని , మహిళలకు ఏవైనా సమస్యలు ఎదురైతే నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని ఈ సందర్భంగా కమిషనర్ సూచించారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు , సిబ్బంది 24ఀ7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని , దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని , సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత , మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు రహమతుల్లా , రాజేశ్వర్ , జాన్సన్ , సిబ్బంది పాల్గొన్నారు.

కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

100 పడకల ఆసుపత్రి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ సెప్టెంబర్ 29 (మీడియా టుడే-:)

కోదాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో మంగళవారం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధి, నిర్మాణ పనుల పురోగతి, వైద్యులు--సిబ్బంది నియామకాలు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే అంశాలపై సమావేశంలో సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. కోదాడలో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి పనులను యుద్ధప్రాతిపదికన, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన డాక్టర్లు, వైద్య సిబ్బంది నియామకాల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.కోదాడ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తాను, మంత్రి కలిసి కృషి చేసి 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.26 కోట్ల నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే తెలిపారు. కోదాడను భవిష్యత్‌లో మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.100 పడకల ఆసుపత్రిని ఎన్ ఏ బి హెచ్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలని, ఆసుపత్రి నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఆసుపత్రి మెయింటెనెన్స్ కోసం ప్రత్యేకంగా ఒక టీమ్‌ను ఏర్పాటు చేసి, ఆసుపత్రి పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. క్యాడర్ స్ట్రెంత్ పూర్తిస్థాయిలో లేకపోయినా ఆసుపత్రి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో అన్ని వ్యవహారాలు పారదర్శకంగా ఉండాలని సూచించారు.కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ ఆసుపత్రిగా నిలిపేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు.సమావేశం లో ముందుగా నిన్న గుండె పోటుతో మరణించిన రేడియో గ్రాఫర్ కరుణాకర్ మృతి పట్ల రెండు నిమిషాలుమౌనం పాటించారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ బాబు వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ దశరథ్ ఆర్డీవో సూర్యనారాయణ మున్సిపల్ కమిషనర్ రమాదేవి , వైద్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నకిలీ వైద్యులపై నాచారం పోలీసుల దాడులు

- మల్లాపూర్‌లో ముగ్గురు అరెస్టు.. వైద్య పరికరాలు, మందులు స్వాధీనం

- రహస్య తనిఖీల్లో పట్టుబడిన నిందితులు.. కేసులు నమోదు







మీడియా టుడే, నాచారం, సెప్టెంబర్ 29

చెల్లుబాటు అయ్యే వైద్య అర్హతలు, వైద్య నమోదు లేదా అనుమతులు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో ఎస్ఓటీ, నాచారం పోలీసులు మల్లాపూర్ పరిధిలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులను వైద్య సేవలు అందిస్తున్న సమయంలో అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వివరాలు: మల్లాపూర్ చాందియా నగర్‌లోని 'నవోదయ ప్రథమ చికిత్స కేంద్రం' నిర్వహిస్తున్న మహ్మద్ ఇస్మాయిల్ (49), వెంకటరమణ కాలనీలో 'రుధిక్షా ఔషధ, సాధారణ వస్తువుల దుకాణం' పేరుతో కేంద్రం నిర్వహిస్తున్న గంగుల సాయి తేజ (34), సూర్యనగర్‌లో 'వెంకటేశ్వర ప్రథమ చికిత్స కేంద్రం' నిర్వహిస్తున్న పుల శ్రీనివాస్ (50)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి గుండె చప్పుళ్లు వినే పరికరాలు, రక్తపోటు కొలిచే పరికరాలు, ఉష్ణోగ్రత కొలిచే పరికరాలు, మందుల చీటి పుస్తకం, వినియోగించి పారవేసే సూదులు, ధనుర్వాతం నిరోధక టీకాలు, జెంటామైసిన్, మోనోసెఫ్-1జీ, మోనోసెఫ్-ఎస్‌బీ ఇంజెక్షన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

రోగులగా వెళ్లిన పోలీసులు

పోలీసుల రహస్య తనిఖీలో భాగంగా సిబ్బంది సాధారణ దుస్తుల్లో రోగులుగా ఆయా కేంద్రాలకు వెళ్లి అక్కడ అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించినట్లు పోలీసులు తెలిపారు. విచారణలో ముగ్గురూ చెల్లుబాటు అయ్యే వైద్య అర్హతలు లేదా అనుమతులు లేకుండానే వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడైనట్లు పేర్కొన్నారు.

కేసులు నమోదు.. తదుపరి చర్యలు

ఈ ముగ్గురిపై భారతీయ న్యాయ సంహితకు సంబంధించిన నిబంధనలు, భారతీయ వైద్య మండలి చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు నాచారం పోలీసులు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకుని, స్వాధీనం చేసుకున్న వైద్య పరికరాలు, మందులను కేసు దర్యాప్తులో భాగంగా నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.పోలీసుల కేసు వివరాల ప్రకారం, వైద్య అర్హతలు, నమోదు, అనుమతులు లేకుండా వైద్య సేవలు అందించారన్న ఆరోపణలపైనే ఈ చర్యలు చేపట్టారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

విద్యార్థులు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలి

- కమిషన్ ఆఫ్ కాలేజియేట్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కన్వీనర్ దేవసేన



మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 29 (మీడియా టుడే)

: మహబూబ్‌నగర్ పరిధిలోని 5వ డివిజన్‌లో ఎదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన స్కూల్ లెవెల్ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి కమిషన్ ఆఫ్ కాలేజియేట్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కన్వీనర్ దేవసేన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రతి విద్యార్థి బాల్య దశ నుంచే శ్రద్ధగా, నీతి నియమాలు పాటిస్తూ, చేసే పనిలో నైపుణ్యం ప్రదర్శిస్తూ, తోటి వారి పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా తల్లిదండ్రుల ఆశయాలను తప్పక నెరవేర్చాలని, నేటి సమాజంలో డబ్బు కన్నా గుణం చాలా అవసరమని న్నారు. భవిష్యత్తు పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, ఏఎంవో, ఎన్టీఆర్ కళాశాల ప్రిన్సిపాల్, స్థానిక ప్రిన్సిపాల్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గో విజ్ఞాన పరీక్ష

రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 29:

రాయికల్ పట్టణంలోని విజ్డమ్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం గో సేవా ఖండ ప్రముఖ్ శ్రీగద్దె సుమన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గో విజ్ఞాన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ యువతలో చెడు వ్యసనాలు దూరం చేసేందుకు గోవుల సంరక్షణ ఉపయోగంగా ఉంటుందని.. ఆవు యొక్క పాలు, పెరుగు, నెయ్యి, మూత్రం, పేడల సమ్మేళనం పంచగవ్యంగా ప్రసిద్ధి చెందిందని, గోవు ద్వారా తయారైన గోమయముతో చక్కని సేంద్రియ వ్యవసాయం చేసి ఆరోగ్యకరమైన ఆహారాన్ని రైతులు పండిస్తున్నారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి ఉపాధ్యాయులు పొన్నం రమేష్, గంగ జమున, పద్మజ, నాగరాజు, తిరుపతి, శ్రీకాంత్, చెంగలి మహేష్, సుమలత, సుష్మిత తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి మీడియా టుడే సెప్టెంబర్ 29:

వానాకాలం (ఖరీఫ్) ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై రెవెన్యూ, పౌరసరఫరాలు, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, డీఆర్డీఓ, పోలీస్, తూనికలు--కొలతలు, రవాణా శాఖల అధికారులు, రైస్‌మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో సన్నద్ధత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా, సమర్థవంతంగానిర్వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి పంటకు మద్దతు ధర అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో సాధారణ వరి రకాలు, ప్రత్యేకంగా గుర్తించాల్సిన ఏడు రకాల వరి రకాలను సక్రమంగా వర్గీకరించేందుకు సాంపిల్స్ తో పాటు పర్యవేక్షకులను నియమించాలని సూచించారు. రాష్ట్రస్థాయి మార్గదర్శకాలపై స్పష్టత తీసుకుని వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు.ధాన్యం రవాణా చేసే వాహనాలు టెండర్ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, అన్ని వాహనాలకు తప్పనిసరిగా జీపీఎస్ ఏర్పాటు చేసినిరంతరంపర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం నాణ్యతకు సంబంధించిన నాణ్యతా ప్రమాణాలపై రైతులకు, సిబ్బందికి అవగాహన కల్పించాలని, ప్యాడీ క్లీనర్లను సక్రమంగా వినియోగించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తెచ్చే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ట్రక్ షీట్ నిర్వహణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. లారీలో లోడ్ చేసిన ధాన్యం బస్తాల సంఖ్య, బరువు తదితర వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి రైతులకు వెంటనే రశీదు అందించాలని ఆదేశించారు.వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, లోతట్టు ప్రాంతాల్లో కాకుండా సురక్షిత ప్రదేశాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి కేంద్రంలో కనీసం నలుగురు సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడడంతోపాటు తాగునీరు, నీడ, విద్యుత్ తదితర కనీస సౌకర్యాలతో రీజిస్టర్లు నిర్వహించాలని స్పష్టం చేశారు. రవాణాలో ఇబ్బందులు కలిగిస్తే బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని కలెక్టర్ హెచ్చరించారు.రైతులు పంటలకు మద్దతు ధర పొందేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో 86,936 ఎకరాల్లో సన్నరకం,13645 ఎకరాల్లో ధాన్యం సాగు జరిగిందని మొత్తం 1,05,400 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉన్నట్లు తెలిపారు. రైతులకు ఫిర్యాదుల కొరకు జిల్లా కంట్రోల్ రూము నంబర్ 9390350142, రాష్ట్ర స్థాయి టోల్ ఫ్రీ1967/180042500333 నంబర్లు కు కాల్ చేయొచ్చని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, ఆయా శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2న జరిగే నిరసన కార్యక్రమాన్ని

అధిక సంఖ్య లో జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలి

ఐ జే యు దేశవ్యాప్త డిమాండ్ల దినోత్సవం"

గాంధీ విగ్రహం వద్ద నిరసన కలెక్టర్ ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు"

టీయూడబ్ల్యూజే ఐ జే యు జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే
సెప్టెంబర్ 29:

జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2న ఉదయం 10 గంటలకు జరిగే నిరసన కార్యక్రమాలలో జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిటీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా అధ్యక్షులు శాతం సతీష్ కుమార్ తెలిపారు.భూపాలపల్లి గాంధీ విగ్రహం వద్ద నిరసన, కలెక్టర్, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.జిల్లాలోనిఅన్ని మండలాల జర్నలిస్టులు తరలిరావాలి అని ఆయన పేర్కొన్నారు.జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం, వృత్తిపరమైన భద్రత కోసం ఐజేయూ పిలుపు మేరకు అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా 'డిమాండ్ల దినోత్సవం' నిర్వహించనున్నట్లు టీయూడబ్ల్యూజే ఐ జే యుతెలిపింది అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్,స్టేట్ హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఇటీవల బెంగళూరులో జరిగిన ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన,చట్టపరమైన, సామాజిక సమస్యల పరిష్కారానికి, డిమాండ్ల దినోత్సవం' నిర్వహించాలని నిర్ణయించినట్లు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద నిరసనలు నిర్వహించి,కలెక్టర్లు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ప్రధాన డిమాండ్లు: 1,నూతన మీడియా కమిషన్ మారుతున్న మీడియా రంగాన్ని సమగ్రంగా సమీక్షించేందుకు కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.యాజమాన్య కేంద్రీకరణ,డిజిటల్,సోషల్‌మీడియా,డిజిటల్ మానిపైజేషన్ జర్నలిజం నైతిక ప్రమాణాలను దాని పరిధిలోకి తేవాలి అన్నారు.జర్నలిస్టులకు ప్రత్యేక భద్రతా చట్టం: విధి నిర్వహణలో భౌతిక, చట్టపరమైన, డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు జాతీయస్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకురావాలి. 2,చట్టబద్ధ హక్కుల పునరుద్ధరణ: జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, పని పరిస్థితులు, వేతనాలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక రక్షణలు కల్పించాలి. 3, కొత్త వేజ్ బోర్డు: జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బంది వేతనాలను పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా సవరించేందుకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి. 4,తెలంగాణలో ఇళ్ల స్థలాలు, ఇళ్లు: ఎన్నికల హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు,ఇళ్లు మంజూరు చేయాలి. 5. హెల్త్ కార్డులు: ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి,నగదు రహిత వైద్యసేవలు అందించాలి అని డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.అక్టోబరు 2న జరిగే కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్‌లు, పాత్రికేయ సంఘాలు, పౌరసమాజ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని క్యాతం సతీష్‌కుమార్ కోరారు. కార్యక్రమం అనంతరం వివరాలను రాష్ట్ర కమిటీకి నివేదించనున్నట్లు తెలిపారు.

ఎస్జిటి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 29:



సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రాథమిక పాఠశాలల్లో జీవో 25 వలన అనేక పాఠశాలల్లో కేవలం ఇద్దరు లేదా ముగ్గురు ఉపాధ్యాయులతోనే బహుళ తరగతులు, బహుళ సబ్జెక్టులను బోధించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దీనికి తోడు యాప్‌ల నిర్వహణ, డేటా ఎంట్రీలు, వివిధ రకాల ఆన్‌లైన్ పనులు, రికార్డుల నిర్వహణ, ట్రైనింగులు, మీటింగులు ఇతర బోధనేతర బాధ్యతలు ఉపాధ్యాయులపై అదనపు భారాన్ని మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎఫ్ఎల్ఎన్ పేరుతో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై మరింత అదనపు పనిభారం పెంచే చర్యలను వెంటనే విరమించుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆయన కోరారు. ఉపాధ్యాయులు బోధనకు పూర్తి సమయం కేటాయిం చాల్సిన సమయంలో బోధనేతర పనులతో నిమగ్నం కావడం వల్ల విద్యార్థుల అభ్యసనపై ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్జిటి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 29:



రాయికల్ మండలం ఇటిక్యాల నివేదిత వృద్ధాశ్రమంలో సేవా సంకల్పఅభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వృద్ధులకు బిజెపి నాయకులు పండ్లు పంపిణీ చేసారు. వారి యోగ క్షేమాలు తెలుసుకొని అవసరాల రీత్యా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ, ఓబీసీ...ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నవేణి వేణు, బాణావత్ తిరుపతి నాయక్, పట్టణ...మండల అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, ఆకుల మహేష్, నాయకులు రొట్టె శ్రీధర్, కడర్ల శ్రీనివాస్, బయ్యని అంజి తదితరులు పాల్గొన్నారు.

మండల ఉత్తమ పాఠశాలగా భూపతిపూర్



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 29:

రాయికల్ మండలం ఎంపిపిఎస్ భూపతిపూర్ పాఠశాలను మండల స్థాయిలో ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా ఎంపికైనట్లు ఏంఈఓ రాఘవులు తెలిపారు. ఇందుకు ప్రోత్సాహకంగా పది వేల నగదు అందించారు. పాఠశాలలో విద్యాభివృద్ధికి, నూతన విద్యార్థుల చేరికలకు నిరంతరం శ్రమిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషిని మండల విద్యాధికారి అభినందిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారంను అందజేశారు. సర్పంచ్ గుర్రం భావన మహేందర్, ఉపాధ్యాయులు తీరుకోవేల వేణుగోపాల్, గుర్రం మారుతి, జంగిలి నర్సయ్య, దీకొండ మల్లేశం, బొల్లె చిన్నయ్య, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, ఎంఆర్సి సిబ్బంది వెంకటేశ్వరరావు, రవీందర్, సెక్రటరీ కడకుంట్ల ఆదిత్య రాజ్, కరోబార్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రత సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత

-కలెక్టర్ సత్య ప్రసాద్

రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 29:



విద్యార్థుల భద్రత సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సత్య ప్రసాద్ సూచించారు. రాయికల్ మండలం జగన్నాథపూర్, ఒడ్డెలింగాపూర్ గ్రామాల్లోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పాఠశాలల నిర్వహణ, ఆహారం, పారిశుధ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని....ఆహారం తయారీ, ఆహార పదార్థాల నిల్వ, వినియోగంలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు స్నానానికి వెచ్చని నీరు అందుబాటులో ఉండేలా... అవసరమైన దుప్పట్లు, ఇతర వసతులను ముందుగానే సమకూర్చాలని తెలిపారు. అనంతరం ఉప్పుమడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాల భవనాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నెలలోపు భవన నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నరేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడివో చిరంజీవి, ఎంఈఓ రాఘవులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యక్ష ఎన్నికల ద్వారా పాలకవర్గం ఎన్నుకొవాలి


రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 29:



ప్రత్యక్ష ఎన్నికల ద్వారా పాలకవర్గం ఎన్నుకొవాలని పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి అన్నారు. రాయికల్ మండలం భూపతిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశం మంగళవారం సంఘ అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు 2025-26 సంబందించిన వార్షిక నివేదిక సమర్పించారు. ఈ వార్షిక సంవత్సరంలో 8కోట్ల 33లక్షల బిజినెస్ టార్గోవారు జరిగిందని తెలిపారు. సహకార సంఘాలను నామినేటెడ్ వ్యవస్థ ఉండకూడదని, రాజకీయ జోక్యం ఉండదని, సంఘం అక్ట్ 1964 ప్రకారం ప్రత్యక్ష ఎన్నికల ధ్వారానే పాలకవర్గం ఎన్నుకోవాలని చెప్తున్నా కాంగ్రెస్ పార్టీ నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహారిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చేర్మెన్ నాగుల మల్లయ్య, డైరెక్టర్లు కొసరి మహేష్, కొమ్ము గంగరాజం, మల్యాల జలపతి, సంఘ కార్యదర్శి రవితేజ, సిబ్బంది, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు వినియోగించుకోవాలి

రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 29:



ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు వినియోగించుకొవాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో హెచ్ఐవి, టీబీ, పలు రక్త పరీక్షల వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు పరీక్షలతోనే వ్యాధుల గుర్తింపు, చికిత్స చేయడానికి వీలవుతుందని...ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, ఎక్స్ రే, బిపి, డయాబెటిస్ పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో మొబైల్ ఎక్స్ రే ద్వారా 72 మందికి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కస్తూరి సతీష్, ఎంఎల్ఎచ్పి సుప్రియ, సర్పంచ్ గౌతమి, ఉపసర్పంచ్ వినయ్, సిఎచ్ఓ సత్యవేద, సూపర్వైజర్స్ శ్రీనివాస్, ఉమారాణి, ఐసీటీసీ కౌన్సిలర్ మహిపాల్, ఎక్స్ రే టెక్నీషియన్ వికాస్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.